అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 12-04-2025



వక్ఫ్ సవరణచట్టానికి వ్యతిరేకంగా చార్మినార్ వద్ద నిరసన ప్రదర్శన

సంపుటి : 11 | సంచిక : 51 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50



బెదిరిస్తే బెదరం

ట్రంప్‌పై చైనా ఆగ్రహం

యూఎస్‌పై టారిఫ్‌లు

125 శాతానికి పెంపు

న్యూఢిల్లీ : అమెరికా, చైనా మధ్య టారిఫ్ యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. ట్రంప్ భయపెడితే ఎవరూ బెదిరే వాళ్ల లేరని చైనా స్పష్టం చేసింది. బ్లాక్ మెయిళ్లకు తలొగ్గమని మరోమారు తెలిపింది. అమెరికా వరుసగా టారిఫ్‌లను పెంచుతున్న వేళ చైనా ...2లో

భారత్ నుంచి వంద మంది



ఇది పెగాసస్ టార్గెట్ చేసిన వాట్సప్

వినియోగదారుల సంఖ్య

మెక్సికోది మొదటి స్థానం..

స్పైవేర్ బారిన 456 మంది

ప్రపంచవ్యాప్తంగా 51 దేశాల్లో బాధితులు

వివరాలు 11లో

తెలంగాణ లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి



మానవ హక్కుల కమిషన్

చైర్మెన్‌గా షమీమ్ అక్తర్

ఉత్తర్వులు జారీ చేసిన

రాష్ట్ర ప్రభుత్వం 11లో..



సీనియర్ సిటిజన్ల కన్నా కాసులే మిన్న



రైల్వేశాఖ రాయితీ ఎత్తివేతతో...

ఐదేండ్లలో ఖజానాకు

రూ.8,913 కోట్ల ఆదాయం

సమాచారహక్కు చట్టం

ద్వారా వెల్లడి

వివరాలు 11లో



పూలే మార్గం అందరికి

ఆచరణీయం

అంబర్‌పేటలో

పూలే విగ్రహానికి సీఎం నివాళి

నవతెలంగాణ-అంబర్‌పేట

పూలే మార్గం అందరికి ఆచరణీయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ...11లో

మూసీ పునరుజ్జీవ పనులు

వేగవంతం చేయండి

సీఎం రేవంత్ ఆదేశం

వివరాలు 12లో

వ్యూహాలను సమీక్షిస్తాం

రాజకీయ, సాంస్కృతిక పంథాకు పదును పెడతాం



సరికొత్త పోరాట నమూనాలను రూపొందిస్తాం

మా మహాసభలు లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తుల్లో కొత్త ఆశలు నింపాయి

మన ప్రజాస్వామ్య పునాదులు ఒత్తిడిలో ఉన్నాయి :

నవతెలంగాణతో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ

దేశ ప్రజాస్వామ్య పునాదులు ఎన్నడూ లేనంత ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ఏప్రిల్ 2 నుంచి 6 వరకు మదురైలో జరిగిన సీపీఐ(ఎం) 24వ పార్టీ మహాసభ దేశంలో వామపక్ష, ప్రగతిశీల శక్తులకు కొత్త వెలుగునిచ్చిందని సీపీఐ(ఎం) నూతన ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ అన్నారు. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం రాజ్యాంగ విలువలను క్షీణింపజేస్తోందని, మతపరమైన విభజనలను తీవ్రతరం చేస్తోందని ప్రజలపై తీవ్రమైన ఆర్థిక, సాంస్కృతిక దాడిని కొనసాగిస్తోందని విమర్శించారు. వామపక్షాల రాజకీయ, సాంస్కృతిక వ్యూహాన్ని పునస్సమీక్షించాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. మహాసభ తీర్మానాలు పోరాడే శక్తులలో కొత్త ఆశను, ఉత్సాహాన్ని రేకెత్తించాయని చెప్పారు. నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివిధ అంశాలను వెల్లడిస్తూ పార్టీ మహాసభ ఆమోదించిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు.

సీపీఐ(ఎం) స్వంత బలాన్ని పెంచాలనే పార్టీ మహాసభ పిలుపును రాజకీయంగా ఎలా అర్థం చేసుకోవాలి?

పార్టీ మహాసభ రెండు కీలకమైన పనులను నిర్దేశించింది. మొదటిది.. సీపీఐ(ఎం), వామపక్షాల స్వంత బలాన్ని గణనీయంగా పెంచుకోవడం. రెండోది.. ప్రమాదకరమైన మోడీ పాలనకు వ్యతిరేకంగా రాజకీయ సైద్ధాంతిక పోరాటాన్ని విస్తృతం చేయడం. మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానం దీనినే స్పష్టం చేస్తుంది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం జాతిని తిరోగమనానికి నడపడం మాత్రమే కాదు, మొత్తం భారతీయ సమాజ నిర్మాణాన్ని విషపూరితం చేస్తోంది. నయా ఫాసిస్ట్ ధోరణులను ప్రదర్శిస్తోంది. మోడీ ప్రభుత్వం ఒకదాని తరువాత ఒకటిగా తీసుకుంటున్న చర్యలు మన రాజ్యాంగ విలువలన్నింటినీ నాశనం చేస్తున్నాయి.

పార్టీ మహాసభ ముగిసిన తర్వాత ఒకే రోజులో రెండు ముఖ్య పరిణామాలు జరిగాయి. మొదటిది... తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను నిరోధించడంలో ...3లో

సమానత్వం కోసం పోరాడిన

తత్వవేత్త పూలే

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



పూలేకు నివాళ్లు అర్పిస్తున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని రంగాల్లో మనుషులంతా సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం పూలే 199వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తా వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక దార్శనికునిగా, సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసి వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలే 19వ శతాబ్దంలో ...11లో

జాబ్‌మేళాలో తోపులాట

పలువురికి గాయాలు..స్థానిక ఆస్పత్రిలో చికిత్స



25 వేల మందికిపైగా హాజరైన నిరుద్యోగులు

తగిన ఏర్పాట్లు లేక గందరగోళ పరిస్థితులు

అనంతరం కొనసాగిన ఇంటర్వ్యూలు

మేళాను ప్రారంభించిన మంత్రులు

అవకాశాలు అందిపుచ్చుకొని ముందుకు సాగాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క


నిరుద్యోగాన్ని పారదోలేందుకే జాబ్ మేళా : మంత్రి సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అధిక సంఖ్యలో అభ్యర్థులు తరలి రావడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. గాయపడిన వారికి సమీప ఆస్పత్రిలో వైద్య చికిత్స చేయించిన అనంతరం జాబ్ మేళాలో ఇంటర్వ్యూ చేయించారు. ఈ మెగా జాబ్ మేళాలో 56 కంపెనీలు పాల్గొననున్నట్టు వారం, పది రోజులుగా విస్తృతంగా ప్రచారం చేయడంతో శుక్రవారం దాదాపు 25 వేల మందికి పైగా నిరుద్యోగులు హాజరయ్యారు. కానీ అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఉదయం నుంచే నిరుద్యోగులు కన్వెన్షన్ హాల్‌కు చేరుకున్నప్పటికీ గేట్లు తెరవలేదు. ఉదయం 9:30 గంటలకు రావాల్సిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క దాదాపు గంటన్నర ఆలస్యంగా ...10లో

కంచ గచ్చిబౌలి భూముల స్కాంలో

బీజేపీ ఎంపీ హస్తం



రూ.10 వేల కోట్ల అవినీతికి తెరలేపిన రేవంత్

సుప్రీం తీర్పుల ప్రకారం అది

ముమ్మాటికీ అటవీ భూమే :

బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కంచ గచ్చిబౌలి భూముల్లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.10వేల కోట్ల అవినీతికి తెరలేపారని ఆరోపించారు. "ఈ భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ ముఖ్యమంత్రే. రూ. పది వేల కోట్ల లోన్ ఇచ్చిన ఐసీఐసీఐ బ్యాంకు తన క్రెడిబులిటీని కోల్పోయింది. త్వరలోనే ఆ బ్యాంకు కుప్పకూలడం ఖాయం. ఈ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి. కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రధాని మోడీ వెంటనే విచారణకు ఆదేశించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్‌సీయూలో జరిగిన పర్యావరణ విధ్వంసంపై దేశం మొత్తం నివ్వెరపోయిందని అన్నారు. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగజీవాలకు నిలువనీడ లేకుండా చేశారని ఆరోపించారు. "కంచ గచ్చిబౌలిలోని ఆ 400 ఎకరాలు ముమ్మాటికీ అటవీ భూమే. రిజర్వ్ ఫారెస్ట్ అని ప్రత్యేకంగా డిక్లేర్ చేయకపోయినా అడవులకు ఉండాల్సిన లక్షణాలు ఉంటే యాజమాన్య హక్కులు ఎవరి పేరు మీద ఉన్నా దాన్ని అటవీ ...11లో



కేసీఆర్ భూదోపిడీపై విచారణ జరపాలి

అస్మదీయులకు వేల ఎకరాలు కట్టబెట్టారు

బిల్లీరావుతో కమీషన్ మాట్లాడుకుని హెచ్‌సీయూ భూములపై మౌనం

ఈ-ఫార్ములా రేసు కుంభకోణంలో కేటీఆర్ అరెస్టు కాకతప్పదు :

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూదోపిడీపై విచారణ జరపాలని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 'నా' అనుకున్న వారికి వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. శుక్ర వారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఇతర పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. పదేండ్లలో భూ దోపిడీపై చర్చకు సిద్ధమా? దమ్ము, ధైర్యముంటే చర్చకు రావాలంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడమేంటని ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారని తెలిపారు. ఈ-ఫార్ములా రేసు కేసులో కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్టు కాక తప్పదని స్పష్టం చేశారు. పదేండ్ల పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరాలను విక్రయించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ చుట్టూ ఉన్న వేల ఎకరాలను కేసీఆర్ తన వారికి మాత్రమే అమ్ముకున్నారని విమర్శించారు. కంచ గచ్చిబౌలి భూముల గురించి పదేండ్లలో ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూముల సమస్య కోర్టు వివాదంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. ఐఎంజీ సంస్థ అధినేత బిల్లీరావుతో కమీషన్ మాట్లాడుకొని ఆ భూములను పట్టించు కోలేదని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుప్రీంకోర్టులో పోరాడి 400 ఎకరాలను సాధించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఆ భూములను కాపాడకపోయి ఉంటే, ఆ భూమి ఐఎంజీ చేతికి వెళ్లి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్లీరావుతో మాట్లాడుకున్న వేల కోట్ల కమీషన్ పోయిందనే ...2లో

చెత్తకుప్పకు ధారావి నివాసితులు

మహారాష్ట్రలో ఉన్న అతిపెద్ద మురికివాడ ధారావి. ఇక్కడ ఎంతో మంది దారుణ పరిస్థితుల్లోనే జీవిస్తున్నారు. అయితే, వీరి కోసం ధారావి మురికివాడ పునరాభివృద్ధి ప్రాజెక్టును ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ ప్రాజెక్టులోని 50వేల నుంచి లక్ష మంది నివాసితులకు ముంబయిలోని అతిపెద్ద వ్యర్థాల డంప్‌లలో ఒకటైన డియోనార్ ల్యాండ్‌ఫిల్ వద్ద పునరావాసం కల్పించే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించింది. అయితే, విషవాయువులను వెదజల్లే ఈ మురికి ప్రదేశానికి నివాసితులను తరలించాలనే ప్రభుత్వ నిర్ణయంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్కారు చర్యలపై ప్రశ్నలను లేవనెత్తుతున్నారు.

పునరావాసం కోసం డియోనార్ డంప్ యార్డు



అతిపెద్ద వ్యర్థాల డంప్‌లో ఇదీ ఒకటి

దాదాపు లక్ష మందికి అక్కడే 'అద్దె యూనిట్లు'

విషవాయువులను వెదజల్లే కూపం

సగటున గంటకు 6202 కేజీల మిథేన్ విడుదల

తరలింపు ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

'మహాయుతి' సర్కారు తీరుపై సర్వత్రా విమర్శలు

చర్చనీయాంశంగా అదానీ-మహారాష్ట్ర 'ధారావి ప్రాజెక్టు'



ముంబయి : ధారావి మురికివాడ పునరాభివృద్ధి ప్రాజెక్టును అదానీ గ్రూప్-మహారాష్ట్ర ప్రభుత్వ జాయింట్ వెంచర్ నిర్వహిస్తున్నది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), క్షేత్రస్థాయి సందర్శనలు, ఈ ప్రాజెక్టుల్లో భాగమైన అధికారుల ఇంటర్వ్యూలలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. డియోనార్‌కు తరలింపు ప్రక్రియ కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) రూపొందించిన పర్యావరణ నిబంధనలు, మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నదని వెల్లడవుతున్నది. క్లోజ్డ్‌ల్యాండ్‌ఫిల్ (మూసివేయబడిఉన్న చెత్తకుప్ప)లో అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో సీపీసీబీ 2021 మార్గదర్శకాల ప్రకారం.. ఆస్పత్రులు, గృహాలు, పాఠశాలలు, సౌకర్యాలను ల్యాండ్‌ఫిల్ లోపల నిర్మించకూడదు. దాని సరిహద్దు నుంచి వంద మీటర్ల అభివృద్ధి రహిత జోన్ తప్పనిసరి.

డియోనార్.. డేంజర్ ప్లేస్

డియోనార్ ప్రాంతం విషవాయువులను వెదజల్లే కూపం. వ్యర్థాల కుప్పల నుంచి బయటకు వచ్చే ద్రవం, భూగర్భజలాలు, ఉపరితల నీరు, నేలను విషపూరిత సేంద్రీయ, అకర్బన కాలుష్య కారకాలతో కలుషితం చేసే అవకాశం ఉన్నది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రిన్సిపల్ బెంచ్‌కు సమర్పించిన 2024 సీపీసీబీ నివేదిక ప్రకారం.. డియోనార్ ల్యాండ్‌ఫిల్ నుంచి సగటున ప్రతి గంటకు 6202 కేజీల మేథేన్ విడుదలవుతుంది. భారత్‌లోని టాప్ 22 మీథేన్‌హాట్‌స్పాట్‌లలో ఇది ఒకటి. దీంతో ధారావి నివాసితులను డియోనార్ ప్రదేశానికి తరలించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నది. మహారాష్ట్రలోని మహాయుతి సర్కారు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏమిటీ ఈ ప్రాజెక్టు?

ధారావిలో ఉన్న 600 ఎకరాలలో 296 ఎకరాలు ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్టు (డీఆర్‌పీ) కోసం కేటాయించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద మురికివాడను..మెరుగైన ...10లో

పారిశ్రామికోత్పత్తి

ఢమాల్

ఫిబ్రవరిలో

2.9 శాతానికి పరిమితం

ఏడు నెలల కనిష్టానికి పతనం

పేలవంగా తయారీ,

మైనింగ్ రంగాలు 2లో..





మీకు ప్రాథమిక

హక్కులుంటే..

ప్రజా హక్కుల సంగతేంటీ ?:

ఈడీపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆలోచించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ ఆపూర్తి నిగమ్ (ఎన్ఏఎన్) కుంభకోణం కేసును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి ...10లో

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము: బెల్లంపల్లి: జిల్లా: మంచిర్యాల

ఈప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.ఇ1/11/సివిల్-1/టెండర్/2025-26/బిపిఎల్/ఎంపిటిఎల్‌పై, తేది.10.04.2025

ఈ ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీస్

ఈ కార్యాలయములో అంచనా విలువ రూ.21.00 లక్షల విలువ గల (7) పనులకు పట్టణ ప్రగతి నిధులకు గాను సివిల్ రిజిస్ట్రేషన్ కాంట్రాక్టర్ వారి నుండి ఈ కార్యాలయం ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. వాటి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి. టెండర్ తేదీల వివరములు: 01. డౌన్‌లోడ్ మొదలు తేది & సమయం : 15.04.2025 from 04.00 pm, 02. డౌన్‌లోడ్ చివరి తేది & సమయం : 22.04.2025 up to 04.00 pm ఇట్టి విషయములో తదుపరి సమాచార నిమిత్తము ఆఫీసు పనివేళల్లో మున్సిపల్ కార్యాలయము నందు సంప్రదించగలరు. పూర్తి వివరములకు website www.tender.telangana.gov.in నందు చూడవచ్చును.

సం/- కమీషనర్,
బెల్లంపల్లి మున్సిపాలిటీ

DIPR R.O.No.310-PP/CL/ADVT/1/2025-26, Dt:11.04.2025

డంపింగ్ యార్డ్ మాకొద్దు

పనులు ప్రారంభించిన 2 నెలల తర్వాత ప్రజాభిప్రాయ సేకరణా..?

నల్లవల్లి గ్రామ పంచాయతీకి నోటీసు..
ప్రారంభమైన ప్రజాభిప్రాయం
మొదటి రోజు వ్యతిరేకించిన
నాలుగు గ్రామాల ప్రజలు

18 వరకు కోర్టు స్టే ఉండటంతో ఆగిన పనులు: ఆర్డీఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్-నల్లవల్లి గ్రామంలో జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న చెత్త డంపింగ్ యార్డ్ తమ కొద్దంటూ స్థానికులు వ్యతిరేకించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం రెండు నెలల క్రితమే రాంకీ సంస్థ పనులు చేపట్టింది. స్థానికులు దాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం చేపట్టారు. భూముల సర్వే చేయకుండానే డంపింగ్ యార్డ్ పనులు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ రైతులు కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ నెల 18 వరకు ఎలాంటి పనులు కొనసాగించవద్దంటూ స్టే విధించింది. పనులు తాత్కాలికంగా ఆగిపోయినా డంపింగ్ యార్డ్ పెట్టాలన్న ఆలోచనలో రాంకీ సంస్థ ఉండటంతో 11 గ్రామాలకు చెందిన ప్రజలు జేఏసీగా ఏర్పడి 66 రోజులుగా స్థానికంగా గ్రామాల వారీగా నిరవధిక దీక్షలు కొనసాగిస్తున్నారు. అనేక రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు నోటీసు..

కోర్టు స్టే ఉండటంతో డంపింగ్ యార్డ్ పనుల్ని తాత్కాలికంగా నిలిపి వేశారు. ప్రజాందోళన కొనసాగుతున్న వేళ ఈ నెల 3న గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం ఎ1-నోటిఫికేషన్ జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాలిడ్ వ్యర్థాల నిర్వహణ కోసం గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్‌లోని బిలా దాఖల్ సర్వే నెంబర్‌లో ఉన్న 152 ఎకరాల భూమిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి సిఫార్సు చేశారు. నోటీస్ జారీ చేసిన రోజు నుంచి 15 రోజుల్లోపు స్థానిక ప్రజలు డంపింగ్ యార్డ్ గురించి ఆసక్తి, వ్యతిరేకత చూపే వాళ్లు తమ అభిప్రాయాన్ని తెలియజేయాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు. తహసీల్దార్ జారీ చేసిన నోటీస్ గురించి మండల వాసులంతా తెలుసుకుని డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ అభిప్రాయం తెలియచేయాలని తీర్మానించుకున్నారు. జేఏసీ ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చింది. దాంతో శుక్రవారం మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి, మంబాపూర్‌కు చెందిన 1000 మంది వరకు తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయవద్దంటూ అభిప్రాయం తెలియజేస్తూ తహసీల్దార్ కార్యాయంలో సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, గుమ్మడిదల తహసీల్దార్ పరమేశంకు వినతులు అందజేశారు.

పనులు ప్రారంభించిన తర్వాత ప్రజాభిప్రాయమా..?

డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందే ప్రజాభిప్రాయం చేయాల్సి ఉన్నా జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ, రెవెన్యూ అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న పరిస్థితి ఉంది. పనులు మొదలు పెట్టిన రెండు నెలల తర్వాత ప్రజాభిప్రాయం ఎలా సేకరిస్తారని జేఏసీ నాయకులు ఆర్డీఓను శుక్రవారం నిలదీశారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎఎస్పీ సంజీవరావు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో పోలీసులు మోహరించారు.

18 వరకు స్టే ఉన్నది: రవీందర్‌రెడ్డి, సంగారెడ్డి, ఆర్డీఓ

ప్యారానగర్ భూముల సర్వేకు సంబంధించి హైకోర్టు స్టే విధించడం వల్ల అక్కడ పనులు జరగట్లేదు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనున్నందున ఆసక్తి ఉన్న వాళ్లు, వ్యతిరేకించే వాళ్లు తమ అభిప్రాయాల్ని తెలియజేసేందుకు వీలుగా ప్రజాభిప్రాయాన్ని కోరాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకెళ్తాం.

రైల్వే మంత్రిత్వ శాఖ
(దక్షిణ మధ్య రైల్వే)

PUB/0389

ప్రకటన

సికింద్రాబాద్, 07 ఏప్రిల్ 2025

S.O. 1642(E) రైల్వే చట్టం, 1989 (1989 యొక్క 24) (ఇకపై పేర్కొన్న చట్టంగా సూచిస్తారు) లోని సెక్షన్ 20ఎ సబ్-సెక్షన్ (1) క్రింద జారీచేసి మరియు భారత ప్రభుత్వ గెజిట్, అసాధారణ పార్ట్-2, సెక్షన్ 3 సబ్ సెక్షన్ (2) తేది: 23 డిసెంబర్, 2024 (ఇకముందు సదరు చట్టముగా రెఫర్ చేయబడును)లో తేది: 19 డిసెంబర్, 2024న ప్రచురించినట్లు తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట-బిసుగిర్‌షరీఫ్ మధ్య కాజీపేట నుండి బల్లార్ష సెక్షన్‌లో లెవల్ క్రాసింగ్ నెం. 23కి బదులుగా ఆర్‌ఓబి నిర్మాణము పేరున ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ యొక్క అమలు, నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ ప్రయోజనార్థం సదరు ప్రకటన లోని అనుబంధ షెడ్యూల్‌లో పొందుపరచిన భూమి సేకరించుటకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వము వారు ఎస్.ఓ నెం. 5495(ఇ) రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డ్) భారత ప్రభుత్వము వారు ఈ ప్రకటన జారీచేయుచున్నారు.
సదరు చట్టంలోని సెక్షన్ 20ఎ సబ్ సెక్షన్ (4) క్రింద సంబంధిత దినపత్రికలలో నవ తెలంగాణ (తెలుగు), దక్కన్ క్రానికల్ (ఇంగ్లీష్), హిందీ మిలాప్ (హిందీ)లలో తేది: 26 డిసెంబర్, 2024న మరియు 01.01.2025న సవరణతో సదరు ప్రకటన ప్రచురించినారు.
మరియు ఇందుకు సంబంధించి ఎటువంటి అభ్యంతరములు అందుకోలేదు మరియు సంబంధిత అధికారి ద్వారా పరిశీలించి మరియు అనుమతించలేదు మరియు తదనుగుణంగా సదరు చట్టంలోని సెక్షన్ 20ఇ సబ్‌సెక్షన్ (1)ను అనుసరించి (RDO/Huzurabad lr.No.B/1842/2025, తేది: 26.03.2025) తో ఉత్తర్వులు జారీచేసి సంబంధిత అధికారి కేంద్ర ప్రభుత్వం వారికి వాటి రిపోర్టును దాఖలు చేసినారు.
కావున సంబంధిత అధికారి సదరు రిపోర్టు స్వీకరణ తరువాత సదరు చట్టంలోని సెక్షన్ 20ఇ సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ పైన తెలిపిన ప్రయోజనార్థం అనుబంధం షెడ్యూల్‌లో ప్రత్యేకముగా తెలిపిన భూములను సేకరించుటకు గాను కేంద్ర ప్రభుత్వం వారు ఈ ప్రకటన జారీచేయుచున్నారు.
తదుపరి సదరు చట్టంలోని సెక్షన్ 20ఇ సబ్ సెక్షన్ (2) ను అనుసరించి కేంద్ర ప్రభుత్వంవారు అధికారిక గెజిటలో ఈ ప్రకటన ప్రచురణపై ప్రకటించి, అనుబంధం షెడ్యూల్‌లో తెలిపిన భూములపై ఎటువంటి రుణ భారములను కేంద్ర ప్రభుత్వంవారు భావించినారు.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జమ్మికుంట-బిసుగిర్‌షరీఫ్ స్టేషన్ల మధ్య ఎల్‌సి నెం. 23కి బదులుగా ఆర్‌ఓబి నిర్మాణము పేరున ప్రత్యేక రైల్వే ప్రాజెక్ట్ కొరకు నిర్మాణములతో లేదా లేకున్ననూ సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

షెడ్యూల్:

గ్రామము: సైదాబాద్ | మండలం: జమ్మికుంట | జిల్లా: కరీంనగర్

క్ర. సం.	సర్వే నెం	అలైన్‌మెంట్ క్రింద ఏర్పడిన విస్తీర్ణము	భూమి స్వభావం	వర్గీకరణ	ధరణి ప్రకారం పట్టాదారు పేరు	అనుభవదారు/ వ్యవసాయదారు పేరు	విస్తీర్ణము	నిర్మాణములు/ చెట్లు/బావులు/ పైప్‌లైన్లు మొ॥గు॥
1.	112	0.04 ¼	పట్టా	మెట్ట		రోడ్ (అనుభవం ప్రకారం)	0.02	
2.					శాగర్ల హరీష్ తండ్రి తిరుపతి	శాగర్ల హరీష్ తండ్రి తిరుపతి	0.01¼	
3.						శాగర్ల ఉప్పలయ్య తండ్రి మల్లయ్య (అనుభవం ప్రకారం)	0.00¾	
4.						కాసర్ల లింగమ్మ భర్త మొగిలి (అనుభవం ప్రకారం)	0.00¼	
మొత్తం							0.04¼	
5.	111	0.09 ½	పట్టా	మెట్ట		దండిగారి సతీష్ తండ్రి శంకరయ్య (అనుభవం ప్రకారం)	0.01	ఉమ్మడి బావి 1 పైప్‌లైన్
6.						దుర్గమ్మ దేవాలయం (అనుభవం ప్రకారం)	0.03½	
7.						కాసర్ల లింగమ్మ భర్త మొగిలి (అనుభవం ప్రకారం)	0.02	
8.						కాసర్ల శారద భర్త శ్రీనివాస్ (అనుభవం ప్రకారం)	0.03	
మొత్తం							0.09½	
9.	116	0.21 ¾	పట్టా	మెట్ట	సుగుణ శాగర్ల భర్త చంద్రయ్య	సుగున శాగర్ల భర్త చంద్రయ్య	0.09½	4 తాటి చెట్లు
10.					మాదాసు రేణుక భర్త సతీష్	మాదాసు రేణుక భర్త సతీష్	0.01¼	
11.					కాసర్ల శారద భర్త శ్రీనివాస్	()	0.06¾	
12.						శాగర్ల సంపత్ తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.03	
13.						రోడ్డు (అనుభవం ప్రకారం)	0.01¼	
మొత్తం							0.21¾	
14.	115	0.11	పట్టా	మెట్ట		కలుగూరి పోచయ్య తండ్రి సాయిలు (అనుభవం ప్రకారం)	0.00½	10 టేకు చెట్లు
15.						కలుగూరి ఆంజనేయులు తండ్రి కొమురయ్య (అనుభవం ప్రకారం)	0.07	
16.						చలిగంటి వీరయ్య తండ్రి కొమురయ్య (అనుభవం ప్రకారం)	0.03½	1 బావి 35 టేకు చెట్లు
మొత్తం							0.11	
17.	118	0.05	పట్టా	మెట్ట	చలిగంటి తిరుపతి తండ్రి కొమురయ్య	చలిగంటి తిరుపతి తండ్రి కొమురయ్య	0.02½	15 టేకు చెట్లు
18.						కొలుగూరి ఆంజనేయులు తండ్రి సాయిలు (అనుభవం ప్రకారం)	0.02½	
మొత్తం							0.05	
19.	119	0.13	పట్టా	మాగాణి	శాగర్ల మొగిలయ్య తండ్రి రామయ్య	శాగర్ల మొగిలయ్య తండ్రి రామయ్య	0.02	ఉమ్మడి బావి
20.					శాగర్ల రాజయ్య తండ్రి చంద్రయ్య	శాగర్ల రాజయ్య తండ్రి చంద్రయ్య	0.11	
మొత్తం							0.13	
21.	120	0.00 ¼	పట్టా	మాగాణి	శాగర్ల రాజయ్య తండ్రి చంద్రయ్య	శాగర్ల రాజయ్య తండ్రి చంద్రయ్య	0.00¼	
మొత్తం							0.00¼	
22.	7	0.14	పట్టా	మాగాణి		లింగంపల్లి గోపాల్ తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.03	
23.						లింగంపల్లి వెంకటేశ్వర్లు తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.02¾	
24.						లింగంపల్లి రమేష్ తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.02¾	
25.						లింగంపల్లి శ్రీనివాస్ తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.02¾	
26.						లింగంపల్లి సాంబశివ రావు తండ్రి రాములు (అనుభవం ప్రకారం)	0.02¾	
మొత్తం							0.14	
27.	161	0.07	శికం/ ప్రభుత్వ	మాగాణి	ఇరిగేషన్ శికం (నీటి సంస్థలు)	ఇరిగేషన్ శికం (నీటి సంస్థలు)	0.07	గ్రామ పంచాయతీ బావి
మొత్తం							0.07	
28.	162	0.22 ¼	పట్టా	మాగాణి	పాలెపు కుమారస్వామి తండ్రి కనుకయ్య	పాలెపు కుమారస్వామి తండ్రి కనుకయ్య	0.02	
29.					పాలెపు నర్సయ్య తండ్రి రాజయ్య	పాలెపు నర్సయ్య తండ్రి రాజయ్య	0.02	
30.					ఇరిగేషన్ శికం (వాటర్ బాడీస్)	ఇరిగేషన్ శికం (నీటి సంస్థలు)	0.05	
31.						పాలెపు నర్సయ్య తండ్రి ఓదెలు (అనుభవం ప్రకారం)	0.04	1 పైప్‌లైన్
						పాలెపు రాజేశం తండ్రి వీరయ్య (అనుభవం ప్రకారం)	0.03	ఉమ్మడి బావి
						పాలెపు వెంకటలక్ష్మి భర్త కొమురయ్య (అనుభవం ప్రకారం)	0.03	
32.						గోనె రాకేష్ తండ్రి రాజయ్య (అనుభవం ప్రకారం)	0.02	
33.						రోడ్డు (అనుభవం ప్రకారం)	0.01¼	
మొత్తం							0.22¼	
34.	178	0.06 ½	పట్టా	మాగాణి		రోడ్డు (అనుభవం ప్రకారం)	0.06½	
మొత్తం							0.06½	
35.	179	0.09	పట్టా	మాగాణి	కొలుగూరి సమ్మయ్య తండ్రి రాజయ్య	కొలుగూరి సమ్మయ్య తండ్రి రాజయ్య	0.01	1 బావి 1 పైప్‌లైన్
36.					కొలుగూరి శ్రీకాంత్ తండ్రి రాజమల్లు	కొలుగూరి శ్రీకాంత్ తండ్రి రాజమల్లు	0.08	
మొత్తం							0.09	
37.	183	0.11	పట్టా	మాగాణి	కొలుగూరి సమ్మయ్య తండ్రి రాజయ్య	కొలుగూరి సమ్మయ్య తండ్రి రాజయ్య	0.03¾	40 టేకు చెట్లు
38.					గాధం కమల భర్త రాజయ్య	గాధం కమల భర్త రాజయ్య	0.0¼	
39.					ఇతర రోడ్లు	ఇతర రోడ్లు	0.06	
40.						తిప్పారపు స్వరూప భర్త రాజేశ్వర్	0.0¼	
41.						తిప్పారపు గుండయ్య తండ్రి పెద్దరాజేరు	0.0¼	
42.						తిప్పారపు శ్రీనివాస్ తండ్రి వీరన్న	0.0¼	
43.						పాత దామోదర్ తండ్రి రాజయ్య	0.0¼	
మొత్తం							0.11	
44.	184	0.03	పట్టా	మాగాణి	శాగర్ల రాజయ్య తండ్రి లింగయ్య	శాగర్ల రాజయ్య తండ్రి లింగయ్య	0.0¼	
45.					జడల సునీత భర్త భాస్కర్ రావు	జడల సునీత భర్త భాస్కర్ రావు	0.01¼	
46.					ఇతర రోడ్లు	ఇతర రోడ్లు	0.01½	
మొత్తం							0.03	
47.	185	0.02	పట్టా	మాగాణి	పాత దామోదర్ తండ్రి రాజయ్య	పాత దామోదర్ తండ్రి రాజయ్య	0.0¾	
48.					జడల సునీత భర్త భాస్కర్ రావు	జడల సునీత భర్త భాస్కర్ రావు	0.0¼	
49.					ఇతర రోడ్లు	ఇతర రోడ్లు	0.01	
మొత్తం							0.02	
పూర్తి మొత్తం							03.19½	

File No.CW.Dy.CE/GS/SC/ROB/23
డి. సుబ్రమణ్యం, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/గతిశక్తి-1/ సికింద్రాబాద్

A0491

నేతన్న, రైతన్నల సంక్షేమమే తమ ప్రాధాన్యత

- రూ.34కోట్లతో నేతన్నలకు రూ.లక్ష రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు రూ.900కోట్ల ఆర్డర్లు అందించాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సిరిసిల్ల ఆపెరల్ పార్క్‌లో మరో పరిశ్రమ యూనిట్ ప్రారంభం



నవతెలంగాణ - సిరిసిల్ల

నేతన్నలు, రైతన్నల సంక్షేమమే ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపెరల్ పార్క్‌లోని 7.6 ఎకరాల్లో రూ.62 కోట్లతో ఏర్పాటైన పంక్చుయేట్ వరల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ (టెక్స్‌పోర్ట్) యూనిట్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించారు. పరిశ్రమ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నేతన్నల జీవనోపాధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు ఒకేసారి రూ.20,600 కోట్ల రుణమాఫీ చేసిందని, నేతన్నలకు రూ.34 కోట్ల రుణమాఫీ పూర్తి చేసిందని తెలిపారు. నేతన్నలకు రూ.914 కోట్ల బకాయిలు విడుదల చేశామని, రూ.900 కోట్ల ఆర్డర్లు అందించామని చెప్పారు. త్వరలోనే వర్కర్ టూ ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని వెల్లడించారు.

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. టెక్స్‌పోర్ట్ సమస్యలు పరిష్కరించి పరిశ్రమ ప్రారంభించామని తెలిపారు. సిరిసిల్ల నేతన్నలకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామన్నారు. వేములవాడ అభివృద్ధికి నిధులు కేటాయించామని, శాతవాహన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని చెప్పారు. స్థానికులకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. టెక్స్‌పోర్ట్ యూనిట్ ఏర్పాటు సంతోషకరమని, భవిష్యత్తులో విస్తరణకు సహకరిస్తామని తెలిపారు. మహిళా సంఘాలకు చీరల ఆర్డర్లు సిరిసిల్ల నేతన్నలకే ఇచ్చామని, పేదల కోసం సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు చీరల పంపిణీకి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో కాటన్, పాలిస్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్, ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బెదిరిస్తే బెదరం

(మొదటిపేజీ తరువాయి)

కూడా అదే స్థాయిలో స్పందిస్తోంది. తాజాగా చైనాపై యూఎస్ సుంకాలను 145 శాతానికి చేర్చగా.. చైనా సైతం ఏమాత్రం తగ్గకుండా అమెరికాపై టారిఫ్‌లను 125 శాతానికి చేర్చింది. డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు చైనా ఏమాత్రం బెదరడం లేదు. యూఎస్ చర్యలకు ప్రతి సవాళ్లను విసురుతోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలను 84 శాతానికి పెంచగా.. తాజాగా దీన్ని 125 శాతానికి చేర్చింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల ట్రంప్ పలు దపాలుగా సుంకాలను క్రమంగా పెంచుతూ 145 శాతానికి చేర్చారు. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరమైంది.

యూరప్ కలిసి రావాలి : జిన్‌పింగ్

అమెరికాపై చర్యలపై ఇటీవలే భారత్‌కు స్నేహహస్తం అందించిన చైనా.. తాజాగా యూరప్ దేశాలు తమతో కలిసి రావాలిన కోరింది. అమెరికా టారిప్ విధానలపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పందిస్తూ.. తమపై అమెరికా విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపుగా ఉన్నాయని అన్నారు. బెదిరింపులను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసిరావాలని కోరారు. బీజింగ్‌లో స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో భేటీ సందర్భంగా షీ జిన్‌పింగ్ మాట్లాడుతూ.. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అప్పుడే తమ సొంత చట్టబద్ధ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా అంతర్జాతీయ పారదర్శకత, న్యాయాన్ని కాపాడొచ్చన్నారు.

కేసీఆర్ భూదోపిడీపై విచారణ జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

అక్కసుతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఏ ప్రభుత్వమైనా ఒక సంస్థ ద్వారానే రుణాలు సేకరిస్తున్నదన్నారు. కోకాపేటలో వేల ఎకరాలను రూ.100 కోట్లకు ఎకరం చొప్పున అమ్ముకోలేదా? అని ప్రశ్నించారు. టీజీఐఐసీ ద్వారా తీసుకున్న రూ.10వేల కోట్ల రుణాలతో రైతులకు రుణమాఫీ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వేల ఎకరా లను అమ్ముకున్నప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.

పదేండ్లలో లక్ష ఎకరాలను డీఫారెస్ట్ చేసి అమ్ముకున్నారని ఆరోపించారు. 400 ఎకరాల భూముల్లో కంపెనీలు నిర్మిస్తే, రాష్ట్ర ప్రజలకు లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనన్నారు. అడ్డమైన వాళ్ల వచ్చి మాట్లాడుతున్నారనీ, ఆ మాటలను నమ్మొద్దంటూ ప్రజలను కోరారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడీ చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సగంసగం తెలు సుకుని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కులగణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందని చెప్పారు. రైతులు బాగుపడు తుంటే కేటీఆర్ కి కడుపునొప్పి వస్తోందని ఎద్దేవాచేశారు.

పారిశ్రామికోత్పత్తి ధమాల్

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా పారిశ్రామికోత్పత్తి పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి 2.9 శాతానికి పతనమయ్యింది. ఇది ఏడు నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. 2024 ఫిబ్రవరి నెలలో ఐఐపి వృద్ధి 5.6 శాతంగా నమోదైంది. శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన అధికారిక గణంకాల ప్రకారం.. ఇంతక్రితం 2024 ఆగస్టులో ఐఐపీ అత్యల్పంగా సున్నా శాతంగా నమోదయ్యింది. ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలోనే అత్యధికంగా పడిపోయింది. ఇందుకు తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పనితీరు అత్యంత పేలవంగా ఉండటమే ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్ఎస్ఓ రిపోర్ట్ ప్రకారం.. 2025 ఫిబ్రవరిలో తయారీ రంగం ఉత్పత్తి వృద్ధి ఏకంగా 2.9 శాతానికి మందగించింది. గతేడాది ఇదే నెలలో 4.9 శాతం పెరుగుదల నమోదయ్యింది. ఇదే నెలలో గనుల రంగం ఉత్పత్తి 8.1 శాతంగా చోటు చేసుకోగా.. గడిచిన ఫిబ్రవరిలో ఏకంగా 1.6 శాతానికి క్షీణించింది. విద్యుత్ ఉత్పత్తి 3.6 శాతానికి తగ్గిపోయింది. 2024 ఫిబ్రవరిలో విద్యుత్ రంగం 7.6 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి మాత్రం 8.2 శాతానికి పెరిగింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 1.7 శాతంగా ఉంది.

గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.1 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 3.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.3 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 6.6 శాతానికి పడిపోయింది.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
(భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా

G2/308/2025 తేది.13.03.2025
Gaz No.22/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలములోని ఇంద్రకల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.6.10 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-28 (ఎంఆర్-3) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ॥లు 6.10 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (ఎంఆర్-3) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: ఇంద్రకల్ | మండలము: తాడూర్ | జిల్లా : నాగర్‌కర్నూల్

క్ర. సం.	సర్వే నెం./ సబ్ డి. నెం.	[illegible]	[illegible]	విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు		నిర్మాణాలు	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	20	పట్టా	మెట్ట	0.37	బుద్ధారపు మాసమ్మ భర్త చిన్న జంగయ్య (0.18) బొంకూరి మల్లయ్య తండ్రి చిన్న బుచ్చన్న (0.19) బుద్ధారపు చిన్న జంగయ్య తండ్రి రాములు మాసుపాటి శ్రీశ తండ్రి కురాకుల నరేంద్ర తిమ్మాజీపేట పావని భర్త పాండు బొంకూరి మల్లయ్య తండ్రి చిన్నబుచ్చన్న కుంచేర్ల మంగమ్మ భర్త ఈశ్వరయ్య కుంచేర్ల శ్రీకాంత్ తండ్రి ఈశ్వరయ్య బెండి హన్మంతు రెడ్డి తండ్రి కిష్టయ్య	22	19	24	21	లేవు	లేవు	లేవు	లేవు
2	25	పట్టా	మెట్ట	0.38	కత్తి మల్లమ్మ భర్త మల్లయ్య(0.02) రాసూరి మహేష్ తండ్రి రాములు(0.14) అల్లాల నారాయణ తండ్రి నర్సింహులు (0.12) మహేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.10) రాసూరి రాములు తండ్రి బాలయ్య బుద్ధారపు నర్సయ్య తండ్రి చిన్నజంగయ్య రాసూరి నిరంజన్ తండ్రి బాలయ్య నవాపేట శేఖర్‌గౌడ్ తండ్రి ఆగయ్యగౌడ్ సంగి రెడ్డి శోభ భర్త బాల్ రెడ్డి రాసూరి రాములు తండ్రి లింగమయ్య బుద్ధారపు సాయిలు తండ్రి జంగయ్య బెండి సుజాత భర్త నారాయణ రెడ్డి	20	17	26	19	లేవు	లేవు	లేవు	లేవు
3	26	పట్టా	మెట్ట	1.01	బెండి శ్యామలమ్మ భర్త చంద్రారెడ్డి(0.30) పాలకొండ యాదయ్య తండ్రి చెన్నయ్య పాల్కొండ రఘుపతి తండ్రి యాదయ్య పాల్కొండ రంజిత్ కుమార్ తండ్రి యాదయ్య (0.11) వన్నరి యల్లమ్మ భర్త మల్లయ్య రాగిరెడ్డి నాగేశ్వర్‌రావు తండ్రి సత్యనారాయణ	24	17	27	19	లేవు	లేవు	లేవు	లేవు
4	27	పట్టా	మెట్ట	0.35	బుద్ధారపు నర్సింహ్మ తండ్రి చిన్న జంగయ్య (0.33) బుద్ధారపు తిర్పతయ్య తండ్రి చిన్న జంగయ్య (0.02) రాసూరి బాలయ్య భర్త రాములు రాసూరి నిరంజన్ తండ్రి బాలయ్య సంగిరెడ్డి శోభ భర్త బాల్‌రెడ్డి బుద్ధారపు కృష్ణ తండ్రి రాములు బుద్ధారపు వెంకటయ్య తండ్రి పెద్ద జగయ్య	29	17	28	26	లేవు	లేవు	లేవు	లేవు
5	29	పట్టా	మెట్ట	0.32	సొంట బాలయ్య తండ్రి చీరయ్య(0.16) సొంట శ్రీశైలం తండ్రి చీరయ్య(0.16) నవాపేట శేఖర్ గౌడ్ తండ్రి ఆగయ్య గౌడ్ అల్లాల నారాయణ తండ్రి నర్సింహులు పాల్కొండ రంజిత్ కుమార్ తండ్రి యాదయ్య	47	27	30	26	లేవు	లేవు	లేవు	లేవు
6	30	పట్టా	మెట్ట	0.07	కత్తి పార్వతమ్మ భర్త వర్మజాలు(0.07) అల్లాల నారాయణ తండ్రి నర్సింహులు బెండి ప్రతాప్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి బెండి జానకి రాంరెడ్డి తండ్రిబాల్ రెడ్డి బెండి జానకి రాంరెడ్డి తండ్రిబాల్ రెడ్డి సూర్యపాకుల వెంకయ్య తండ్రి బాలయ్య నవాపేట రవీందర్ తండ్రి సాయిలు	46	31	44	29	లేవు	లేవు	లేవు	లేవు
7	31	పట్టా	మెట్ట	1.15	సొంట బాలమల్లయ్య తండ్రి బాలయ్య సొంట సత్యనారాయణ తండ్రి బాలయ్య సొంట పెద్ద లక్ష్మమ్మ భర్త పెద్ద నారాయణ (1.15) పెద్ద నారాయణ తండ్రి చీరయ్య బండారు బాల్ జంగయ్య తండ్రి లింగయ్య సూర్యపాకుల వెంకయ్య తండ్రి బాలయ్య	45	33	44	28	లేవు	లేవు	లేవు	లేవు
8	33	పట్టా	మెట్ట	0.05	బొంగర్ల లింగమయ్య తండ్రి పెద్ద చీరయ్య (0.03) లక్ష్మమ్మ భర్త పెద్ద నారాయణ (0.02) బొంగర్ల నాగమ్మ భర్త నాగయ్య బోయిన్‌పల్లి ఎల్లమ్మ భర్త నాగయ్య బోయిన్‌పల్లి ఎల్లమ్మ భర్త నాగయ్య బొంగర్ల నాగయ్య తండ్రి చిన్నయ్య బొంగర్ల నాగలింగం తండ్రి చిన్నయ్య	45	33	31	44	లేవు	లేవు	లేవు	లేవు
	మొత్తము			6.10									

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.
సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు గారు, ప్రత్యేక ఉపకలెక్టర్, యం.జి.ఎల్.ఐ. యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.
సదరు చట్టములోని సెక్షన్ 15ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును. భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణముకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులోఉండును. ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఓ. యం.యస్.నెం. 51, తేది: 25-07-2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-1 యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR Ro.No.21/LA-PP/Advt/Pub/2025-26

వ్యూహాలను సమీక్షిస్తాం

- రాజకీయ, సాంస్కృతిక పంథాకు పదును పెడతాం
- సరికొత్త పోరాట నమూనాలను రూపొందిస్తాం
- మా మహాసభలు లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తుల్లో కొత్త ఆశలు నింపాయి

'నవతెలంగాణ'తో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ

(మొదటి పేజీ తరువాయి)


గవర్నర్ చర్య తప్పు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని దెబ్బతీస్తోందనే సీపీఐ(ఎం) వైఖరిని ఈ తీర్పు బలపరుస్తుంది. రెండోది... పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు పెంచింది. వంట గ్యాస్ ధరలు పెంచింది. మోడీ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక దాడిని కొనసాగిస్తోందన్న మా విమర్శ అక్షర సత్యమని ఇది మరోసారి రుజువు చేసింది. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృత పోరాటాలను నిర్మించాలంటే సీపీఐ(ఎం) బలాన్ని పదిరెట్లు పెంచాలి. సంస్థాగతంగా, పార్టీ, వర్గ ప్రజా సంఘాల ప్రభావం, సామర్థ్యాన్ని పెంచాలి. దీనికి ఉపయోగపడే అనేక విషయాలను పార్టీ మహాసభ నిర్మాణ సమీక్షా నివేదికలో చర్చించాం. మానవులకు జీవ కణాల వలె, పార్టీకి జీవ కణాలైన శాఖలు చాలా ముఖ్యమైనవి. దేశవ్యాప్తంగా దాదాపు లక్ష శాఖలు ఉన్నాయి. శాఖల కార్యకలాపాలను సమన్వయం చేసే స్థానిక కమిటీలు, ఉపకమిటీలు ఉన్నాయి. జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు, కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో ఉన్నాయి. ఈ కమిటీల పనితీరును, సామర్థ్యాలను అనేక రెట్లు పెంచాలని పార్టీ మహాసభ నిర్ణయించింది. పార్టీ స్వంత బలాన్ని పెంచుకోవడంలో ఇదొక కీలకమైన కర్తవ్యం. దీనికి సమాంతరంగా, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై స్థానికంగా ఆందోళనలు చేపట్టాలి. ప్రజల స్థానిక సమస్యలపై పోరాటాలను విజయవంతం చేయడంపై దృష్టి పెట్టాలని మహాసభ నిర్ణయించింది. పార్టీ సభ్యులు, ప్రజా సంఘాలు ప్రజలతో మమేకమై కార్యకలాపాలను చేపట్టాలని నిర్ణయించాం. వయనాడ్ కొండచరియల విపత్తు బాధితులకు ఇండ్లు అందించే ప్రాజెక్టులో భాగంగా డీవైఎఫ్ఐ కార్యకర్తలు రూ.20.4 కోట్లను సేకరించారు. వ్యర్థ పదార్థాలను సేకరించి విక్రయించి బిర్యానీ ఛాలెంజ్ నిర్వహించారు. ఈ విధంగా సేకరించిన మొత్తాన్ని పార్టీ కేంద్ర కమిటీకి సమర్పించినప్పుడు చాలామందికి ఆశ్చర్యం కలిగింది. ఇటువంటి కార్యకలాపాలతో సాధించిన విజయాలను మదురై పార్టీ మహాసభ గుర్తు చేసింది. ఇది కొత్త పోరాట నమూనాలను స్వీకరించడానికి మాకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను.

సంఘ్ పరివార్‌ను సైద్ధాంతికంగా, సాంస్కృతికంగా ఎదుర్కోవడానికి మీరు ఎలాంటి ప్రణాళికను అమలు చేయాలనుకుంటున్నారు?

సంఘ్‌పరివార్ ప్రభావం సమాజంలో లోతుగా పాతుకు పోయింది. ఆర్ఎస్ఎస్ అనేక పేర్లతో, వివిధ రూపాల్లో ఉన్న సంస్థల ద్వారా పనిచేస్తుంది. మన దేశంలోని చాలా రాజకీయ పార్టీలు దీనివల్ల కలిగే ముప్పును తీవ్రంగా పరిగణించడానికి ఇష్టపడటం లేదు. బీజేపీని తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న మరో రాజకీయ పార్టీగా మాత్రమే చూస్తున్నాయి. బీజేపీని కేవలం ఒక రాజకీయ పార్టీగానే చూడలేము. సీపీఐ(ఎం) పార్టీ కార్యక్రమంలో పేర్కొన్నట్టుగా, బీజేపీ అనేది ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ నియంత్రణలో పని చేస్తున్న ఒక రాజకీయ పార్టీ. ఆర్ఎస్ఎస్ ప్రణాళికను సాకారం చేయడానికి ఏర్పడింది. దేశంలోని ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ కోణంలో చూడలేకపోవడం వల్ల సంఘ్ పరివార్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పరిమితులు ఏర్పడుతున్నాయి. ప్రతిపక్షాలలో ఈ స్పష్టత లేకపోవడం సంఘ్‌పరివార్ పట్ల సైద్ధాంతిక ప్రతిఘటనను బలహీనపరుస్తున్నది.

సంఘ్‌పరివార్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం), వామపక్షాల వైఖరిని, భావజాలాన్ని ఎలా వ్యాప్తి చేయబోతున్నారు?

1990 ప్రారంభంలో దేశ రాజకీయాల్లో బీజేపీ ముప్పుగా ఎదగడం ప్రారంభించినప్పుడు, 'ఫ్రంట్‌లైన్' వారపత్రిక ఆరెస్సెస్ అంటే ఏమిటి? అనే దానిపై అప్పటి సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి రాసిన 'వాట్ ఈజ్ హిందూ స్టేట్' అనే వ్యాసం ప్రచురించింది. దీనిని ఫ్రంట్‌లైన్ స్వయంగా పుస్తకంగా కూడా ప్రచురించింది. ఇప్పుడు పార్టీ మహాసభ సందర్భంగా దాన్ని తిరిగి ప్రచురించారు. బీజేపీ అన్ని రాజకీయ పార్టీల వంటిది కాదన్న సీపీఐ(ఎం) వైఖరికి అది అద్దం పడుతుంది. కానీ బూర్జువా మీడియా ఆధిపత్యం ఉన్న భారతీయ సమాజంలో ఆర్ఎస్ఎస్, బీజేపీల ప్రమాదం గురించి సీపీఐ(ఎం), వామపక్షాలు చెప్పేది తగినంతగా వ్యాప్తి చెందడం లేదు. ఈ బలహీనతను పరిష్కరించడానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని పార్టీ మహాసభ నిర్ణయించింది. ఇది ఒక సాంస్కృతిక, రాజకీయ లక్ష్యం. ఇది కేవలం సాంస్కృతిక సంఘాలపై ఆధారపడటంతోనే నిర్వహించలేం. అన్ని వర్గ, ప్రజా సంఘాల్లో ప్రజల సాంస్కృతిక జీవితంలో జోక్యానికి ఒక సంస్థాగత వ్యవస్థ ఉండాలి. ప్రస్తుతం ఇది ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో జరుగుతోంది. అయితే, సంఘ్ పరివార్ సంస్థలు వ్యక్తిగతంగా, సమిష్టిగా ఇండ్లలో, కార్యాలయాల్లో నిర్వహించే సూక్ష్మమైన పనిపై దృష్టి పెట్టాలి. దీనిని ఎదుర్కోవడానికి, ప్రజలను వారి నివాస ప్రాంతాల్లో సందర్శించడం, వారితో ఓపికగా మాట్లాడటం, మతపరమైన ఆలోచనల పట్టు నుంచి వారిని విడిపించడానికి వివిధ స్థాయిలలో క్రమపద్ధతిలో పనిచేయాలి.




వామపక్షాలకు ఈ దేశంలో భవిష్యత్తులేదనే వారికి మీ సమాధానం ఏమిటి?

సాధారణంగా ప్రపంచ పరిస్థితిని అంచనా వేసేటప్పుడు, కొన్ని చోట్ల తీవ్ర మితవాద పెరుగుదలను ఉదహరిస్తూ కమ్యూనిస్టులు, వామపక్షాలకు భవిష్యత్తు లేదని వాదించేవారు ఉన్నారు. కానీ కమ్యూనిస్టులు, వామపక్షాల ప్రభావం లేని ప్రపంచం భవిష్యత్తు గురించి ఆలోచనాపరులైన ప్రజలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ దేశాలు కోట్లాది మంది ప్రజలపై ఎన్ని భరించలేని కష్టాలను రుద్దుతున్నాయి? ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర పరిశోధనా బృందాలు దీనిపై గణాంకాలను అందిస్తాయి. ప్రపంచ జనాభాలో 95 శాతం మంది సంపద మొత్తం కంటే, ఒక శాతం మంది అత్యంత ధనవంతుల సంపద ఎక్కువ. బిలియనీర్ల సంపద ప్రతిరోజూ 2.7 బిలియన్ డాలర్లు పెరుగుతోంది. మరోవైపు ద్రవ్యోల్బణం 1.7 బిలియన్ల కార్మికుల వాస్తవిక ఆదాయాన్ని తగ్గిస్తోంది. ఔషధాలు, వ్యవసాయం, సాంకేతికత వంటి రంగాలలో ఒక సమూహం ప్రపంచ గుత్తాధిపత్యాన్ని సాధించింది. ఏడు సోషల్ మీడియా, టెక్నాలజీ, చిప్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ 12 ట్రిలియన్ల అమెరికా డాలర్లకు చేరుకుంది. వారు ఈ ఆధిపత్యాన్ని ఉపయోగించి ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నారు. రాజకీయ జోక్యం చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు పన్నులు తగ్గించడం ద్వారా, కార్మిక చట్టాలను బలహీనపరచడం ద్వారా కార్పొరేట్లకు సహాయం చేస్తున్నాయి.

ప్రపంచంలో ఉక్రెయిన్, గాజాలో దోపిడీ వ్యవస్థ సృష్టించే యుద్ధాలు, మారణహోమాన్ని మనం చూస్తున్నాము. అధిక లాభాల కోసం సహజ వనరులను దోపిడీ చేయడం వెనుక పెట్టుబడిదారీ విధానం చోదక శక్తిగా ఉంది. దీనిని నిరోధించగలిగే శక్తులు కమ్యూనిస్టులు మాత్రమే. ఇప్పటికే ఈ వెలుగులో ప్రపంచ జనాభాలో 25శాతం మంది అసమానతలు లేని సామ్యవాద సమాజాలను నిర్మించడానికి మార్గాలను అన్వేషిస్తున్న దేశాలలో నివసిస్తున్నారని అంచనా. అందువల్ల, ప్రపంచ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తే వారికి పెట్టుబడిదారీ విధానం సృష్టిస్తున్న దుస్థితి, దానిని అంతం చేయగలిగేది కమ్యూనిజమేనన్న వాస్తవం బోధపడుతుంది.


ప్రపంచంలోనే దేశాల మధ్య వైరుధ్యాలు వేర్వేరుగా ఉన్నాయి కదా!, అన్ని దేశాల్లో పరిస్థితులను ఒకేలా అర్థం చేసుకోవడం సాధ్యమా?

అవును, ప్రపంచంలోని దేశాల మధ్య వైరుధ్యాలు ఉన్నాయి. అన్ని దేశాల్లో పరిస్థితులు ఒకేలా ఉండవు. కానీ అన్ని దేశాల్లో ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. అందుకే ప్రతి దేశానికి అనువైన రూపంలో సమ సమాజాన్ని అభివృద్ధి చేయవచ్చని సీపీఐ(ఎం) దృఢంగా విశ్వసిస్తున్నది. భారత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సోషలిస్ట్ సమాజాన్ని ప్రజా ప్రజాస్వామ్య మార్గం ద్వారా నిర్మించాలనే ఆలోచనను పార్టీ 24వ మహాసభ ముందుకు తెచ్చింది. ప్రపంచంలోలానే, భారతదేశంలో 2017-18లో మొత్తం పన్ను ఆదాయంలో కార్పొరేట్ పన్ను వాటా 32 శాతం. 2024-25లో ఇది 26.5 శాతానికి తగ్గింది. 2014-15లో 20.8 శాతంగా ఉన్న ఆదాయపు పన్ను ఆదాయం వాటా 2024-25లో 30.9 శాతానికి పెరిగింది. కార్పొరేట్ పన్ను కోతల వల్ల ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.1.45 లక్షల కోట్లు నష్టపోతోంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అసమానతలు కలిగిన దేశంగా మారింది. జనాభాలో ఒక శాతం మంది నియంత్రణలో దేశ ఆదాయంలో 22.6 శాతం ఉంది. దేశ సంపదలో 40.1 శాతం వారివద్దే ఉంది.



భారతదేశం బలమైన మత ప్రభావం కలిగిన దేశం. కమ్యూనిస్టులు, సోషలిస్టులు మత వ్యతిరేకులని జరుగుతున్న ప్రచారం సీపీఐ(ఎం) బలోపేతానికి ఆటంకం కలిగించడం లేదా?

కమ్యూనిస్టులు మత వ్యతిరేకులనేది నిరాధారమైన ప్రచారం. కమ్యూనిస్టులు మత విశ్వాసాలకు వ్యతిరేకం కాదు. మతం పేరుతో జరుగుతున్న ఉన్మాద చర్యలకు, మతోన్మాదానికి, మత విభజనలకు వ్యతిరేకం. 1864లో ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్ (ఫస్ట్ ఇంటర్నేషనల్)ను కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్, మిఖాయిల్ బకునిన్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని స్పష్టం చేశారు. రష్యన్ విప్లవకారుడు బకునిన్ ఇంటర్నేషనల్‌లో మతపరమైన భావజాలాలతో సంబంధం లేని వారిని మాత్రమే సంస్థలో సభ్యత్వంలోకి చేర్చాలని వాదించారు. మార్క్స్, ఎంగెల్స్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల విముక్తి కోసం పోరాటంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్న అన్ని మతపరమైన, దైవిక వ్యక్తులను సంస్థలో చేర్చవచ్చని మార్క్స్, ఎంగెల్స్ వాదించారు. బకునిన్ వైఖరిని అంగీకరించే యాంత్రిక భౌతికవాదాన్ని సీపీఐ(ఎం) సమర్థించదు. మత విశ్వాసులను సమీకరించడంతో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడం, విస్తరించడం సీపీఐ(ఎం) వైఖరి. ఇది 24వ పార్టీ మహాసభ డాక్యుమెంట్ మరింత స్పష్టం చేసింది.



పెరుగుతున్న బీజేపీ ప్రభావాన్ని ఎలా ఎదుర్కొంటారు?

కేంద్రంలో అధికారంలో ఉండటం కొన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైఖరిని అంగీకరించడానికి మార్గం సుగమం చేసింది. సంఘ్‌పరివార్ చేతుల్లో గాంధీజీ రక్తం మరకలు ఉన్నాయని, గాంధీజీని చంపిన తుపాకీతోనే గుజరాత్ మారణహోమం చేశారని, కల్బుర్గి, గౌరీ లంకేష్, దభోల్కర్ ప్రాణాలను తీశారని మన దేశంలో అందరికీ అర్థమయ్యేలా చేస్తేనే కేంద్రంలో, మెజారిటీ రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకున్న నయా-ఫాసిస్టులను తరిమికొట్టగలం. వారు రెండు శాతం ఓట్ల తేడాతో కేంద్రంలో అధికారంలో ఉన్నారు. అందువల్ల, మోడీని ఓడించగల శక్తులు ఆయన చుట్టూ ఉన్నాయనే వాస్తవిక, ఆశావాద నమ్మకాన్ని మనం ప్రజల్లో కలిగించగలగాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం ముగియదు. ఈ వ్యక్తులు దశాబ్ద కాలంగా క్రమపద్ధతిలో భారతీయ సమాజంలోని దాదాపు ప్రతి భాగాన్ని మతోన్మాదంతో విషపూరితం చేశారు. భారతీయ సమాజ పరిరక్షణకు ఒక భారీ రాజకీయ, సాంస్కృతిక చికిత్స చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనిని సాధించడానికి సీపీఐ(ఎం), భావసారూప్యత కలిగిన పార్టీలు, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంస్థలు, వ్యక్తులు ఐక్యంగా ఉండాలని ప్రతిపాదిస్తున్నది. దీనిని సమర్థవం తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే సీపీఐ(ఎం), వామపక్షాలు ఇప్పుడున్న దానికి పదిరెట్ల బలాన్ని పొందాలి.



ఈ ప్రశ్నకు బదులేదీ?

ఇది సినిమా పాట కాదండీ! నిజ జీవితం.. తర్కానికి అందని న్యాయం! దుర్మార్గమంటే ఏమిటి? క్రూరత్వానికి పర్యాయపదం ఏమిటి? లైంగిక దాడి అంటే ఏమిటి? న్యాయమంటే ఏమిటి? అన్యాయానికి వత్తాసు పలకటం ఏ విధంగా జరుగుతుంది? ఇటువంటి లక్షోపలక్షల న్యాయబద్ధమైన ప్రశ్నలు ఇప్పుడు భారతీయుల మెదళ్లలో మొలకెత్తుతున్నాయి.

గుల్ఫిషా ఫాతిమా వయస్సు 31 ఏండ్లు. 2020 నుంచి తీహార్ జైల్లో మగ్గుతున్నది. ఈ నెల 9వ తేదీకి జైల్లో అడుగుపెట్టి ఐదేండ్లు పూర్తయ్యాయి. ఒక పేద ముస్లిం కుటుంబంలో పుట్టిన గుల్ఫిషా ఫాతిమా ఉ.పా చట్టం (చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) కింద అరెస్టయ్యేనాటికి ఢిల్లీ యూనివర్సిటీలో ఉర్దూ ఆనర్స్ చదువుతున్నది. రేడియో జాకీగా పనిచేస్తున్నది. సీఏఏ వ్యతిరేక ఆందోళనలో గుల్ఫిషా ఫాతిమా చురుగ్గా పాల్గొన్నది. ఇదే ఢిల్లీ పోలీసులకు, మోడీ ప్రభుత్వ ఆగ్రహానికి కారణమైంది. 2020 ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్లకు కారణమైన వారిలో గుల్ఫిషా కూడా ఒకరని ప్రభుత్వం లెక్కకట్టి అరెస్టు చేసింది. ఆమెకు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యాన్ని కూడా పోలీసులు చూపించలేక పోయినారు. ఆమె నేరంపై విచారణ మొదలే కాలేదు. ఐదేండ్లు గడిచిపోయాయి. ఆమె 31 ఏండ్ల జీవితంలో 5 ఏండ్లు జైలు పాలు.

గత మూడేండ్లుగా ఆమె బెయిల్ కోసం ప్రయత్నిస్తూ ఉన్నది. రెండు సార్లు బెయిల్ దరఖాస్తు హైకోర్టు డివిజన్ బెంచ్ ముందుకు విచారణకు వచ్చింది. కానీ బెయిల్‌పై తీర్పు ఇవ్వక మునుపే జడ్జీల బదిలీ జరిగిపోతున్నది. సుప్రీంకోర్టు బెయిల్ విషయంలో జోక్యం చేసుకోవటానికి నిరాకరించింది. 'బెయిల్ రూల్ జైలు ఎగ్జంప్షన్' చెప్పటానికి, వినటానికి బాగుంటుంది కానీ, ఆచరణలో అది అందరికి సమానంగా ఆపాదించబడదు. ఇప్పుడు మూడోసారి బెయిల్ కోసం విచారణ జరగనున్నది.

ఇప్పుడు ఇటువంటిదే మరో సందర్భం చూద్దాం. ఢిల్లీ రాష్ట్రానికి ప్రస్తుత న్యాయశాఖ మంత్రిగా ఉన్న కపిల్ మిశ్రా ఆనాడు ఢిల్లీలో జరిగిన అల్లర్లలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడని, ఘర్షణ రెచ్చగొట్టాడని ప్రత్యక్షసాక్షిగా మహమ్మద్ ఇలియాస్ స్వయంగా పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఫిర్యాదు తీసుకోవటానికి నిరాకరించారు. దానితో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కపిల్ మిశ్రాపై తాను చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులకు ఆదేశం ఇవ్వమని జిల్లా కోర్టును అభ్యర్థించాడు. ఇలియాస్ చేసిన ఆరోపణను



పరిశీలించిన అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వైభవ్ చురాసియా, ఇలియాస్ చేసిన ఆరోపణలు, సాక్ష్యాలు అల్లర్లలో కపిల్ మిశ్రా పాత్రపై ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో కపిల్‌మిశ్రా ఉన్నాడని, ఆయన స్వయంగా ఇచ్చిన వాంగ్మూలంలో తాను అక్కడే ఉన్నట్టు అంగీకరించడాని, 'అదర్ సైడ్ ముస్లిమ్స్' అనే మాట ఉపయోగించటం, ముస్లింల పట్ల వ్యతిరేక భావాన్ని సూచిస్తున్నదని, కనుక ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేయమని కోర్టు పోలీసులను ఆదేశించింది.

ఈ ఆదేశంపై స్టే ఇవ్వాలని కోరుతూ, కపిల్ మిశ్రా, ఢిల్లీ పోలీసులు వేర్వేరుగా హైకోర్టుకు వెళ్లారు. పోలీసులైతే ఏకంగా కపిల్ మిశ్రాకు క్లీన్ చిట్ ఇచ్చేశారు కూడా. ఈ స్టే ఎంత త్వరగా వచ్చిందంటే, మన న్యాయ స్థానాలు ఇంత తొందరగా స్పందిస్తాయా అని మూర్ఛపోవాలి. ఏప్రిల్ 1న జిల్లా జడ్జి విచారణకు పోలీసులను ఆదేశిస్తే, దానిపై ఏప్రిల్ 8 న హై కోర్టును కపిల్ మిశ్రా, పోలీసులు ఆశ్రయిస్తే, త్వరలో పరిశీలిస్తామని కోర్టు చెప్పిన మర్నాడే హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా స్టే ఆర్డర్ కూడా జరిగిపోయింది. ఒక న్యాయ శాఖమంత్రి మీద చేసిన ఆరోపణల్లో ప్రాథమిక ఆధారాలున్నాయని జిల్లా జడ్జి భావించి, విచారణకు ఆదేశిస్తే, ముద్దాయిగా వున్న ఢిల్లీ న్యాయ శాఖమంత్రి రాజీనామా చేయలేదు. పైగా పోలీసులు కూడా ఆ మంత్రికి మద్దతుగా కోర్టుకెళ్ళి విచారణ అవసరం లేదని చెప్పటం మన నిష్పక్షపాత న్యాయస్థానాల్లో జరిగే వింత.

వడ్డించేవాడు మనవాడు అయితే కడబంతిన కూర్చున్నా అన్నీ అందుతాయనే సామెత ఊరకే రాలేదని ఇటువంటి వాటిని చూస్తే అనిపిస్తుంది. ఐదేండ్లుగా బెయిల్ కోసం ఎదురుచూస్తూ, జైల్లో మగ్గుతున్న గుల్ఫిషా ఫాతిమా ఒకవైపు, ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి గనుక విచారించమని కోర్టు ఆదేశంపై స్టే మరో వైపు, న్యాయాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఎక్కడ వెతుక్కోవాలి? రాజ్యాంగ ప్రతుల్లోనా, న్యాయ స్థానాల మెట్ల మీదా? న్యాయ మూర్తుల హృదయాల్లోనా? దీనికి ఎవరు చెబుతారు సమాధానం?

- కర్లపాలెం

బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలిలో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లు ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని నిజం చేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జోతిబా ఫూలే విగ్రహ ఏర్పాటుకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బహుజనుల సాధికారతకు ప్రతీకగా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని కోరారు. ఇదే డిమాండ్‌తో తాము అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుతోనే రిజర్వేషన్ల అమలుకు ఉన్న 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని అన్నారు. ఇప్పటికే తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం కష్టతరమేమి కాదన్నారు.



ఈ బిల్లును కేంద్రం ఆమోదించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి మోడీ అపాయింట్‌మెంట్‌ను వెంటనే తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు.

ఫూలే విగ్రహ ఏర్పాటును స్వాగతిస్తున్నాం : కవిత

హైదరాబాద్‌లో మహాత్మా జోతిబా ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో విగ్రహం పెట్టేవరకు పోరాడతామని చెప్పారు. అంతకుముందు హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో ఉన్న మహాత్మా జోతిబా ఫూలే విగ్రహానికి బీసీ నాయకులతో కలిసి కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రాంచందర్, కో కన్వీనర్ బొల్ల శివ శంకర్, యూపీఎఫ్ నాయకులు అలకుంటల హరి, కొట్టాల యాదగిరి, ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, డి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కవిత పోరాటానికి మద్దతు : జాన్‌వెస్లీ

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జోతిబా ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్సీ కవిత పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రకటించారు. అసెంబ్లీ ఆవరణలో ఫూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అభినందనీయమన్నారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదనేది తమ నమ్మకమని అన్నారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాల్సిందేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఫూలే స్ఫూర్తితో మనువాదంపై మహోద్యమం

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు
- కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- మేడ్చల్ జిల్లాలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. వెంకట్, ఎం. అడివయ్య

నవతెలంగాణ-అంబర్‌పేట

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత జోతిబా ఫూలే స్ఫూర్తితో మనువాదంపై మహోద్యమం నిర్మించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేట బతుకమ్మ కుంట నుంచి ఛే నెంబర్ మీదుగా ఫూలే విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫూలే విగ్రహానికి సీఐటీయూ నగర అధ్యక్షులు కుమార్‌తో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. ఫూలే నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు. ఆయన స్ఫూర్తితో కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడాలని తెలిపారు. బీజేపీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు మోడీ అమ్ముతున్నారని, దాంతో దళిత, గిరిజన, బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఫూలే పోరాట స్ఫూర్తితో బీసీ కులగణన వంటి న్యాయమైన డిమాండ్ సాధనకు ఉద్యమించాలన్నారు. మతోన్మాద మనువాద శక్తులపై పోరాడుతూ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను సవరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బీజేపీ విధానాలు ఉన్నాయన్నారు. నాడు బొంబాయి నూలు మిల్లు కార్మికుల పోరాటంలో ఫూలే ప్రత్యక్షంగా పాల్గొని కార్మికులకు బాసటగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అంబర్‌పేట జోన్ కన్వీనర్ జి.రాములు, కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు మోహన్, మల్లికార్జున్, వెంకటయ్య, రాజు, సోమయ్య, సురేష్ మాలోత్ వీర్య, శంకరయ్య శ్రీను, ఏసు, జనార్ధన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైనిక్‌పురిలోని మెయిన్ రోడ్ వద్ద ఉన్న ఫూలే విగ్రహానికి ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫూలే స్ఫూర్తితో సామాజిక, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కె.చంద్రమోహన్, సుల్తాన్, రమేష్ బాబు, జిల్లా నాయకులు రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీహార్, యూపీ, జార్ఖండ్‌లో

భారీ వర్షాలు

102 మంది మృతి

న్యూఢిల్లీ : బీహార్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్‌లో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఈ మూడు రాష్ట్రాల్లోనూ 102 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. బీహార్‌లో అత్యధికంగా 80 మంది మరణించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాలు జలమయ్యాయి. పిడుగులు, వడగండ్ల కారణంగా మరణాలు సంభవించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటుంబాల ఒకొక్కరికీ రూ 4 లక్షల పరిహారాన్ని ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రకటించారు. అయితే రాష్ట్రంలో మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉందని ఆర్‌జేడీ నాయకులు తేజస్వీ యాదవ్ తెలిపారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు కూడా పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

ఒక్క అడుగు వెనక్కు?



డొనాల్డ్ ట్రంప్‌కు తత్వం బోధపడ్డట్టుంది. ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడునెల్లపాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక ? ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125శాతం విధిస్తున్నట్లు, దానిపై ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్నుపోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్ మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచవ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తర్వాత కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు ? పర్యవసానా లేమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి.

ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరుకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరుకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసిఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బీజేపీ పాల కులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. మనది 'దలాల్' ప్రభుత్వమా?

మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. అలాంటి వారి మీద సభ్య సమాజం ఉచ్చరించటానికి సిగ్గుపడే పదజాలంతో వ్యాఖ్యానించాడు.వారంతా ఒప్పందం చేసుకోవటానికి చచ్చిపోతున్నా రన్నాడు.రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ 'మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను' అని చెబుతున్నారని, చివరకు తనను ముద్దు పెట్టుకుంటానన్నారని నోరుపారేసుకున్నాడు. ఇది నిజమా? అబద్దాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ తెరవెనుక సిగ్గు ఎగ్గూలేని అలాంటి బాపతు ఉన్నా ఆశ్చర్యం లేదు. చైనా సరేసరి తగ్గేదేలే అని చెప్పింది. మిత్రపక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 2300కోట్ల డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది.మన దేశం మౌనభాషనే కొనసాగి స్తోంది. అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరుకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరుకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసిఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బీజేపీ పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. మనది 'దలాల్' ప్రభుత్వమా?

అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే అమెరికాలో ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20లక్షల మంది జనం1400 ప్రదేశాల్లో నిరసనలు, ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చుకుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తర్వాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 13,500కోట్ల డాలర్లు హరించుకుపోయింది. చైనాతో సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలన్‌మస్క్ రోడ్డెక్కి దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడమీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ది పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి, బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. భారీ విజయం పొందిన యాభై రోజుల్లో "పిచ్చివాడు" అని పిలిపించుకున్న చరిత్ర, అంత వ్యతిరేకత మూటగట్టుకున్నవాడు ట్రంపే!

చెట్టుంటేనే కదా ఓ పిట్ట వాలేది ,
పిట్టను చూసే కదా పది పక్షులు
పేరంటానికి వచ్చేది .
గోరువంకల గుసగుసలు,
కోకిల గానాలు, నెమలి నాట్యాలు,
పచ్చని భూతల్లి గుండెల
మీదనే గదా పల్లవించేది .
నీటి కుంటలు, పిల్ల కాలువలు ...
నగరానికెంత దూప తీరుస్తున్నాయో చూశావా..?
మీరోడ్డు మోటర్లు వదిలే పొగను పీల్చుకొని
మీ గుండెలకెన్ని టన్నుల ఆక్సిజన్‌ను
అందిస్తున్నాయో ...
ఎప్పుడైనా గమనించావా..?

అహాలనూ, అధికారాలనూ వదిలి,
ఒంటరి బాటసారివై ఓసారి
అడవిలో తిరిగిచూడు.
సైనికుల్లా బారులుగా సాగే ఎర్రచీమలు,
ఈత చెట్టుకు అల్లుకున్న

విధ్వంస రచన



దుసరి తీగల హొయలు,
కొలనుపక్క జువ్వి చెట్టుమీద
గుడ్డి కొంగల కాపురాలు,
మద్దిచెట్టు కొమ్మల మీద నెమలి క్రీంకారాలు,
గరక పాకిన మైదానం మీద లేడి పిల్లల దుంకులాట,
జిట్టరేగి పొదలో చుట్టుకున్న పాము,
కుందేలు సోపతి.
పరుపు బండలు, నిగిడిన గుండ్లు,
చినుకు పడితే అడవి వెదజల్లే సుగంధాలు,
ఓసారి గుండెనిండా కండ్లు చేసుకొని చూడు,
ఎన్ని ఇంద్రధనస్సులు,
మరెన్ని స్వర్గసీమలు కనిపిస్తాయో..?
ఎన్ని కరెన్సీ నోట్ల కట్టలు ఖర్చు చేసినా
ఓ అడవిని సృష్టించగలమా ?
భూమంటే రియల్ ఎస్టేటని, అడవంటే
ఆక్రమించునదని
రాజకీయ దళారుల వద్ద పాఠాలు నేర్చుకున్న
కలల బేహారులకేమి తెలుసు...
మనిషికీ, అడవికీ ఉన్న అనుబంధం.

అధికారమంటే .అమ్మకం, కొనుగోళ్లుగా
మారిన ప్రజాస్వామ్యంలో వన్యప్రాణుల
ఎలిజీలను బుద్ధిజీవులే గదా వినగలిగేది .
విద్యార్థి ప్రసూనాల నిరసనలను,
వన ప్రేమికుల ఆలోచనలను
అవలోకించండి
మీ బుల్డోజర్ ఆదేశాలను తగలేయండి.
అడవిని వన్యప్రాణులతో మననీయండి.

- పుప్పాల కృష్ణమూర్తి

సమస్యల వలయంలో సాగునీటి ప్రాజెక్టులు



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

తెలంగాణలో దాదాపు అరవై శాతం జనానికి వ్యవసాయమే జీవనాధారం. అంతటి ప్రాధాన్యత గల ఈరంగం పట్ల పాలకుల చిత్తశుద్ధి కరువైంది. పేరుకు మాత్రం పెద్ద ప్రాజెక్టులు చేపట్టడం,వాటి నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడం వెరసి దశాబ్దాలుగా పనులు నత్తనడకన సాగడం, రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనితీరుకు పరాకాష్ట. సాగునీటి నిపుణులు ఎంత వారించినా గత సర్కార్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నిధులన్నీ నీళ్లపాలు చేసింది. కొత్త ప్రభుత్వమైనా ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులను పూర్తిచేస్తుందా అంటే ఆ వైపు దృష్టే లేదనిపిస్తోంది.బడ్జెట్‌లో నిధులు కేటాయించడం వరకు బాగానే ఉన్నా వాటిలో సగం మాత్రమే ఖర్చు చేయడం మూలాన ఏడాదిలో పూర్తికావాల్సిన రిజర్వాయర్ కాస్తా ఏండ్లతరబడి కొనసాగుతున్నది. కేవలం రెండువేల కోట్ల రూపాయలతో ఏడాదిలో పూర్తయ్యే పదహారు ప్రాజె క్టులు ఉన్నా వాటిని పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నది. అవి పూర్తయితే దాదాపు ఐదు లక్షల ఎకరాలకు సాగు నీరం దుతుంది. కమీషన్లకు కక్కుర్తి పడి గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను ఏటీఎంలుగా మార్చుకుందనే అపవాదు ఉంది. దాన్ని తొలగించి పనిచేయాల్సిన కాంగ్రెస్ సర్కార్ కూడా అదే విధానంతో ముందుకు సాగుతున్నదనే విమర్శ మూటకట్టుకుంటోంది.

తెలంగాణ రాష్ట్రంలో 34 భారీ ప్రాజెక్టులు, 39 మధ్య తరహా ప్రాజెక్టులు, ఒకటి ఆధునికీకరణ , వరద నివారణ ప్రాజె క్టుతో మొత్తం 75 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. 31 భారీ మధ్య తరహా (24 భారీ- 7 మధ్య తరహా) 52.95 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలి. చిన్నతరహా ఎత్తిపోతల పథకాల ద్వారా 4.76 లక్షల ఎకరాలు, చెరువుల ద్వారా 29.88 లక్షల ఎకరాలు ఆయకట్టు ఉంది. వీటికింద ఇంకా 1.09 లక్షల ఎకరాలు, రాష్ట్రంలో మొత్తంగా 73.57 లక్షల ఎకరాలకు నీటి వసతి కల్పించాలి. ఇంకా 54 లక్షల ఎకరాలకు నీరందించాలి. ప్రస్తుతం 2025-26లో 5.05 లక్షల ఎకరాలకు, 2026-27లో 5.10 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించాలనేది మన ప్రభుత్వ లక్ష్యం.2025-26 బడ్జెట్‌లో రూ.23.330.65 కోట్లు కేటాయించింది.ఇందులో భారీ మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.10,838.18 కోట్లు, చిన్నతరహా వనరులకు రూ.948.60 కోట్లు మొత్తం రూ. 11,786.78 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసింది. మిగిలిన నిధులు రుణాలకు, సిబ్బందికి వ్యయం చేస్తుంది. 2023-24లో రూ.15,488.11 కోట్లు కేటాయించి రూ.11,210.57 కోట్లు వ్యయం చేసింది. 2024-25లో రూ.11,210.57 కోట్లు కేటాయించి ఫిబ్రవరి 25వరకు రూ.6,946.66 కోట్లు మాత్రమే కేటాయించింది. నిధులు కేటాయించినప్పటికీ వాటిని ఖర్చుచేసి ప్రాజెక్టులను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నది.

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలను ప్రారంభంలో జూరాల ప్రాజెక్టునుండి రూ.38,500ల కోట్లతో 2004లో అప్పటి ప్రభుత్వం రూపొందించింది. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రీ- డిజైన్‌చేసి జూరాల నుండి 250 కిలోమీటర్ల దిగువన గల శ్రీశైలం వెనుక నీటి నుండి ఎత్తి పోతలుగా 2016లో మార్చింది. రీ-డిజైన్ తర్వాత 3 ఫిబ్రవరి2025 నాటికి రూ.32,662 కోట్ల వ్యయం చేసింది. ఇంకా రూ.43వేల కోట్లు కావాలి. ఈ ప్రాజెక్టు కింద మహబూబ్ నగర్,(2,35,319 ఎకరాలు) నాగర్‌కర్నూల్ 1,03,389, నారాయణపేట్ 1,60,955, రంగారెడ్డి 3,59,046, వికారాబాద్ 3,41,952, నల్లగొండ 26,339 ఎకరాలు మొత్తం 12.30లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వడంతోపాటు, 30టీఎంసీలు హైదరాబాద్‌కు తాగునీటికి సరఫరా చేయాలి. దిండి ఎత్తిపోతలను నార్లపూర్ నుండి నిర్మాణానికి మార్పుచేసింది. దిండి ఎత్తిపోతలకు రూ.6,190 కోట్ల పరిపాలన ఆమోదంతో ప్రారంభించింది. రూ.1800ల కోట్లతో ఐదు ప్యాకేజీలు 2026 సెప్టెంబర్ వరకు పూర్తి చేయాలి.పాలమూరు ఎత్తిపోతల ప్రధాన ప్రాజెక్టులు నార్లపూర్ రిజర్వాయర్, ఏదుల రిజర్వాయర్, వట్టెం రిజర్వాయర్, కరివెన రిజర్వాయర్, ఉదండాపూర్, ప్రాజెక్టులు పూర్తయ్యాయి. కానీ, కాల్వలు ప్రారంభించలేదు. ఈసారి బడ్జెట్‌లో రూ.1,714 కోట్లు మాత్రమే కేటాయించడంతో పనులు ఇంకెప్పుడు పూర్తయ్యేను అనే ప్రశ్న ప్రజల నుంచి వస్తున్నది.



కాళేశ్వరం ఎత్తిపోతల 2005లో ప్రాణహిత - చేవెళ్ల పథకం పేరుతో రూ.18,500ల కోట్లతో ప్రారంభించింది. ప్రాణహిత నుండి ఎల్లంపల్లికి లిఫ్ట్‌ద్వారా రోజుకు 2 టీఎంసీల చొప్పున 140 టీఎంసీలు ఎత్తిపోయాలి. ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరు, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ, చేవెళ్లకు నీటిని అందించాలి. దీన్ని రీ-డిజైన్ ద్వారా ప్రాణహితకు బదులు గోదావరి నదిపై ప్రాణహిత కలిసిన తర్వాత మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం చేసింది. మేడిగడ్డ వెనకనీటితో అన్నారం, సుండిల్ల ద్వారా ఎల్లంపల్లికి పంపాలి. అక్కడి నుండి మిడ్‌మానేరు ద్వారా గత డిజైన్‌నే అమలు చేయాలి. రీ-డిజైన్ వల్ల ఈ ప్రాజెక్టు వ్యయం రూ.1.25 లక్షల కోట్లకు పెరిగింది. ఇంతవరకు రూ.1.10 లక్షల కోట్లు వ్యయం చేసింది. కానీ, ప్రాజెక్టు ప్రారంభించిన నెల రోజుల్లో 2023లో మేడిగడ్డ ప్రాజెక్టు కుంగింది. అన్నారం సుందిల్లకు బుంగలు పడ్డాయి. ఈ విధంగా ఈ మూడు ప్రాజెక్టులు పనికిరాకుండా పోయాయి. కాళేశ్వరం ఏడో బ్లాక్‌లో కుంగిన ఫిల్లర్లపై విజిలెన్స్ విచారించి 22మార్చి 2025న నివేదిక ఇచ్చింది. 17 మంది ఇంజనీర్లపై క్రిమి నల్ కేసులు చేపట్టాలని, మరో 30 మందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నివేదిక ఇచ్చింది. నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టి పై కూడా చర్యలకు సిఫారసులు చేసింది. మేడిగడ్డతో పాటు అన్నారం- సుందిల్ల ప్రాజెక్టులపై కూడా విచారణ సాగింది. నిర్మాణ లోపాలతో పాటు క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్, మెయింటేనెన్స్ విభాగాల్లో పనిచేసే వారిపై చర్యలు చేపట్టాలని ఆదేశించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లలో నీటిని నిల్వ పెట్టరాదని సలహా ఇచ్చింది. రానున్న కాలంలో ఈ మూడు ప్రాజెక్టులను వినియోగించరాదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ శాఖ కూడా సూచించింది. ఈ ప్రాజెక్టు పునర్ నిర్మాణం చేయడానికి రూ.20 వేల కోట్లు కావాలి. ఈ ప్రాజెక్టు నిర్వాహణ ద్వారా ఎకరాకు ప్రభుత్వం రూ.40వేలు రాయితీగా భరించాలి. ఈ మూడు ప్రాజెక్టులను తొలగించి ప్రాణహితనుండి ఎల్లంపల్లికి నీరు తేవడం ద్వారా ఎల్లంపల్లినుండి దిగువ ప్రాజెక్టులు ఉపయోగపడతాయి. ప్రాణహిత- ఎల్లంపల్లి - గంధమల్ల రిజ ర్వాయర్ వరకు నీటిని ఉపయోగించినచో ప్రభుత్వంపై ఎకరాకు రూ.10వేలు మాత్రమే వ్యయం చేయాలి అందువల్ల ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

కాళేశ్వరం ఎత్తిపోతల 2005లో ప్రాణహిత - చేవెళ్ల పథకం పేరుతో రూ.18,500ల కోట్లతో ప్రారంభించింది. ప్రాణహిత నుండి ఎల్లంపల్లికి లిఫ్ట్‌ద్వారా రోజుకు 2 టీఎంసీల చొప్పున 140 టీఎంసీలు ఎత్తిపోయాలి. ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, చేవెళ్లకు నీటిని అందించాలి. దీన్ని రీ-డిజైన్ ద్వారా ప్రాణహితకు బదులు గోదావరి నదిపై ప్రాణహిత కలిసిన తర్వాత మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం చేసింది. మేడిగడ్డ వెనకనీటితో అన్నారం, సుండిల్ల ద్వారా ఎల్లంపల్లికి పంపాలి. అక్కడి నుండి మిడ్‌మానేరు ద్వారా గత డిజైన్‌నే అమలు చేయాలి. రీ-డిజైన్ వల్ల ఈ ప్రాజెక్టు వ్యయం రూ.1.25 లక్షల కోట్లకు పెరిగింది. ఇంతవరకు రూ.1.10 లక్షల కోట్లు వ్యయం చేసింది. కానీ, ప్రాజెక్టు ప్రారంభించిన నెల రోజుల్లో 2023లో మేడిగడ్డ ప్రాజెక్టు కుంగింది. అన్నారం సుందిల్లకు బుంగలు పడ్డాయి. ఈ విధంగా ఈ మూడు ప్రాజెక్టులు పనికిరాకుండా పోయాయి.

లక్ష్యం సరే, చిత్తశుద్ధే కావాలి..


గతంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ పేర్లతో ఖమ్మం జిల్లాలో 4 లక్షల ఎకరాలకు రూ.6వేల కోట్లతో ప్రభుత్వం పథకాలు చేపట్టింది. సీతారామ సాగర్ రీ-డిజైన్‌వల్ల ఆయకట్టు 6.5 లక్షల ఎకరాలకు పెంచుతూ రూ. 30వేల కోట్ల అంచనాలతో నిర్మాణం మొదలుపెట్టింది. 2025-26 బడ్జెట్‌లో రూ.709.35 కోట్లు కేటాయించింది. దీన్ని వచ్చే వానాకాలం వరకు పూర్తి చేయాలని లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. సీతారామ సాగర్ నుండి ఏన్కూర్ వరకు అనుసంధాన కాల్వ నిర్మించాలి. చిన్న కాళేశ్వరం, మోడికుంట, లోయర్ పెనుగంగా, చనకా-కొరటా, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ సాగర్, కొయిల్‌సాగర్, రాజీవ్ భీమా, నెట్టంపాడు, కల్వకుర్తి, దిండి, ఎఎంఆర్ ప్రాజెక్టు, ఎస్ఎల్‌బిసి టన్నెల్, శ్రీరాంసాగర్ 2వ దశ, సదర్‌మాట్, నీల్‌వాయ్, పాలెంవాగులు 75 శాతం పూర్తయ్యాయి. వీటిని రానున్న సంవత్సరంలో పూర్తి చేయాలని బడ్జెట్‌లో లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుండి ఎఐబిపి కింద మోడికుంట, చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల, దిగువ పెనుగంగా, చనాక-కొరట ప్రాజెక్టులకు నిధులివ్వాలని కోరింది. అలాగే, కడెం ప్రాజెక్టు, లోయర్ మానేరు ప్రాజెక్టుకు పూడిక తీయడానికి డ్రెడ్జింగ్ చేయడానికి ప్రభుత్వ ఖర్చు లేకుండా "జాతీయ పూడికతీత - 2022"తో పనులు చేయించాలని కేంద్రాన్ని కోరింది. 450 చిన్న లిఫ్టులు రిపేర్లు చేయాలి. హుజూర్‌నగర్ కోదాడలో పనులు త్వరాగా ప్రారంభించాలి. ఇంత వరకు ప్రాజెక్టుల భూ సేకరణకు 5.04 లక్షల ఎకరాలు సేకరించాల్సి ఉండగా 3.89 లక్షల ఎకరాలు సేకరించింది.ఇంకా 1.147 లక్షల ఎకరాలు సేకరించాలి. నిర్వాసితులకు 30,870 గృహ నిర్మాణాలు, 48,183 ఇండ్ల పట్టాలిచ్చింది. డిసెంబర్ 2024 వరకు రూ.2,747 కోట్ల వ్యయంతో 46,904 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించింది.ఇంకా 14వేల కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. నీటి పారుదల శాఖలో 675 ఏయి పోస్టులను భర్తీ చేసింది. ఇంకా 500ల మందిని భర్తీ చేయాల్సి ఉంది.

చిక్కువీడని అంతర్రాష్ట్ర సమస్యలు

ఆంధ్రా, తెలంగాణ మధ్య ఉన్న నీటి సమస్యను కేంద్రం తేల్చడం లేదు. రెండు రాష్ట్రాల మధ్య తగదా పెట్టి చోద్యం చూస్తున్నది. సమస్యను పరిష్కరించాలని ఇరు రాష్ట్రాలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చినా బ్రిజేష్ ట్రిబ్యునల్ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నది. ఈ మధ్యకాలంలో ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ విషయమై ఘర్షణా వాతావరణం తలెత్తగా దాన్ని సున్నితంగా పరిష్కరించాల్సింది పోయి ప్రాజెక్టులన్నింటినీ కేంద్ర జలవనరుల శాఖకే అప్పజెప్పాలని కేంద్రం అడుగుతున్నది. అంటే క్రిష్ణా మీద, జూరాల నుంచి, నాగార్జున సాగర్‌పై నిర్మించిన ప్రాజెక్టులన్నింటినీ కేంద్రం తమ ఆధీనంలో ఉంచుకుని ఎవరికి ఎంత నీటి వాటాను ఇవ్వాలో నిర్ణయిస్తుందన్నమాట! అంటే రాష్ట్రాలు తమ చెప్పుచేతల్లో ఉండాలనే వేస్తున్న ఎత్తుగడగా ఇది కనిపిస్తున్నది తప్ప సమస్యను పరిష్కరించే ఉద్దేశం అస్సలు కనపడటం లేదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం క్రిష్ణా రివర్‌బోర్డు మేనేజ్‌మెంట్‌కు ప్రాజెక్టులకు అప్పగించరాదని శాసనసభలో తీర్మానం చేసింది. కేఆర్‌బీఎం అధికార పరిధిపై సుప్రీంకోర్టులో కేసు వేసింది. అయితే ఏపీ నిర్మిస్తున్న గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పింది. దీనివల్ల గోదావరి నీటిని తెలంగాణ ఉపయోగించుకోకుండా నష్టం వాటిల్లుతుంది.

వీటికి సంబంధించిన వివాదాలు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు నడుస్తున్నాయి. 2004లో వేసిన ట్రిబ్యునల్ నేటికీ మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య పరిష్కారం చేయడంలో విఫలమౌతున్నది. ప్రతియేటా నీటి వనరులకు కేటాయించిన నిధులు వ్యయం చేయడం లేదు. మైనర్ ఇరిగేష్ ఐడిసి లిఫ్ట్ పథకాలు, చెరువులు, మధ్య తరహా ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలి. భారీ ప్రాజెక్టులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి. ఇందుకు తగిన నిధులు కేటాయించాలి. అప్పుడు మాత్రమే ప్రాజెక్టుల సమస్య పరిష్కారమవుతుంది. రాష్ట్ర విభజన జరిగి పదేండ్లు దాటినా నీటి పంపిణీ వివాదాన్ని పరిష్కరించకుండా ఇరు రాష్ట్రాల మధ్య కేంద్రం ఘర్షణ పెట్టిన తీరు ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నది. ■

హిందూ మతోన్మాదానికి అంబేద్కర్ ఓ సవాల్



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

స్వాతంత్ర్య భారతదేశం అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవటానికి సిద్ధమవుతున్న సందర్భంలో ఒక పక్కపార్లమెంట్ సాక్షిగా జరిగిన ఘోర అవమానం.మరోపక్క ఆయన ఎన్నడూ లేనంత ఎత్తుకు ఎదిగినట్లు కనిపి స్తున్నది.అనేకముఖ్య ఘట్టాల్లో, ఉద్యమాల్లో నవభారత నిర్మాణం, ప్రజాస్వామ్యం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం అంబేద్కర్ కృషి చేశారు. ఆయన జీవితానుభవంలో గుర్తించిన సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం,ఆయన కృషిని,ప్రాధాన్యతని నేటికీ గుర్తు చేస్తున్నాయి.1871 ఏప్రిల్ 14వ తేదీన మధ్య భారతదేశంలో మౌ అనే ప్రాంతంలో, మత భావాలను విశ్వసించే,పేద మెహర్ కుటుంబంలో భీమ్ రావ్ అంబేద్కర్ జన్మించారు.పాఠశాల విద్యాభ్యాసం సతారాలోను, కళాశాల విద్యాభ్యాసం ముంబైలోను పూర్తిచేసిన అంబేద్కర్ 1913-17లో కొద్దికాలం పాటు బరోడా మహారాజు దగ్గర సేవలందించారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కొలంబియా విశ్వవిద్యాలయంలో, గ్రేస్ ఇన్ బాక్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించిన ఈ నవయువకుడు ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో చాలా మందికి లేనటువంటి, అమోఘమైన పాండిత్యాన్ని సంపాదించారు. సామాజిక అడ్డంకులు ముఖ్యంగా పక్షపాత వైఖరి, సామాజిక అణచివేతలు, కులపీడనలు వంటివి ఎదుర్కొని ఈ ఘనత సాధించారు.

1920లలో తొలినాళ్లకే అంబేద్కర్ ఎంఎ, పిహెచ్‌డి అర్థశాస్త్రంలో ఎమ్మెస్సీ,డి.ఎస్.సి, బారిస్టర్ ఎట్ లా పూర్తి చేశారు.తనకి ముప్పై ఏండ్లొచ్చేసరికే ప్రముఖ విద్యావేత్తలు, అధ్యయనకారులు తమ జీవితకాలంలో సాధించలేనన్ని నిజ జీవితఅనుభవాలను అంబేద్కర్ గడించారు. నాలుగు దశాబ్దాల తన ప్రజాజీవితంలో అనేక వివాదాస్పద అంశాలలోనూ, అధిగమించటానికి వీలు లేనటువంటి సామాజిక అంధకారంలో నుంచి వెలుతురులా ఉద్భవించారు. అలెగ్జాండర్ గోల్డెన్‌వైజర్ 1916మే నెలలో సామాజిక శాస్త్రాలపై సెమినార్ జరిపినప్పుడు, మొట్టమొదటి సారిగా అంబేద్కర్ భారతదేశంలో కులాల తీరు తెన్నులు, పుట్టుక, అభివృద్ధి అనే అంశంపై చాలా అద్భుతమైన పత్రాన్ని అందించారు. పారదర్శకత, నిజాయితీ, పట్టుదల వంటి అపూర్వగుణాలు కలిగిన ఉదారవాది డా.అంబేద్కర్. తాత్వికంగా మొదట ఆదర్శవాదం వైపు మొగ్గినప్పటికీ, అంతిమంగా బుద్ధుని సిద్ధాంతం వైపు ఆకర్షితుడయ్యారు. మార్క్సిజం పుస్తకాలను కూడా చాలా లోతుగా అధ్యయనం చేశారు. 1950లో ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తెచ్చినప్పుడు, అదే జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా అంబేద్కర్‌ను దెబ్బతీశారు. అంబేద్కర్ జీవించినంత కాలం, ఆయన ప్రత్యర్థులు, విమర్శకులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన్ను ఆ యుగంలోని వ్యూహాత్మక లక్ష్యాన్ని గుర్తించలేని వ్యక్తిగా పదేపదే అభివర్ణించేవారు.ఆ ప్రచారం బాగా ప్రాచుర్యం పొంది, ఆఖరికి మీడియా కూడా ఆయన్ను ఒక రెండో తరగతి దేశనాయకుడిగా,షెడ్యూల్డ్ కులాలకే పరిమితమైన నాయకుడిగా చిత్రీకరించింది. వస్తుగతంగా చూస్తే ఆయనంత ఉన్నత వ్యక్తి, సాహసోపేతమైన దేశ నాయకులు చాలా తక్కువమంది ఉన్నారన్నది సుస్పష్టం.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిచిన స్వాతంత్ర్య పోరాటంలో దీనికి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడలేదు. దేశ రాజకీయ దృక్పథంలో ఎప్పుడూ నికరంగా కేంద్ర స్థానం వహిస్తూ, తీవ్రవాద శైలితో, సామాజిక అంశాల్లో ఎటువంటి సర్దుబాటు ధోరణి ప్రదర్శించకుండా ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారు అంబేద్కర్. సమాజంలోని అసమానతలు, మతాల్లో ఇమిడి ఉన్న అణచివేత ధోరణులు, సాంప్రదాయ వారసత్వాలు, మెజారిటీ సమాజం రుద్దిన విలువలను గమనించారు. అంబేద్కర్ రాజ్యాంగసభలో,రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన కమిటీకి అధ్యక్షత వహించి,ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో కొంతకాలం ఉన్నప్పటికీ, భారత రాజకీయాల్లో కాంగ్రెసేతర, కాంగ్రెస్ వ్యతిరేక భావధారకు ఆయన్నే మనం



ఆద్యుడిగా పరిగణించాలి.కానీ వాటికి భిన్నంగా హిందూ మితవాదం బాగా పైచేయి సాధించి,మెజారిటీ మతమౌఢ్యం, సామాజిక అభివృద్ధి నిరోధకత్వాలు సాగిస్తున్న రాజకీయ,సిద్ధాంత ఎదురుదాడి ప్రస్తుత దేశపరిస్థితికి అద్దం పడుతున్నాయి. అంబేద్కర్ వారసత్వాన్ని సొంతం చేసుకోవడానికి హిందూత్వవాదులు చరిత్రసారాన్ని వక్రీకరించి మరీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో కులవ్యవస్థపైనా,చాతుర్వర్ణ, సనాతన ధర్మాల పైనా ప్రతిఒక్కరూ పోరాడాలి. అంటరానితనాన్ని మార్పు లేకుండా యధాతథంగా నిలిపి ఉంచే సామాజిక దొంతరలపైనా హిందూ ధర్మశాస్త్రాల ఆధిపత్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై నేడు ఉద్యమించాలి. ప్లాటో రిపబ్లిక్ ఏ కారణం వల్ల వైఫల్యాన్ని ఎదుర్కొందో,సరిగ్గా అదే కారణం మూలంగానే చాతుర్వర్ణ వ్యవస్థ కూడా తప్పని సామాజిక తిరుగుబాటుదారుడైన,ఈ పీడిత వర్గ మేధావి హెచ్చరించారు.

ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్గాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహాయులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.అందువల్లనే హిందూత్వ వాదులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కూటమికి చెందిన కొన్ని శక్తులు నేడు ఆయనను నిర్లక్ష్యం చేయలేని స్థితిలో ఉన్నాయి. సామాజిక పురోగతిని నిరోధించటానికి పూనుకున్న వారిని వ్యతిరేకిస్తూ, సామాజిక ఛాందసవాదం, అవకాశవాద రాజకీయాలపై యుద్ధాలు సాగిస్తూ 1940 దశకం చివరిలో, 1950 దశకం తొలిలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలకు నాయకత్వం వహించారు.కానీ ఛాందసవాద శక్తులు ఆయన ప్రయత్నానికి వెన్నుపోటు పొడిచాయి.

వారసత్వం, వంశపారంపర్య పాలననూ,ఏక పార్టీ వ్యవస్థను ఆయన ద్వేషించారు.ఒకే పార్టీ ప్రజామోదమైన ప్రభుత్వాన్ని నడపటం అంటే,నిరంకుశత్వం తెరవెనుక నుండి పాలన సాగించే ఒక రూపంగా ప్రజాస్వామ్యం తయారవ్వడాన్ని అనుమతించడమే అనేది అంబేద్కర్ ప్రముఖ సూత్రీకరణల్లో ఒకటి.నిరంకుశత్వం ఎన్నికయినదయినప్పటికీ, అది

ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్గాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహాయులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.

నిరంకుశత్వం కాకమానదు. నిరంకుశత్వం కూలదోయబడే అవకాశం ఉండటం,దాన్ని తోక ముడిచేటట్లు చేయగల అవకాశం ఉండటం,దాని ప్రత్యర్థి పార్టీ దాని స్థానంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉండటమే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిజమైన గ్యారంటీ అని అంబేద్కర్ హెచ్చరించారు. ఏకపార్టీ పాలన ప్రాతిపదికన గానీ,లేదా నిద్రపోయే హక్కులని నిద్రపోనీ అనే సామాజికతత్వ ప్రాతిపదికతో ఉండే రాజకీయ సుస్థిరత గానీ అంబేద్కర్‌కు గిట్టని విషయాలు. అంబేద్కర్ దూరదృష్టితో వెలిబుచ్చిన రాజకీయ భావాల్లో రెండు నేటి కాలానికి కూడా వర్తిస్తాయి.వాటిలో మొదటిది రాజకీయ స్వేచ్ఛలను ఒక గొప్ప వ్యక్తి పాదాల కింద ఉండనివ్వకండని,రెండోది రాజకీయాలలో భక్తి లేదా వీరాధన ఉంటే అది అధోపతనానికి దారి అని చెప్పారు.అందుకే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్ది,వైరుధ్యాలను పరిష్కరించాలని లేకపోతే అవి ప్రజాస్వామ్య పునాదుల్ని నాశనం చేస్తాయని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారు.కాబట్టి నేడు ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించేందుకు పోరాడటమే ఆయనకు నేడు మనమిచ్చే నిజమైన నివాళి.

(ఏప్రిల్ 14 డాక్టర్ అంబేద్కర్ జయంతి) ■

21లోపు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోండి

ముంపు గ్రామాల ప్రజలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచన




నవతెలంగాణ - సిరిసిల్ల :
మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్ కింద ముంపునకు గురైన గుర్రంవాణిపల్లి, చీర్లవంచ, చింతలఠాణా, కొదురుపాక, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి, అనుపురం, కొడిముంజ, వరదవెల్లి, శాభాష్ పల్లి గ్రామాల ప్రజలు ఈ నెల 21వ తేదీ లోగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. అనంతగిరి, మిడ్ మానేరు రిజర్వాయర్ ప్రాజెక్టుల పరిధిలోని ముంపు గ్రామాలకు చెందిన ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల ముంపు గ్రామాల ప్రజలు మీసేవ కేంద్రంలో ధ్రువీకరణ పత్రాలు జతచేస్తూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పల్లెలకు పైసల పరేషాన్..!

పైసలు లేక పల్లెలన్నీ పరేషాన్ అవుతున్నాయి. ప్రతి చిన్న పనికి డబ్బులు అవసరం అవుతుండటంతో చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. కనీసం ట్రాక్టర్లో డీజిల్ పోయించేందుకు కూడా డబ్బుల్లేక చెత్త సేకరణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సుమారు ఏడాది కాలంగా నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులకు అవరోధం ఏర్పడుతోంది. గత్యంతరం లేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు పెట్టి ఆయా పనులు చేయించాల్సి వస్తోంది. వీరికి కూడా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా చితికిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాదికాలంగా పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోవడం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం సైతం వివిధ పనుల నిమిత్తం అందించాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీలు సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి.

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

- నిధులు రాక పారిశుధ్య పనులకూ ఆటంకాలు
- పాలకవర్గాలు లేక 15వ ఆర్థిక సంఘం నిధులు దూరం
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు రాక ఇబ్బందులు
- ఆర్థికభారం భరించలేక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు
- పల్లెల్లో రోజువారీ పనులకు ఆటంకాలు



పల్లెలే దేశానికి పట్టుకొమ్మలంటారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. కానీ ప్రస్తుతం పల్లెలన్ని తీవ్ర నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పంచాయతీలకు జనాభాను బట్టి నిధులు కేటాయిస్తుంటాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు వస్తుంటాయి. జనాభాను బట్టి రూ.80వేల నుంచి రూ. లక్ష వరకు ఈ నిధులు ఖాతాల్లో జమ అవుతుంటాయి. కానీ 2024 ఫిబ్రవరి 1వ తేదీతోనే పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిపోవడంతో అప్పటి నుంచి గ్రామాల్లో ఆయా పనులకు తీర్మాణాలు చేయడం నిలిచిపోయింది. దీంతో గత ఏడాది కాలంగా నిధులు రావడం లేదు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం సైతం జనాభా ప్రకారం ఒక్కో పంచాయతీకి సుమారు రూ.40వేల వరకు నిధులు ఇచ్చేది. కానీ తీర్మాణాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం.. ఖజానాలో డబ్బులు లేకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం నిధులు విడుదల చేయడం లేదు. కేవలం పంచాయతీ కార్మికుల వేతనాలకు సరిపడా డబ్బులు మాత్రమే ఇస్తుండటంతో మిగితా పనులు చేపట్టలేని పరిస్థితి కనిపిస్తోంది.

పారిశుద్ధ్య పనులకు ఆటంకం..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు నిధులు రాకపోవడంతో పారిశుధ్య పనులకు సైతం ఆటంకం ఏర్పడుతోంది. ట్రాక్టర్లలలో డీజిల్ పోయించలేకపోవడం.. వాటికి మరమ్మతులు చేయించలేకపోవడంతో పాటు నర్సరీలు పెంచడం, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ప్రకృతి వనాల నిర్వహణ తదితర పనులకు అవరోధం ఏర్పడుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి వీటిని నిర్వహిస్తున్నారు వారికి వచ్చే నెల జీతం రూ.30వేలల్లో పంచాయతీ ఖర్చులకే సుమారు రూ.16వేల వరకు వెచ్చిస్తున్నట్లు చెబుతున్నారు. చేసిన ఖర్చులకు సంబంధించి బిల్లులు గత ఏడాది కాలంగా పెండింగ్లో ఉండటంతో ఆర్థికభారంతో అవస్థలు పడుతున్నారు. ఒక్కో పంచాయతీ కార్యదర్శికి రూ. 2లక్షల నుంచి రూ. 3లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉందని తెలుస్తోంది.

చిన్న జీపీలకు మరింత సమస్య..!

ప్రభుత్వం ఆయా పంచాయతీల జనాభాను బట్టి నిధులు కేటాయిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా మరో ఐదు నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 100 కు పైగా చిన్న పంచాయతీలే ఉన్నాయి. సుమారు వెయ్యి లోపు జనాభా కలిగిన గ్రామాలకు ఏడాదికి రూ. లక్ష వరకు నిధులు రాగా అంతకంటే అధికంగా జనాభా కలిగిన పంచాయతీకి రూ. లక్షకు పైగా నిధులు వస్తుంటాయి. ముఖ్యంగా చాలా గ్రామాలు 500 జనాభా కంటే తక్కువగా ఉన్నాయి. ఇలాంటి వాటికి మరింత తక్కువ నిధులు వస్తుంటాయి. దీంతో అన్ని పంచాయతీల్లో ఒకేరకమైన పనులు చేపట్టాల్సి ఉండటం కారణంగా ఈ చిన్న పంచాయతీల్లో వచ్చిన అరకొర నిధులతో పనులు చేపట్టడం సమస్యగా మారుతోంది. దీంతో పల్లెలు పారిశుధ్య లోపంతో పాటు రోజువారీగా నిర్వహించాల్సిన అభివృద్ధి పనులకు దూరమయ్యాయి.

నిధులు విడుదల కాగానే అందజేస్తాం



నిధుల కొరత ఒక రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అలాగే ఉంది. ఆయా గ్రామపంచాయతీలో ఉన్న నిధులతో పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు, పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొంత నిధులనుంచి కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాలు అందిస్తున్నాం. పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. పారిపధ్య పనులకు మాత్రం ప్రస్తుతం ఉన్న నిధులను వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి నిధులు రాగానే.. పంచాయతీలకు కేటాయిస్తాం.

- మహమ్మద్ షరీఫుద్దీన్
పంచాయత్ అధికారి, రాజన్న సిరిసిల్ల

ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు

- మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్
- ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారం



నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌ను సన్మానిస్తున్న మంత్రులు, ప్రభుత్వ విప్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జర్నలిస్టులు సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్నారని కొనియాడారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌ను సత్కరించి, పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, నాగుల సత్యనారాయణ గౌడ్, వెలుమల స్వరూప, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేందర్, ఉపాధ్యక్షుడు బొడ్డు పరశురాములు, కోశాధికారి వంకాయల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి కంకణాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌కు గ్రామస్తుల ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న దుమాల గ్రాముస్తులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :
గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ నీరంక లతకు క్యాన్సర్‌తో చికిత్స కోసం, హాస్పిటల్ ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతుండగా దుమాల గ్రామస్తులు దాతల సహకారంతో సేకరించిన రూ.56,300 శుక్రవారం నీరంక లతకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలోని ఆశా వర్కర్ క్యాన్సర్ వ్యాధితో ఇబ్బందులు పడుతుందన్నారు. సంవత్సర కాలం నుంచి చికిత్సలకు లక్షల రూపాయాలు అప్పులు అవ్వడంతోపాటు ఇల్లు గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లత పరిస్థితి బాగా లేకపోవడంతో ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించామన్నారు. ఈ కుటుంబానికి ఇంకా దాతల ద్వారా ఆర్థిక సహాయం అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రేండ్ల హనుమంతు, మాజీ ఎంపిటిసి బాలకిషన్, మాజీ ఎంపిటిసి కొలనూరి శంకర్, గ్రామ కార్యదర్శి మహేందర్, ఉల్లి బాలయ్య, అందే చంద్రయ్య, రామిండ్ల ప్రసాద్, సోమారపు శరవిందు, కర్రోల్ల ఆంజనేయులు, రామిండ్ల సూర్యం, సిరిపురం రాజిరెడ్డి, చెట్క్యారి రాజు, మొగుళ్ళ గోపాల్, పాతపెల్లి మనోజ్, అందే బాబు, మల్యాల రాములు, రామిండ్ల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఆర్థికంగా సహాయం చేసిన దాతలందరికీ నీరంక లత, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రవాణాశాఖకు రూ.37 కోట్ల ఆదాయం

- డీటీవో లక్ష్మణ్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :
రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖకు 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ. 37,41,50,000 ఆదాయం వచ్చిందని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం తంగళ్లపల్లి సారాంపెల్లి టెక్స్‌టైల్స్ పార్క్‌లోని రవాణా శాఖ స్థలంలో వాహన తనిఖీలు, డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల పన్ను ద్వారా రూ.6,78,64,000, లైఫ్ టాక్స్ ద్వారా రూ. 22,57,55,000, సర్వీస్ ఛార్జ్ ఫీజులు రూ. 1,40,79,000, గ్రీన్ టాక్స్ రూ. 53,05,000, ఇతర పన్నుల ద్వారా రూ. 4,68,15,000, డిటెక్షన్ ద్వారా రూ. 1,43,32,000 ఆదాయం వచ్చిందని తెలిపారు. జరిమానాల ద్వారా రూ. 1,84,15,305 ఆదాయం సమకూరిందన్నారు. వాహన తనిఖీలు, డ్రైవింగ్ టెస్టులు సారంపల్లిలో జరుగుతాయని, కార్యాలయం సిరిసిల్లలోనే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్, సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి రజనీదేవి, జిల్లా రవాణా శాఖ సభ్యుడు సంగీతం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న కాలువ మరమ్మత్తు పనులు

కుడి కాలువ ద్వారా నీటి విడుదలకు ఏర్పాట్లు



నవతెలంగాణ - కొనరావుపేట :
మండలంలోని మాల్కపేట కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9లో మల్కపేట నుండి మారుపాక గ్రామం వరకు గల మల్కాపేట రిజర్వాయర్ కుడి కాలువ మరమ్మత్తు పనులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేగంగా జరుగుతున్నాయి. నీటి కరువును దృష్టిలో ఉంచుకొని సాగు, తాగునీటికి ఇబ్బందులు రాకుండా కుడి కాలువలోకి నీటిని వదలడానికి అడ్డంకులు తొలగిస్తున్నారు. కాలువపై ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగిస్తున్నారు. మట్టి తీయని చోట మట్టి తీస్తున్నారు. బ్రిడ్జిలు కట్టాల్సిన చోట పైపులతో నీటిని పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం రామన్నపేట, సుద్దాల మధ్య బ్రిడ్జిల కింద మట్టి తొలగించి పైపులు వేశారు. నాగారం, పల్లిమక్త గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై పైపులతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే కుడి కాలువకు నీటి విడుదల చేస్తామని తెలిపారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం



నవతెలంగాణ - ముస్తాబాద్ :
పోతుగల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పంచాహ్నిక వార్షికోత్సవంలో భాగంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ధ్వజారోహణం, అభిషేకాలు, హెూమాలు శాస్త్రీయంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ మలహర్ రావు మాట్లాడుతూ దేవాలయ ప్రాముఖ్యతను వివరించారు. వేద పండితులు భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధునిక యుగవైతాళికుడు జ్యోతిబాపూలే

- మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు
- ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



సిరిసిల్ల: పూలమాలలు వేసిన మంత్రులు

నవతెలంగాణ - సిరిసిల్ల : ఆధునిక యుగ వైతాళికుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిబా పూలే అని మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు అన్నారు. 198వ జయంతి సందర్భంగా సిరిసిల్లలోని గాంధీ చౌక్‌లో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అనాడు సామాజిక న్యాయం కోసం బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు పూలే చూపించిన మార్గదర్శకత్వంలో వారిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ప్లీనరీలో రాహుల్ గాంధీ తెలంగాణ దేశానికి దిక్సూచిగా ఉందని అన్నారని, కుల గణన చేసి బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సహచర మంత్రులు కలిసి ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లు పెంచడం జరిగిందని తెలిపారు. సిరిసిల్లలో జ్యోతిరావు పూలే విగ్రహం లేకపోవడం బాధాకరమని, వచ్చే పూలే జయంతి నాటికి కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని, వచ్చే ఏప్రిల్ 11, 2026న విగ్రహానికి దండ వేసుకునే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోయే విధంగా 'జిత్నే ఆబాది ఉత్నె ఇసెదరీ' అని అందరికీ న్యాయం జరగాలని, వారి ఆదర్శం రాబోయే కాలంలో తెలంగాణలో సామాజిక విప్లవం సృష్టిస్తుందని అన్నారు.

కలెక్టర్ ఘన నివాళి



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీపీఆర్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్: ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, నాయకులు గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య, ఆకునూరి బాలరాజు, బొజ్జ కనకయ్య, కీసర శ్రీనివాస్, చొప్పరి రామచంద్రం, జిల్లా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూశం రమేష్




సిరిసిల్ల టౌన్:నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అన్నారు. శుక్రవారం బీవై నగర్‌లోని అమృతలాల్ శుక్ల కార్మిక భవన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, ఎలిగేటి రాజశేఖర్, సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమల్లు, నాయకులు నక్క దేవదాస్, బేజిగం సురేష్, కోడం శేఖర్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



చందుర్తి లో.. పూలమాల వేస్తున్న ఆది శ్రీనివాస్..

నవతెలంగాణ - చందుర్తి : మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవితాలు తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలని నేటి యువతకు సూచించారు. మహనీయుల బాటలో ముందుండి సాగాలని, వారి త్యాగాలను మరిచిపోకుండా సామాజిక సేవలో ముందుండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందజేస్తోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టే ప్రభాకర్, చింతపంటి రామస్వామి, బొజ్జ మల్లేశం, మోతె రాములు, దారం చంద్రం, నారాయణ పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే పూలే ఆశయం : కెకె



ముస్తాబాద్‌లో_ కేకే నివాళి

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నామాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకే మాట్లాడుతూ కుల, లింగ వివక్ష లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థికాభివృద్ధి సాధ్యమని అన్నారు. నేటి యువత పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...



నవతెలంగాణ - రుద్రంగి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రుద్రంగి మండల ప్రెస్ క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఈసీ సభ్యులు, రుద్రంగి మండల ఇంచార్జ్ కట్కూరి శంకర్ మాట్లాడుతూ పూలే ఆనాటి సమాజంలోని అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళాభ్యుదయానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోసు తిరుపతి, ఎనగందుల సతీష్, తర్రె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని కొలనూర్ మార్గదర్శి పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితమంతా బడుగు బలహీనవర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్య నేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. స్త్రీలకు స్వేచ్ఛ లేని రోజుల్లో, వారు అభివృద్ధి చెందాలంటే చదువు ముఖ్యమని గ్రహించి తన సతీమణి సావిత్రిబాయి ద్వారా బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించి వారిలో కొత్త ఆశలు నింపారన్నారు. కులవివక్ష, అంటరానితనం ఉన్న రోజుల్లో అందరూ సమానంగా ఉండాలని ఆయన కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో_

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మాజీ జెడ్పీటీసీ కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుల్లపల్లి నర్సింహారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బర్, సీత్యా నాయక్, దేవరాజు, ప్రమోద్, నాగరాజు, శ్రీకాంత్, రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్పుల ఎల్లయ్య, నర్సయ్య, ఖానాపురం లక్ష్మణ్, కనకరాజు, మారుతీ, దేవయ్య, తిరుపతి, బాబు, రాజశేఖర్, దేవరాజు నివాళులు అర్పించారు. అల్మాస్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హనుమాండ్లు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రాజు, సౌజన్య, నదియా, లాస్యలు విద్యార్థులతో కలిసి జయంతి వేడుకలు జరిపి ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలు, బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం చేసిన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా కాని కోడిగుడ్లు

చిన్నారులకు, గర్భిణులకు అందని పౌష్టికాహారం



నవతెలంగాణ - ముస్తాబాద్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్‌వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశించినా, గత పది రోజులుగా కోడిగుడ్ల సరఫరా లేకపోవడంతో వారికి పౌష్టికాహారం అందడం లేదు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని 52అంగన్వాడి కేంద్రాల్లో చాలా వరకు ఈ పరిస్థితి నెలకొంది. గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ కాంట్రాక్టు ముగియడంతో సరఫరా నిలిచిపోయిందని టీచర్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి త్వరగా గుడ్ల సరఫరా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



నవతెలంగాణ - రుద్రంగి :
రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని, సన్నవడ్లకు బోనస్, గిట్టుబాటు ధర అందిస్తోందని ఆయన అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసిందని తెలిపారు. రైతులు దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిడి రవీందర్, మానాల ప్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, ఎంపీడీవో నటరాజ్, ఏవో ప్రియదర్శిని, ఐకెపి ఎపిఎం రాజు, కార్యదర్శి బాబు, నాయకులు జక్కు మోహన్, అధికారులు పాల్గొన్నారు.

రుద్రంగి యువకుడికి ఎంబీబీఎస్ పట్టా



నవతెలంగాణ - రుద్రంగి : గాంధీ మెడికల్ కాలేజీ హైదరాబాదులో వైద్య విద్య పూర్తి చేసిన రుద్రంగి గ్రామ యువకుడు సాహిత్‌కు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నంద కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర ఎంబీబీఎస్ పట్టాను అందజేశారు. గడప సాహిత్ రుద్రంగిలోనే చదివి మొదటి ప్రయత్నంలోనే మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. భవిష్యత్తులో గ్రామీణ ప్రజలకు సేవలందించాలని వైస్ ఛాన్సలర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు రఘుపతి రావు, జ్యోతి, కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు. గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు సాహిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని డిమాండ్



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జామా మసీదులో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జహంగీర్ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వాక్ఫ్‌కు సంబంధించిన భూములు ముస్లిం పెద్దలు కోటీశ్వరులు దానాలుగా ఇచ్చిన భూములు అని అన్నారు. ఇట్టి భూములు దాన, ధర్మాలుగా వచ్చిన భూములని, ట్రస్టుల ద్వారా, సొంతంగా కొనుగోలు చేసిన భూములని అన్నారు. వాక్ఫ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్, కోశాధికారి లారీ అహ్మద్, ఉపాధ్యక్షులు డీలర్ బాబా, సలహాదారులు డాక్టర్ అహ్మద్, బషీర్, మగ్గుబుల్, హోటల్ రఫీక్, హిమామ్, జాఫర్ షరీఫ్, ఖాదర్, చాంద్ పాషా, ముజఫర్, మజీద్, వెల్డింగ్ రఫీక్, ఇర్ఫాన్, రిజ్వాన్, ఆసిఫ్, ఇస్మాయి ల్, షాహెద్, అంజద్, తాజ్, ఇమామ్, తబ్రేజ్, జీశాన్, సోహె ల్, జహంగీర్, ఫౌజాన్‌తోపాటు 200మంది పాల్గొన్నారు.

చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ- మల్యాల



కొండగట్టులో మూడు రోజుల పాటు జరుగుతున్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. కొండగట్టు ఆలయానికి చేరుకుని, అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లను పరిశీలించి, భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్నానాల కోసం ఏర్పాటు చేసిన కోనేరును కూడా పరిశీలించి, అది ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని, భక్తులకు మంచినీటి సరఫరా సక్రమంగా అందించాలని సూచించారు. వారి వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్ పి రఘు చందర్, కొండగట్టు ఆలయ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాలు, పోషకాహారంపై అవగాహన



నవతెలంగాణ- మల్యాల

పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని తక్కల్లపెల్లి గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత, అనుబంధ పోషకాహారం ఆవశ్యకతపై తల్లులు, తండ్రులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, మమత మరియు బాబాయి స్కూల్ టీచర్లు క్రియాశీలక పాత్ర పోషించారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన ప్రత్యేక పోషకాహారం గురించి వివరించారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని డబ్బా గ్రామంలో ముదిరాజ్ మత్స్య కార్మిక శాఖ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ముదిరాజ్ మత్స్య కార్మిక చైర్మన్ సల్వాల రాజేశ్వర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆయన జయంతిని గుర్తు చేస్తూ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికమిటీ చైర్మన్ జాన శంకర్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు పందెన నర్సయ్య, గరిగే అశోక్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడ్ కార్యక్రమం

నవతెలంగాణ- జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎంలు మాదేశి శిరీష, హేమలత, గ్రామ కార్యదర్శి తొగిటి వేణు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్ వాడీ టీచర్లు అరుణ, జయమాల, మమత, శాంత, స్రవంతి, పాల్గొన్నారు.

కొండగట్టులో భక్తులకు ఉచిత సేవలు



నవతెలంగాణ- జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. జగిత్యాల పట్టణానికి చెందిన మూసిపట్ల దేవేందర్ కుటుంబ సభ్యులు, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కాలినడకన వచ్చే భక్తులకు ఉచితంగా తాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

అనిశా వలలో ట్రెజరీ ఉద్యోగి

నవతెలంగాణ- జగిత్యాలటౌన్



జగిత్యాల కలెక్టరేట్‌లోని ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రఘు అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు చిక్కాడు. ఓ ప్రభుత్వ ఉద్యోగికి రావాల్సిన ప్రయోజనాల విషయంలో డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు అనిశా అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన అనిశా అధికారులు సీనియర్ అసిస్టెంట్ రఘు రూ.7వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనిశా అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సన్నబియ్యం పంపిణీపై మంత్రుల ఆరా

నవతెలంగాణ - మెట్ పల్లి

ఉగాది నుండి రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న ప్రభుత్వం గ్రామస్థాయిలో సన్నబియ్యం పథకం పై ప్రజల నుండి వస్తున్న స్పందనపై శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా నాయకులకు ముఖ్య కార్యకర్తలకు జూమ్ మీటింగ్ నిర్వహించి సన్నబియ్యం పథకం వల్ల గ్రామస్థాయిలో ప్రజల స్పందనపై ఆరాతీశారు.పథకం ఉద్దేశ్యంను ప్రజలకు వివరించాలని జిల్లా నాయకులకు సూచించారు.

వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలి

అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత

నవతెలంగాణ-రాయికల్



పట్టణ పురపాలక సంఘం కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్, ప్రత్యేక అధికారిని బి.ఎస్.లత శుక్రవారం సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, ఎల్ఆర్ఎస్ ఫీజులు 5శాతం తగ్గింపుతో వసూళ్లపై సమీక్ష నిర్వహించి, వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో తహసీల్దార్ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, ఎంపీడీఓ బి.చిరంజీవి, మేనేజర్ బి.వెంకటి, పి.ఆర్ ఏఈ సి.వి ప్రసాద్, టిపిఓ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు, బాలల సంరక్షణలో అంగన్‌వాడీల కీలక పాత్ర

భీమారం సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాలే భాగ్యలక్ష్మి



నవతెలంగాణ- మేడిపల్లి

భీమారం సెక్టర్ పరిధిలోని 15 గ్రామాల్లో 29 అంగన్‌వాడీ కేంద్రాలు గర్భిణీలు, చిన్నారుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యం, మానసిక వికాసానికి తోడ్పాటు నందిస్తూ ఈ కేంద్రాలు విస్తృతమైన కార్యక్రమాలను అమలుచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భీమారం సెక్టర్ పరిధిలోని అంగన్ వాడీల పనితీరు, వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, చేపడుతున్న కార్యక్రమాలపై సూపర్‌వైజర్ బాలే భాగ్యలక్ష్మితో ప్రత్యేక ముఖాముఖి...

సెక్టర్ పరిధిలో 29 కేంద్రాలు, 732 మంది లబ్ధిదారులు...

భీమారం, దమ్మన్నపేట, కాచారం, కల్వకోట, కమ్మరిపేట, కట్లకుంట, మాచాపూర్, ఒడ్డి యాడ్, పసునూరు, రాగోజిపేట్, రంగాపూర్, వల్లంపల్లి, వెంకట్రావుపేట్, విలయతాబాద్, తొంబర్రావు పేట్ తదితర 15 గ్రామాల్లో మొత్తం 29 అంగన్‌వాడీ కేంద్రాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల్లో 27 మంది అంగన్‌వాడీ టీచర్లు, 21 మంది ఆయాలు నిరంతరం సేవలు అందిస్తున్నారు. సుమారు 732 మంది చిన్నారులకు ఈ కేంద్రాల ద్వారా పోషకాహారం, ప్రాథమిక విద్య అందుతోంది.

సిబ్బంది కొరత.. పెండింగ్‌లో నియామకాలు...

అంగన్‌వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్న ప్పటికీ, కొన్ని చోట్ల సిబ్బంది కొరత వేధిస్తోంది."తొంబర్రావుపేట, పసునూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే రాగోజిపేట, రంగాపూర్‌లలో ఒక్కో ఆయా పోస్టు, పసునూరు, వల్లంపల్లి, తొంబర్రావుపేట కేంద్రాల్లో రెండేసి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి" అని సూపర్‌వైజర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. సిబ్బంది కొరత కారణంగా ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగు తోందని ఆమె తెలిపారు.

బాలల పోషణకు అత్యంత ప్రాధాన్యం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. పిల్లలకు సన్న బియ్యంతో చేసిన భోజనం, తాజా కూరగాయలు, పాలు, రుచికరమైన స్నాక్స్, బలవర్థకమైన బాలామృతం వంటి పౌష్టికాహారం క్రమం తప్ప కుండా అందిస్తున్నారు. "పిల్లల సరైన ఎదుగుదల, వారి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం వంటి కీలకమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. అంగన్‌వాడీ సిబ్బంది ప్రతి నెల గృహ సందర్శనలు నిర్వహిస్తూ, పిల్లల ఎదుగుదల, వారిలో వస్తున్న మార్పులను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారు" అని సూపర్‌వైజర్ వివరించారు. తద్వారా ప్రతి బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిం చగలుగుతున్నామని ఆమె తెలిపారు.

'పోషణ పక్వాడ్" ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం..

తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, రక్తహీనతను నివారించే లక్ష్యంతో ఈ నెల 8 నుండి 22 వరకు "పోషణ పక్వాడ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ తెలిపారు. "ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించాలనే లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇది వెయ్యి రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ఒక భాగం" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 13 నుండి 19 సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ (ఐఎఫ్ఏ) మాత్రలు అందిస్తున్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వారికి వివరిస్తున్నారు.

అంతేకాకుండా, అంగన్‌వాడీ కేంద్రాలు తక్కువ బరువు (మ్యామ్), తీవ్రమైన తక్కువ బరువు (శ్యామ్ మామ్) ఉన్న పిల్లలను ప్రత్యేకంగా గుర్తిస్తాయి. వారికి ప్రత్యేక శ్రద్ధ, పోషకాహారం అందిస్తాయి. అవసరమైన సందర్భాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) వైద్య బృందం ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. మరింత ప్రత్యేక మైన వైద్య సహాయం అవసరమైన పిల్లలను జగిత్యాలలోని న్యూట్రిషియన్ రిహాబిలిటేషన్ కేంద్రానికి సిఫార్సు చేస్తామని సూపర్‌వైజర్ వివరించారు. తద్వారా ప్రతి బిడ్డకు సరైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

నవతెలంగాణ-జగిత్యాల

చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని నిరూపించిన మహనీయులు మహాత్మాజ్యోతిబాపూలే అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గతంలో వర్ణ, కుల వ్యవస్థల కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాలు తీవ్ర వివక్షకు గురయ్యేవారని, 1827లో మహిళలను సమానంగా చూడటం కూడా కష్టంగా ఉండే ఆ రోజుల్లో మహిళల అభ్యున్నతి కోసం పూలే ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సామాజిక సమానత్వం కోసం జ్యోతిబాపూలే అలుపెరగని పోరాటం చేశారని, ఆయన స్ఫూర్తిని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ.. ఒక్క రాత్రిలో మార్పు రానప్పటికీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థలో క్రమంగా స్పష్టమైన మార్పు కనిపిస్తోందని, మెరుగైన విద్యాబోధన అందిం చడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. సునీత కలెక్టరేట్ ఏఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో

భారతీయ సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు జి.తిరుపతి నాయక్, బచ్చల వినోద్, మహిపాల్ నాయక్ పాల్గొన్నారు.

కోరుట్ల: సంఘ సంస్కర్త, గొప్ప సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబాపూలేఆశయాలను సాధించడానికి నేటి యువత ఉద్యమించాలని బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, రాజు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిబాపూలేకు భారత రత్న పురస్కారం ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జగిత్యాలలోని పూలే పార్కులో జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, రాష్ట్ర నేత మానాల కిషన్, బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండ బేరి నరేష్, బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాళ్లు కస్తూరి శ్రీమంజరి పాల్గొన్నారు.

మెట్‌పల్లి : పట్టణంలోని ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో నాయకులు పూలే గ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ కాన్సిడెంట్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ క్యాన్సన్స్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రెటరీ తోకల రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా న్యాయ విభాగ అధ్యక్షులు వెలుగుల రాంబాబు, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య ,జక్కం బాబు, తోకల సత్యనారాయణ, మారంపల్లి శ్రీనివాస్ ,పెద్దగుండ పోచయ్య, మారంపల్లి సాయన్న చేగొండ శ్రీనివాస్ , జయరాజు, కష్ణంరాజు ముదిరాజ్ పట్టణ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల : మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల : పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు



జగిత్యాల టౌన్: పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీసీ నాయకులు



మెట్‌పల్లి పట్టణంలో..



కోరుట్ల పట్టణంలో..

కొండగట్టులో చిన్న జయంతికి పోటెత్తిన భక్తజనం



నవతెలంగాణ-మల్యాల

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లా నలుమూలల నుండి దీక్షా స్వాములు పెద్ద సంఖ్యలో కొండ వైపు తరలివస్తున్నారు. ఆదివారం వరకు జరగనున్న ఈ జయంతి ఉత్సవాల కోసం జిల్లా కలెక్టర్ ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా కొండపై పారిశుధ్యంపై దృష్టి జగిత్యాల డీపీఓ మదన్మోహన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా పరిశీలకులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆలయ అధికారులు కాలినడకన వచ్చే భక్తుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయగా, వివిధ సేవా సంస్థలు అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నాయి. పలువురు దాతలు కూడా ఈ కార్యక్రమాలకు ముందుకు వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు కొండపై నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా కొండ నలువైపులా జరుగుతున్న ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్వయంగా కొండపై జరుగుతున్న ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలి స్తున్నారు.

ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు



ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించిన మేధావుల చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుదూదిగం గంగాధర్, ఎంపీటీసీల మాజీ ఫోరం అధ్యక్షుడు పోనకంటి వెంకట్, మాజీ ఎంపీటీసీ జెలేస్ పాల్గొన్నారు.

ఇస్రో యువ శాస్త్రవేత్త కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థిని అశ్విని ఎంపిక



నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థిని కొలకాని అశ్విని, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్టాత్మక 'యువ విజ్ఞాని కార్యక్రమం' (యువిక - 2025) యంగ్ సైంటిస్ట్ శిక్షణకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) కె. రాము శుక్రవారం ప్రకటించి, అశ్వినిని అభినందించారు. జగిత్యాల జిల్లా నుండి మొదటిసారిగా యువిక కార్యక్రమానికి ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని అశ్వినిని డీఈవో కె. రాము ప్రత్యేకంగా అభినందించారు. 2019 నుండి ఇస్రో ఈ యువిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. మొదటిసారిగా కొడిమ్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని అశ్విని ఈ కార్యక్రమానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణ మన్నారు. విద్యార్థిని అశ్వినిని ప్రోత్సహించేందుకు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం, శ్రద్ధ వైద్యశాల వారు నగదు బహుమతిని డీఈవో చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డీఎస్ఓ మచ్చ రాజశేఖర్, కొడిమ్యాల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. లావణ్య, సైన్స్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటరమణ, సత్యానందం, ఎంఈఓలు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, రాజ కిషన్, రామచంద్రం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ - మెట్ పల్లి

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన తెలిపారు. శుక్రవారం మదీన మస్జిద్ లో ప్రార్థనల అనంతరం నిరసన వ్యక్తం చేసారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14, 25, 26 ఆర్టికల్స్ లను నేరుగా ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం, ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని, ఈ బిల్లు ద్వారా మసీదులు, ఈద్గాలు, శ్మశాన వాటికలు, అశూర్ ఖానాలు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసారు.ఈ వక్ఫ్ సవరణ వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముఫ్తీ అబూ బకర్, యం.డి. ఖదీర్, యం.డి. రయిూస్, తమీజ్ బర్కత్ పుర యూత్ అధ్యక్షులు ఖాజా అజీమ్, ఉపాధ్యక్షులు సమీర్, సోహేల్, అష్వక్, సమీర్, ఆబిద్, ముజ్జు, అలీం, ఆసీఫ్, సుమేర్, ఫయాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి సెక్టార్‌లో 'పోషణ పక్వాడ్'

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి సెక్టార్ పరిధిలోని మన్నెగూడెం, పోరుమల్ల, మేడిపల్లి తదితర అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. మేడిపల్లి అంగన్‌వాడీ సూపర్వైజర్ షైనీ మాథ్యూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ భర్తలతో వంటలు చేయించడం, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లత, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

భీమారం సెక్టార్ పరిధిలోని భీమారం, పసునూర్, విలయతాబాద్ అంగన్వాడీ స్కూల్స్‌లో కిషోర బాలికలకు, గర్భిణులకు రక్తహీ నత, చిరు ధాన్యాలుపై అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.

సంగెం, నాగులపేటలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలోని సంగెం, నాగులపేట గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ, ప్రస్తుత సర్పంచ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సంగెం గ్రామ మాజీ సర్పంచ్‌లు గణేష్, నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమయ్య, నాయకులు చీటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్గొండలో బీఆర్ఎస్ జెండా గద్దె ఆవిష్కరణ

నవతెలంగాణ-జగిత్యాల

బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావసంతా సురేష్, బుగ్గారం మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- పంటల బీమా పథకం వర్తింపజేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్ : జిల్లాలో గురు, శుక్రవారాల్లో అకాల ఈదురు గాలులు, వడగండ్ల వానతో దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈదురు గాలులు, వడగండ్ల వాన అన్నదాతల జీవితాలను అతలాకుతలం చేసిందని ఆయన అన్నారు. చేతికి వచ్చే స్థితిలో ఉన్న మొక్కజొన్న, మామిడి, వరి పంటలు నేలకొరిగాయని, వడగండ్ల వర్షానికి వడ్లు, మామిడికాయలు రాలిపోయాయని తెలిపారు. గన్నేరువరం, ఇల్లందకుంట మండలాల్లో రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయంలో నష్టం వాటిల్లిందని అన్నారు. జిల్లాలో సుమారు 500ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలుస్తోందని చెప్పారు. క్షేత్రస్థాయిలో అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నకు ఎకరానికి రూ.60,000, వరికి రూ.70,000, మామిడికి రూ.80,000 నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. పంటల బీమా పథకం లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటల బీమా పథకాన్ని సర్వే నెంబర్ యూనిట్‌గా వర్తింపజేయాలని వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.

గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త పూలే

జయంతి వేడుకల్లో ఎమ్మెల్యేలు, కరంనగర్ కలెక్టర్, సీపీ

నవతెలంగాణ - కరీంనగర్

సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, బీసీ సంఘాల నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పూలే వంటి సంఘసంస్కర్తల కృషి వల్లే నేటి సమాజం చైతన్యవంతంగా ఉందన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టిందని తెలిపారు. పూలే విగ్రహం వద్ద చౌరస్తాను అభివృద్ధి చేస్తామని, ఇందుకు రూ.15 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. నగరంలోని ఇతర విగ్రహ కూడళ్లను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చదువే అభివృద్ధికి మార్గమని చెప్పిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని అన్నారు. మహిళా విద్యను ప్రోత్సహించారని, భర్త మరణించిన స్త్రీలకు ఆశ్రమాలు ఏర్పాటు చేశారని తెలిపారు. పూలే త్యాగాలు మరువలేనివని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పూలే ప్రజలను చైతన్యం చేయడంలో కీలక పాత్ర పోషించారని, సామాజిక న్యాయం కోసం పోరాడారని గుర్తు చేశారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల, మత భేదాలు రూపుమాపాలని పూలే కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పూలే రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.



కరీంనగర్ : జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ

తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో ఘన నివాళి

తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పురుషోత్తం సతీష్, పొత్తూరు దేవదాస్, సాధానందం, గిరిధర్ రావు, ఖాలీద్, ఆంజనేయులు, ఆడెపు రామ్ నారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

పోతిరెడ్డి పేటలో

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు. కుల వివక్ష, అంటరానితనంపై ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. అణగారిన వర్గాల ప్రజల గుండెల్లో ఆయన ఆశాజ్యోతిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొల్లేటి మల్లారెడ్డి, మంతెన సురేందర్, నందిపేట పరమేశ్వర్, దేవుని కిరణ్ కుమార్, సందుపట్ల రాజేందర్, చేన్నోజు భద్రయ్య, గుళ్ళ శ్రీనివాస్, వెన్నంపల్లి శ్రీనివాస్, పోచంపల్లి సమ్మయ్య, ఆకునూరు సుధాకర్, కాలేశ్వరం కార్తీక్, బాబు, ఏడ్ల కుమార్, గాజుల అశోక్, గాజుల సమ్మయ్య దేవునూరు చేన్నయ్య ఎలుకపల్లి మనీ, రఘునాథ్, శ్రీనివాస్, కల్కోట సుధీర్, చొప్పరి సమ్మయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ - శంకరపట్నం :

శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పూలే సంఘసంస్కర్తగా, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా, బాలికల విద్య, స్త్రీ హక్కులు, వితంతు పునర్వివాహానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం పరితపించిన సాంఘిక విప్లవకారుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథి, ఆర్ ఐ బాలకిషన్, ముదిరాజ్ మహాసభ నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జ్యోతిబాపూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

దళిత ఉద్ధరణ, మహిళల విముక్తి, సామాజిక విప్లవం పూలే దంపతుల జీవిత ఆశయాలని, జ్యోతిబాపూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం జిల్లాలో ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శుక్రవారం జ్యోతిబాపూలే 199వ వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ శూద్రుల విముక్తికి విద్య ఆయుధమని నమ్మి పూలే కష్టపడి చదువుకొని సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి ఉపాధ్యాయురాలిని చేశారని కొనియాడారు. దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజన, బలహీన వర్గాలు, మైనార్టీలతోపాటు మహిళలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కోసం కార్పొరేట్ సంస్థల దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా జిల్లాలో నేటి నుంచి 14 వరకు సభలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయాన్ని బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపితే నేటికీ అమలు చేయకపోవడం బీజేపీ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం సీపీఎం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడికందుల సత్యం, డి నరేష్ పటేల్, కాల్వ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘ సంస్కర్త, సమాజ హితసాధకుడిగా పేరుగాంచిన పూలే సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ, పూలే సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ సమాజ సంస్కరణల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి

నవతెలంగాణ - శంకరపట్నం : మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శంకరపట్నంలో విలేకరుల సమావేశంలో బీసీ ఆజాద్ రాష్ట్ర అధికార ప్రతినిధి అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ సతీసహగమనం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక జ్ఞానోదయుడు పూలేకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో మండల కేంద్రంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నవయుగ వైతాళికులు పూలే దంపతులు



నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంచార్జి హెచ్ఎం కవిత మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విద్యే మార్గమని నమ్మి పూలే విద్యా ఉద్యమాన్ని చేపట్టారని, బహుజనుల అభ్యున్నతికి పాటుపడిన నవయుగ వైతాళికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 25ఏళ్ల ప్రస్థానాన్ని స్మరించుకుంటూ..

- 27న ఎల్కతుర్తి మహాసభకు భారీగా జన సమీకరణ
- మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ ఈనెల 27న ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు సభా ఏర్పాట్లు, జన సమీకరణ వివరాలు వెల్లడించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ 25ఏండ్ల పార్టీ వైభవాన్ని స్మరించుకుంటూ ఈ సభ నిర్వహిస్తున్నామని, కేసీఆర్ ఇప్పటికే సూచనలు ఇచ్చారని తెలిపారు. ఎల్కతుర్తిలో సభ కోసం 1200ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారని, వారే చదును చేస్తున్నారని వివరించారు. ప్రజల మద్దతుతోనే పాలకులు అధికారంలోకి వస్తారని, గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ ప్రజల ఆదరణ తగ్గలేదని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. కేసీఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారని, మళ్లీ బీఆర్ఎస్‌ను ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎల్కతుర్తి సభకు లక్షలాది మంది వస్తారని, ఒక్క కరీంనగర్ జిల్లా నుంచే లక్షకుపైగా తరలివస్తారని తెలిపారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేశామని, మహారాష్ట్ర నుంచి కూడా బస్సులు తెప్పిస్తున్నామని చెప్పారు. వేలాది మంది కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేస్తారని, శనివారం కేటీఆర్ సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఇకపై పార్టీ కార్యక్రమాలు చింతకుంటలోని కార్యాలయంలో జరుగుతాయని వెల్లడించారు.

మానేరు రివర్ ఫ్రంట్‌కు నిధులు ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును నిలిపివేసిందని గంగుల కమలాకర్ విమర్శించారు. తమ హయాంలో రూ.750 కోట్లతో చేపట్టిన పనులను ఆపేశారని, కేబుల్ బ్రిడ్జికి లైట్లు కూడా వేయడంలేదన్నారు. అన్ని అనుమతులు ఉన్నా మంత్రులు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. మూసీని అభివృద్ధి చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, మానేరు రివర్ ఫ్రంట్ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకర శంకర్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, నగర పార్టీ అధ్యక్షులు చల్లారి శంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణ పాల్గొన్నారు.

శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రీ స్కూల్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ అరుణ మాట్లాడుతూ శుక్రవారం సభకు అందరూ రావాలని ఆరోగ్యంగా ఉండడానికి పోషకాహారం తీసుకోవాలని, 1000డేస్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ ప్రీస్కూల్ మేళ చింతకుంట, రాజీవ్ గృహకల్ప, శాంతినగర్, పద్మ నగర అంగ న్వాడీ కేంద్రం క్లస్టర్ పరిధిలోని పిల్లలు హాజరై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంకు ఐసిడి సూపర్వైజర్ ఎస్ అరుణ, డాక్టర్ నవ్య, హెచ్ఎస్ సులోచన, ప్రధానోపాధ్యాయులు గౌస్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సరిత, జమున, సునీత, కనకతార, ఇందిరా హాజరయ్యారు.

కంట్రీస్ కరెన్సీస్‌లో కరీంనగర్ చిన్నారికి లిప్సిక గోల్డెన్ స్టార్ అవార్డు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారి సంకేపల్లి లిప్సిక వివిధ దేశాల కరెన్సీలను అనర్గళంగా చెప్పి గోల్డెన్ స్టార్ రికార్డు సొంతం చేసుకుంది. కంట్రీస్ కరెన్సీ చెప్పిన అతి చిన్నారిగా గుర్తింపు పొందింది. స్థానిక చేంజ్ మెమరీ అకాడమీ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో లిప్సిక జీకే, రాష్ట్రాలు, రాజధానులు, ఇతర అంశాలపై ప్రతిభ చూపడంతో కంట్రీస్ కరెన్సీస్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని మెమరీ ట్రైనర్ డాక్టర్ వేణు కుమార్ తెలిపారు. ఐదేళ్ల వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచిన లిప్సిక గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డును సాధించడం గర్వకారణమని ఆయన అన్నారు. సాధన స్కూల్‌లో యూకేజీ చదువుతున్న లిప్సిక గతంలోనూ అనేక టాలెంట్ పోటీల్లో అవార్డులు, మెడల్స్ సాధించిందని తెలిపారు. తమ పాప అతి చిన్న వయసులో ఈ రికార్డు సాధించడం ఎంతో గర్వంగా ఉందని లిప్సిక తల్లిదండ్రులు శ్రావణి, విష్ణు హర్షం వ్యక్తం చేశారు. ట్రైనర్ డాక్టర్ వేణు కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో తమ పాప మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చేంజ్ మెమరీ అకాడమీ ద్వారా మెమరీ, జీకే, చేతిరాత, రూబిక్స్ క్యూబ్, చెస్, స్పీడ్ మాథ్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తూ విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దుతున్నామని డాక్టర్ వేణు కుమార్ తెలిపారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ తిరుపతి, అశోక్ స్మార్ట్, హరీష్ కుమార్, అఖిల్, సదానందం, బంధుమిత్రులు పాల్గొన్నారు. కరీంనగర్‌కు చెందిన చిన్నారి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తమకెంతో గర్వకారణమని వారు ఆనందం వ్యక్తం చేశారు.

చిరువ్యాపారుల పొట్ట కొడుతున్న రాజస్థాన్ హోల్‌సేల్ వ్యాపారులు

300మంది చిరు వ్యాపారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన

నవతెలంగాణ - కరీంనగర్ : రాజస్థాన్ నుండి కరీంనగర్‌కు వలస వచ్చిన హోల్‌సేల్ మొబైల్ సెంటర్ వ్యాపారులు స్థానికంగా ఉండే 300మంది రిటైల్ మొబైల్, టెక్నీషియన్ కుటుంబాల పొట్ట కొడుతున్నారని ఆరోపిస్తూ రిటైల్ మొబైల్ షాపులు బంద్ చేసి అన్నపూర్ణ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ రాజస్థాన్‌కు చెందిన 15మంది హోల్‌సేల్ వ్యాపారులు నకిలీ వస్తువులు తెచ్చి తక్కువ ధరలకు అమ్ముతూ హోల్‌సేల్‌తో పాటు రిటైల్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల 30ఏళ్లుగా రిటైల్ వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్ట చేత పట్టుకొని వచ్చిన వారికి కరీంనగర్ అండగా ఉంటుందని, కానీ ఇక్కడి ప్రజల పొట్ట కొడితే ఊరుకోబోమని సత్యం హెచ్చరించారు. హోల్‌సేల్ వ్యాపారులు తమ వ్యాపారం చేసుకుంటే అభ్యంతరం లేదని, కానీ రిటైల్ వ్యాపారుల పొట్ట కొడితే షాపుల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పోలీసులు, అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ ట్రేడ్ అధికారులు, పోలీస్ కమిషనర్, కలెక్టర్‌లకు వినతి పత్రాలు సమర్పిస్తామని, సమస్య పరిష్కారం కాకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సెల్యులర్, టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అస్మత్ అలీ, వాసాల శ్రీనివాస్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.



వీర్నపల్లి వాసి కృష్ణకు డబుల్ డాక్టరేట్ పట్టా

నవతెలంగాణ - వీర్నపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి గ్రామానికి చెందిన సామల రామకృష్ణ ఇంజనీరింగ్‌లో రెండు డాక్టరేట్ పట్టాలు సాధించారు. ఒక డాక్టరేట్ పట్టా జేఎన్‌టీయూ కాకినాడలో కంప్యూటర్ ఇంజనీరింగ్ సైన్స్‌లో పొందారు. శబ్ద తరంగాల అలజడిలో జరిగే వెయ్యో వంతు శబ్దాన్ని పసిగట్టే అల్గోరితమును రూపొందించారు. ఇది సిగ్నల్ ట్రాన్స్‌మిషన్లలో పెను మార్పులకు దారితీసింది. రెండవ పీహెచ్‌డీ పట్టా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో డాక్టర్ పెరుమాళ్ళ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్పూఫింగ్ మాఫియాపై పరిశోధన చేసి పొందారు. వ్యక్తిగత రహస్యాలు బహిర్గతం కాకుండా ఎలా అరికట్టాలి అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమైంది. ఉస్మానియా యూనివర్సిటీలో తను చేసిన పరిశోధనలను తన తల్లిదండ్రులకు అంకితం ఇచ్చాడు.



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న కృష్ణ

గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు

నవతెలంగాణ - శంకరపట్నం :



శంకరపట్నం మండలం కల్వలలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకాన్ని, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని టాస్క్‌ఫోర్స్ సి.ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

నవతెలంగాణ - శంకరపట్నం :



శంకరపట్నం మండలం ధర్మారం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సభ, పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రావణ్ కుమార్ హాజరై ఆరోగ్య మహిళా కార్యక్రమం, పరిశుభ్రత, సరైన హ్యాండ్ వాష్ పద్ధతుల గురించి వివరించారు. సూపర్వైజర్ అరుణ పిల్లల మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య గురించి తెలిపారు. అనంతరం ప్రీస్కూల్ మేళ నిర్వహించి పిల్లలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అనిల్, గ్రామ కార్యదర్శి ప్రతాప్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మహిళ..!?

నవతెలంగాణ - చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన ఓ మహిళ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మోసపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సనుగుల గ్రామానికి చెందిన జంగిలి మనోజ్ ఆరు నెలల కిందట బతుకుదెరువు కోసం దుబాయి వెళ్లాడు. ఈ నెల 9న గుర్తు తెలియని వ్యక్తులు మనోజ్ తల్లి లక్ష్మికి ఫోన్ చేసి మీ కొడుకు ఆరోగ్యం బాగాలేదని, ఆసుపత్రిలో ఉన్నాడని, తాము అతని స్నేహితులమని చెప్పి వెంటనే రూ.లక్ష పంపాలని కోరారు. లక్ష్మి తన దగ్గర అంత డబ్బు లేదని, ఐదు వేలు మాత్రమే ఉన్నాయని చెప్పగా వారు సరేనన్నారు. ఆమె ఐదు వేలు పంపిన వెంటనే ఆమె కొడుకు మనోజ్ ఫోన్ చేయగా తాను డ్యూటీలో ఉన్నానని చెప్పాడు. దీంతో లక్ష్మి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ - వీణవంక:

మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందిన పొడపత్రపు హరీష్ సగర (కొత్తపల్లి గ్రామం) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మార్చి 16, 2025న మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. 20 రోజులు చికిత్స పొందిన హరీష్, పరిస్థితి విషమించి శుక్రవారం జమ్మికుంటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో మృతి చెందాడు. మృతుడి భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో చేతిరాతపై శిక్షణ

నవతెలంగాణ - వీణవంక:

వీణవంక మండలం ఘన్ముక్ల పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్ టాక్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కాలిగ్రాఫర్, చేతివ్రాత నిపుణులు రాంపల్లి విజయభాస్కర్ విద్యార్థులకు మెరుగైన చేతిరాత నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగిన ఈ శిక్షణ తరగతులకు పాఠశాల విద్యార్థులందరూ హాజరయ్యారు. ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొయిజ్ బేగ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి చేతివ్రాతను అలవర్చుకోవాలని సూచించారు. మంచి చేతివ్రాత వల్ల పరీక్షల్లో మంచి మార్కులు రావడంతోపాటు మంచి వైఖరులు, క్రమశిక్షణ, భవిష్యత్తు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధేశ్వరీ, సప్న, బాలయ్య, అరుణకిరణ్, రవి, వెంకటేష్, సందీప్, సతీష్, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దామెరకొండ సంతోష్ పటేల్ నియామకం



నవతెలంగాణ - కరీంనగర్ : మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా కటరాంపూర్‌కు చెందిన దామెర కొండ సంతోష్ పటేల్‌ను శుక్రవారం మంకమ్మ తోటలోని మీకోసం కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ చేతుల మీదుగా నియమించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ ఈ నెల 13న నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో జరిగే మున్నూరుకాపు సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మున్నూరు కాపులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దామెర కొండ సంతోష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులందరినీ సంఘటిత పరిచి సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. మే నెలలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మున్నూరు కాపు గర్జనకు అధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆకుల రమేష్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వాసల హరీష్, యువజన జిల్లా కన్వీనర్ తోట కోటేష్, మంకమ్మ తోట సంఘం అధ్యక్షులు ముప్పిడి సునీల్, జిల్లా సమన్వయ కర్తలు బొల్లం లింగమూర్తి, ఆవుల శ్రీనివాస్, గంప వెంకన్న, ప్రశాంత్, మారుతి పటేల్, జల్లోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పెద్దపల్లి
శనివారం ఏప్రిల్ 12, 2025 www.navatelangana.com

సింగరేణి మనుగడకై 20న యువ కార్మిక సదస్సు



నవతెలంగాణ-గోదావరిఖని: భవిష్యత్తులో సింగరేణి మనుగడ కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో జరిగే సింగరేణి ఆర్జీ 1 ఏరియా యువ కార్మిక సదస్సులో యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ ఉపాధ్యక్షులు అగ్గి ... ఏరియాలోని జీడికె 11వ గనిలో వారు కార్మికులను కలిసి మాట్లాడారు.. సింగరేణిలో ఇంకో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు పూర్తి అయ్యే అవకాశం ఉందని, కొత్త గనులు రావడం లేదని, కొత్తగా సంస్థలో చేరిన వారి భవిష్యత్తు, ఉద్యోగ భద్రత కొనసాగడం ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని, యువ కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడ కొనసాగా లంటే కొత్త గనులు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ ఆర్జీ 1 బ్రాంచి ఉపా ధ్యక్షులు మాదన మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోగ సతీష్ బాబు, ఫిట్ కార్యదర్శి నాయిని శంకర్, నాయకులు గొడిశెల నరేష్, ఎవిఎస్ ప్రకాష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



గోదావరిఖనిలో...

నవతెలంగాణ-గోదావరిఖని: నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిఖని రాజేష్ థియేటర్ లీన్ చౌరస్తాలోని విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో...

సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సీపీఐ(ఎం) గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీ రాజేష్ థియేటర్ వద్ద పూలే విగ్రహానికి సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కార్యదర్శి యాకయ్య, గోదావరిఖని పట్టణ కమిటీ కార్యదర్శి మహేశ్వరి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం గంగానగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో రాజ్యాంగం పరిరక్షణ - సామాజిక న్యాయం కర్తవ్యం అనే అంశంపై సదస్సును నిర్వహించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం కాలనీ శాఖ కార్యదర్శి క్రాంతి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సాగర్, శివ కుమార్, కృష్ణ, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ నాయకులు కుమారస్వామి, సజన, స్వప్న, సరిత, ఓదెలు, సులోచన, ప్రమీల, రజిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతి రావు పూలే అని బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సొమారపు లావణ్య అన్నారు. రామగుండం బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మినారాయణ, స్టేట్ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ కాసిపేట శివాజీ, సీనియర్ నాయకులు మహేందర్ రామన్న, బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్, మాజీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చుక్కల రాములు, కమల్ గౌడ్, శ్రావణ్, మేడి రాజు తదితరులున్నారు.

నవతెలంగాణ-గోదావరిఖని: సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతి రావు పూలే అని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 ఓసిపి 5లో విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ దేశంలో కులం, మతం అంతం కావాలని, ఆ రోజుల్లోనే అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన వ్యక్తి అని, ఆడపిల్లలను చదువుకు దూరంగా పెట్టిన రోజులలో ఆతని భార్యతో విద్యాభ్యాసం నేర్పించిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, జిల్లా గజేంద్ర, ఈద వెంకటేశ్వర్లు, నంది నారాయణ, బూరుగుల రాములు, వంగల శివరాం రెడ్డి, జి.దుర్గాప్రసాద్, బి.ప్రవీణ్ కుమార్, తదితరులున్నారు.

నవతెలంగాణ-ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తండ్రితో పాటు వ్యవసాయం చేస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. హిందూ సమాజంలో అగ్రకులాల వారికి బానిసలుగా బతుకుతున్న అణగారిన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్, నాయకులు కమ్మంపల్లి దేవేందర్, నేరేడు కొమ్ము సత్యనారాయణ, ఐరగురాల సరిత్, అంబీగాల మల్లయ్య, ఐరగురాల స్వామి, కొండ్ర నర్సయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దపల్లి

చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కమాన్ పూర్

భారతదేశ తొలి సామాజిక విప్లవకారుడు, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, మహాత్మ జ్యోతిరావు పూలే అని మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ కొనియాడారు. మండల కేంద్రంలో పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ శంకర్ కొండా వెంకటేష్ బొమ్మగాని అనిల్ ఆకెనాపెల్లి సుధాకర్ పోల్సాని రాజుకుమార్ కమ్మటి సాయి గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూలపల్లి

మండలంలోని బాలరాజుపల్లి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పద్మశాలి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అణగారిన పేద ప్రజల కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్ , మాజీ ఎంపిటిసి దండె వెంకటేష్, మొగ్గురం రమేష్, , అమర గాని ప్రదీప్, బాలరాజుపల్లి మాజీ ఉప సర్పంచ్ ఆడువాల తిరుపతి, మాజీ సర్పంచ్ రాజయ్య ,స్వామి ,అశోక్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూలపల్లి/ ధర్మారం

ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక ఉద్యమకారుడు,సంఘ సంస్కర్త, రచయిత, తత్వవేత్త, మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ అమర పెల్లి మల్లేశం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్,బొల్లి స్వామి, దేవి జనార్దన్, కాడె సూర్యనారాయణ, దేవి రాజలింగు, హజ్ర మాట్లాడుతూ, ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, దళిత బహుజన నాయకులు జాడి రాజన్న, గడ్డం లింగారెడ్డి, టి రాంబాబు,మేడ వేణి శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ఎలిగేడులో...

అత్యాచార యత్నం కేసులో నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-ఎలిగేడు

మండలంలోని రాములపల్లి గ్రామంలో ఐదేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన తిట్ల నవదీప్(22) అనే యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు గురువారం మధ్యాహ్నం సమయంలో అత్యాచార యత్నం చేశాడని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవదీప్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిందితున్ని అదుపులోకి తీసుకొని సుల్తానాబాద్ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై సనత్ కుమార్ చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలంలోని ముత్తారం, ఖమ్మంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ స్టేషన్ల మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, చెట్ల కొమ్మల తొలగించే కారణంగా 33 కెవి ఆదివ శ్రీరాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలో కూడా విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనారోగ్యంతో సింగిల్ విండో డైరెక్టర్ మృతి

నవతెలంగాణ-ముత్తారం:



ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అల్లం గోవర్ధన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గోవర్ధన్ భౌతిక కాయాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినీత్‌లు సందర్శించి నివాళి అర్పించారు.

భౌతిక కాయాన్ని సందర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడుకును రోకలి బండతో కొట్టి చంపిన తల్లి

నవతెలంగాణ-ముత్తారం:



మానవత్వానికి యత్నించిన కొడుకును తల్లి రోకలి బండతో కొట్టి చంపిన ఘటన ముత్తారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో మహేష్ నరేష్ (33)ను మృతి చెందాడు. మంథని సిఐ బి.రాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మహేష్ నరేష్ గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడని, ఈ క్రమంలో అతని భార్యతో దాడులయ్యాయని తెలిపారు. దీంతో మరింత మద్యానికి బానిసై, నిత్యం మద్యం సేవిస్తూ మద్యపు డబ్బుల కోసం తల్లిదండ్రులు మహేష్ లక్ష్మి రాజయ్యలను నానా బూతులు తిడుతూ కొడుతుండే వాడని తెలిపారు. గురువారం రాత్రి 11.30గంటల సమయంలో అదేగా మద్యం సేవించి ఇంట్లోకి వచ్చిన నరేష్ ఆయన తల్లి మహేష్ లక్ష్మి చేయి పట్టుకొని మానభంగం చేయడానికి యత్నించగా, దీంతో నరేష్ ఆమె నెట్టి వేసి, అక్కడే దగ్గరలో ఉన్న రోకలి బండతో నరేష్ తలపై, నుదుటపై, చాతిపై కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. దీంతో అతన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే నరేష్ చనిపోయినట్లు తెలిపారని, దీంతో నరేష్ తండ్రి మహేష్ రాజయ్య ఫిర్యాదు మేరకు లక్ష్మిపై హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని సిఐ తెలిపారు.

యువ వికాసం అమలుకు

అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవతెలంగాణ-పెద్దపల్లి

యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని, తెల్ల రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రంలో వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడిఓలు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ దరఖాస్తుల స్వీకరణ...

నవతెలంగాణ-ఎలిగేడు

ప్రభుత్వ కార్యాలయాలకు ఈనెల12 నుండి 14వ తేదీ వరకు అధికారిక సెలవులు ఉన్నప్పటికీ రాజీవ్ యువ వికాసానికి సంబంధించిన దరఖాస్తులు తీసుకోనున్నట్టు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10-30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత ఉద్యోగి అందుబాటులో ఉండి రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తీసుకుంటారని తెలిపారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-మైత్రీంక్షయిన్ కాలనీ



ఆర్జీ 3 ఓసి.1 ఆపరేషన్స్ స్టేట్ ఆఫీస్ నందు శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఐఎన్టీయూసీ నాయకులు ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గని ప్రాజెక్టు అధికారి జంగిటి రాజశేఖర్, గని మేనేజర్ రమేష్, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్,పిట్ కార్యదర్శి జి వెంకటస్వామి, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయభాస్కర్, పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-రామగిరి



మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. ... యాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో భాగంగా ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్.టి లైజన్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ శిబిరం

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం, అనుబంధ సంఘాలు మహిళా సంఘం, పోపా సంఘం, యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి మహిళలకు వేసవి కాల ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9989143421, 9247410478 సంప్రదించాలని సూచించారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్...

నవతెలంగాణ-జూలపల్లి /ధర్మారం

ధర్మారం మండలపరిధిలోని రౌడీ షీట్ ఓపెన్ అయిన పి. రాజయ్య పి.శ్రీనివాస్,పి.చంద్రశేఖర్, పి.సత్తయ్య, కె వేణుమాధవ్, ఆర్ మల్లేశం డి.జనార్ధనలను వారిని సత్ప్రవర్తన గురించి, నేర ప్రవృత్తిని మార్చుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేయొద్దని తహసీల్దార్ ధర్మారం ఎదుట బైండోవర్ చేశామని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

అర్జీవోకు బీజేపీ నాయకుల వినతి

నవతెలంగాణ-మంథని



బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో మంథని రెవెన్యూ డివిజన్లోని రేషన్ షాపుల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కరోనా నుంచి పేద ప్రజల ఆకలి తీర్చాలని ధ్యేయంతో ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తోట మధుకర్,జిల్లా నాయకులు నారమల్ల కృష్ణమండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బూడిద రాజుపట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో రాజీవ్ యువవికాసం దరఖాస్తులు సమర్పించొచ్చు...

నవతెలంగాణ-మంథని

మూడు రోజులు అధికారిక సెలవులు కారణంగా ఈనెల 12 నుండి 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని మంథని ఎంపీడీవో శశికళ తెలిపారు. రాజీవ్ వికాసానికి సంబంధించిన దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ఈ సెలవు రోజులో కూడా సమర్పించవచ్చని, దరఖాస్తులు స్వీకరించడానికి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత ఉద్యోగి అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.

డయల్ యువర్ డీఎం పోగ్రాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-మంథని

మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికులు మెరుగైన ప్రయాణ సౌకర్యం కోసం తమ తమ సమస్యలు సలహాలు సూచనలు తెలపాలని ఈ అవకాశాన్ని ప్రయాణికులు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని 9959225923 అనే ఫోన్ నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:



బీజేపీ ఆదర్శ వికసిత్ భారత్ వేడుకల్లో భాగంగా పార్టీ జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని జీఎం కాలనీ, తారక రామ్ నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాలను బీజేపీ రామగుండం ఇన్‌ఛార్జ్ కందుల సంధ్యారాణి శుక్రవారం సందర్శించారు. అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం పోషణ్ అభియాన్, పోషణ్ ట్రాకర్ యాప్, ఇ-అంగన్‌వాడీ మాడ్యూల్ వంటి పథకాల ద్వారా అంగన్‌వాడీ సేవలలో పారదర్శకత, సమర్థతను పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి శ్యాం, మచ్చ విశ్వాస్, అంబరి భరత్, రావండి శ్రీనాథ్, గుండెబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-మంథని

మంథని మండలంలోని రచ్చపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ రచ్చపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావూ పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి,ఉన్నత విద్యను అభ్యసించి ఈ దేశంలోని వర్ణవ్యవస్థ కుల వివక్షత పైన అసమానతలపైన అందరికీ సమాన హక్కుల కోసం పోరాటం పోరాడటం చేశారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సీ,బీసీ, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని విజయవంతం చేయండి

కాంగ్రెస్ ఎన్జీపీసీ పట్టణ అధ్యక్షుడు అసిఫ్ పాషా



నవతెలంగాణ-రామగుండం

కాంగ్రెస్ పార్టీ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ నినాదంతో శనివారం చేయబోయే రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్జీపీసీ పట్టణ అధ్యక్షుడు అసిఫ్ పాషా పిలుపునిచ్చారు. అసిఫ్ పాషా అధ్యక్షతన ఎన్జీపీసీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఆర్ఎస్ఎస్ వ్యక్తిగత ఆలోచనను అమలు చేస్తూ దేశం లోని ప్రజలను కులమతం ఆధారంగా విద్వేషాలను సృష్టిస్తూ విడగొడుతూ లబ్ధిపొందు తుందని అన్నారు. బావజాల ఆధారిత ఓటు బ్యాంకు మీద ఆధారపడిన బీజేపీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేయకుండా ప్రజలను సామాజిక మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే సందేశాలను పంపిస్తూ కేవలం గెలుపు అవసర ఓటు బ్యాంకు కోసం తాపత్రయ పడుతూ ప్రజలను విడగొడుతుందని వాఖ్యానించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం లో ఎన్నో ఏండ్ల నుండి అన్నదమ్ముల్లా కులమతాలకు అతీతం గా కలిసి ఉంటున్నామని మున్ముందు కూడా ప్రజలు బాయి బాయి సంప్రదాయాన్ని కొనసాగించి అన్నదమ్ముల కలిసి ఉండాలని కోరారు. బీజేపీ విష బావజాలానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని బాపు శాంతి యుత ఆలోచన అంబేద్కర్ సామాజిక సమన్యాయ ఆలోచన విధానాలను ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో రాజ్యాంగం ప్రమాదం లో ఉందని అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య పాలనా రాజ్యాంగ పర హక్కులు అందించే బాబాసాహెబ్ లిఖిత రాజ్యాంగం కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలియజేశారు. శనివారం నిర్వహించబోయే రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో ప్రతిఒక్కరు పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపెల్లి మల్లేష్, భరత్ గౌడ్, తూము పద్మ, ముచ్చుకుర్తి రమేష్, లంబు కిషన్ రెడ్డి,మల్లేష్ చంద్రయ్య, భాగ్యలక్ష్మి నర్సింహా రెడ్డి, పెగడపెల్లి రమేష్, సురేష్, రాజేశం, అంజనేయులు, తిరుపతి, సరిత, సునీత, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి జ్యోతి రావు పూలే సేవలు ఎనలేనివి

రాజ్యసభ సభ్యుడు, బిసి ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-గోదావరిఖని:

బీసీల అభ్యున్నతికి మహాత్మ జ్యోతి రావు పూలే సేవలు ఎనలేనివి రాజ్యసభ సభ్యుడు, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే ఓసీపీ-5లో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, ఎస్‌బీసీఈఎ ఫౌండర్ వంజాల శ్రీనివాస్, ప్రెసిడెంట్ వసంత్ కుమార్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడని, పూలే చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులమంతా ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని అన్నారు. గతంలో బీసీలపై ఎన్నో అవమానాలు, అణిచివేతలు, చిన్న చూపు ఉండేదని, బీసీ అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, పీవో చంద్ర శేఖర్, ఎస్‌ఓటు జీఎం అనిల్ గుప్తా, డీజీ చంద్రమౌళి, మల్లేశం, జనరల్ సెక్రటరీ పూట్ల దేవదాస్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, యూనియన్ నాయకులు సదానందం, రాజిరెడ్డి, యాదగిరి సత్తయ్య, ఖయ్యూం, వడ్డేపల్లి శంకర్, మోహన్, పెంచాల తిరుపతి, గుర్రం ప్రభుదాస్, తదితరులున్నారు.

నీలం ఐలయ్య చూపు సజీవం

మరణంలోనూ ఇద్దరికి కంటి చూపు



నవతెలంగాణ-గోదావరిఖని:

గోదావరిఖనికి చెందిన సామాజిక సేవకుడు, పెద్దపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యుడు, గ్రాన్ట్ చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నీలం ఐలయ్య (48) శుక్రవారం కన్నుమూశారు. ఆయన మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించాలని ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఐలయ్య గత 20 ఏళ్లుగా కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నారు. ఈ క్రమంలో రెండు కిడ్నీలు పాడవడంతో 2005లో ఐలయ్యకు ఆయన తల్లి రాధమ్మ ఒక కిడ్నీ దానం చేసింది. అప్పటి నుంచి ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉంటూనే సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా ఉంటున్న ఐలయ్య, బాలల సంక్షేమం సంరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఇంకో వైపు ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న వారికి అండగా ఉండేందుకు చేయూత ఫౌండేషన్‌ను స్థాపించారు. జిల్లాలో అందరికీ సుపరిచితుడైన ఐలయ్య జీవిత అనారోగ్యానికి గురై ఈ సెలవుదినం అయిన శుక్రవారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెస్ వాసు సూచన మేరకు ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌కు తరలించారు.

అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన పూలే

నవతెలంగాణ-రామగిరి/మంథని



చరిత్ర తెలియకపోతే చరిత్ర సృష్టించలేమని అణగారిన వర్గాల కోసం ఆలోచన చేసిన మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు ఈ మేరకు పూలే 198 వ, జయంతిని పుర స్కరించుకొని రామగిరి మండల కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడారు. మహనీయుల ఆలోచన విధానం అర్థమయ్యేలా కాదు మా పోరాటం అని అన్నారు ఆదివాసీలను దీక్షాపరులు గ్రామగ్రామాల మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని సామాజిక సాంఘిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నామన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, పురం ప్రేమ్ చందర్, నాగెల్లి సాంబయ్య, భాస్కర్, ఆసం తిరుపతి, జక్కు రాకేష్ తదితరులు ఉన్నారు.

కరీంనగర్ కోర్టులో ప్లీడర్స్, లీడర్స్ సమ్మేళనం

నవతెలంగాణ - కరీంనగర్

జిల్లా కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా సీనియర్ న్యాయవాదులు, ప్రముఖ రాజకీయ నాయకులు ఒకే వేదికపై సమావేశమయ్యారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి, న్యాయవాద వృత్తి స్ఫూర్తితో కలిసి సరదాగా గడిపిన ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ హౌస్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, నాయకులు అంజనీ ప్రసాద్, అకారం భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మురళి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి రాజ్ కుమార్, కార్యదర్శి బీమా సాహెబ్, న్యాయవాదులు భాస్కర రాజశేఖర్, మోహన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, నాయకులు పరస్పరం అనుభవాలను పంచుకుని, కోర్టు వాతావరణంలో సౌహార్దపూరితంగా కొన్ని గంటలు గడిపారు. ఇటువంటి కార్యక్రమాలు వృత్తి పరమైన సహ కారాన్ని, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ.7,650

నవతెలంగాణ-జమ్మికుంట

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 193 క్వింటాళ్ల కాటన్ విడి పత్తి 12 వాహనాల్లో రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. క్వింటాల్ గరిష్ట ధర రూ.7,650, మోడల్ ధర రూ.7,550, కనిష్ట ధర రూ.7,300 పలికింది. అలాగే కాటన్ బస్తాల్లో 13 క్వింటాళ్ల పత్తిని ఆరుగురు రైతులు విక్రయానికి తీసుకురాగా, గరిష్ట ధర రూ.6,400, మోడల్ ధర రూ.6,000, కనిష్ట ధర రూ.5,800 పలికినట్లు మార్కెట్ సెక్రటరీ ఆర్. మల్లేశం తెలిపారు. శని, ఆదివారాలు సాధారణ సెలవులు కాగా, సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కెట్‌కు సెలవు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తిరిగి ఈనెల 15న మంగళవారం మార్కెట్ పునఃప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

నవతెలంగాణ-బోయినిపల్లి

సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును మండల కురుమ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా నాయకులు ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ, కురుమ సంఘం విద్యార్థుల కోసం హాస్టల్, కురుమ సంఘ భవనానికి స్థలం ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

చెంజర్లలో గావ్ చలో కార్యక్రమం

నవతెలంగాణ-మానకొండూర్

మండలంలోని చెంజర్ల గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్విన్ తేజ ఆధ్వర్యంలో గావ్ ఛలో కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బూత్ కమిటీలను పరిశీలించారు. రాబోయే స్థానిక ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రంగనాయక గుట్ట దేవాలయం శుద్ధికరణ కార్యక్రమం నిర్వహించారు.

గంగిపల్లిలో పోషణ్ పక్వాడ సభ

నవతెలంగాణ-మానకొండూర్:



మండలంలోని గంగిపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ సందర్భంగా సభ నిర్వహించారు. సిడిపివో శ్రీమతి హాజరై గర్భిణులు, చిన్నారుల పోషకాహారం గురించి వివరించారు. ప్రీ స్కూల్ మేళా, గ్రాడ్యుయేషన్ డే, వంట పోటీలు, సీమంతాలు నిర్వహించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళలకు అనీమియా పరీక్షలు చేశారు. మండల వైద్యాధికారి సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల శాంతియుత నిరసన

నవతెలంగాణ-మానకొండూర్



మానకొండూర్ మండల కేంద్రంలోని పెద్ద మసీద్ ముందు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. మానకొండూర్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఫ్తీ నదీ మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మానకొండూర్



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

అల్గునూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ




నవతెలంగాణ-తిమ్మాపూర్

అల్గునూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో రూ. 1.05 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ.. నియోజకవర్గ నిధులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్గునూరు వేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మీనారాయణరెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్, కంది అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, అనోహర్, మహేశ్ పాల్గొన్నారు.

వివేకానందలో మహాత్ముల జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-కరీంనగర్


జయంతి ఉత్సవ వేడుకల్లో అధ్యాకులు, విద్యార్థులు

శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ పిలుపు మేరకు శుక్రవారం కరీంనగర్‌లోని స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 198వ జన్మదిన పురస్కరించుకొని వ్యాసరచన, వాకృత్వపు, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అణగారిన ప్రజల కోసం, ఆడపిల్లలు చదువుకోవాలని, కుల విచక్షణను అంతమొందించడానికి పాటుపడిన గొప్ప మానవతా మూర్తి జ్యోతిబాపూలే అని తెలిపారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కూడా ఈనెల 14 సోమవారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బీ.మహేష్, ఏసీఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రవణ్ కుమార్, వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలేకు ఘన నివాళి


జమ్మికుంట: చాణిక్య డిగ్రీ కళాశాలలో..


మానకొండూర్‌లో...


గంగాధరలో...


చొప్పదండి మండలంలో...

నవతెలంగాణ-జమ్మికుంట

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో:

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దాసరపు మహేందర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

చాణిక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో:

జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పూలే 198వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపాల్ వంశీకష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో:

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు రంగోలి, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కుమార్, శ్రీనివాస్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ: మనువాదంపై నిరంతర పోరాటం చేయడమే మహాత్మా జ్యోతిబాపూలేకు నేటి సమాజం అర్పించే నిజమైన నివాళి అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు అన్నారు. శుక్రవారం వేములవాడ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎం. అనిల్ కుమార్ (న్యాయవాది), ప్రశాంత్, బాబు, శేఖర్, పవన్ కళ్యాణ్, ఎల్లయ్య, అశోక్, దిలీప్, నరేష్ పాల్గొన్నారు.

హుజురాబాద్ :హుజురాబాద్ పట్టణంలో మహాత్మాజ్యోతిబాపూలే 99వ జయంతోత్సవ వేడుకలు జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల బాలికల పాఠశాల చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే .సమ్మయ్య, పూలే జయంతోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, ప్రజా సంఘాల నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం సొల్లు బాబు ఖాలీద్ హుస్సేన్ ,కుమార్ పాల్గొన్నారు.

రామడుగు:మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు (వీవీఆర్) కరీంనగర్ పట్టణంలోని కోతిరాంపూర్ లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చొప్పదండి:మహాత్మా జ్యోతిరావుపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మండలంలోని ఆర్నకొండ గ్రామంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వల్లాల కృష్ణ హరి పాల్గొన్నారు.

గంగాధర :గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి దళిత సంఘం నాయకులు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళు లు అర్పించారు. దళిత సంఘం నాయకులు ద్యావ శ్రీనివాస్, దోమకొండ మల్లయ్య, అజయ్, లింగయ్య దుర్గయ్య, శివశంకర్, మాజీ ఎంపీపీ శ్రీరాం మధుకర్, మాజీ సర్పంచులు వేముల దామోదర్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల మధుసూదన్, రామిడి సురేందర్, వంగల మల్లికార్జున్ పాల్గొన్నారు.

మానకొండూర్:సీఐటీయూ పిలుపు మేరకు శుక్రవారం మానకొండూర్ సదాశివపల్లిలో రైస్ మిల్ ఆపరేటర్లు, హమాలీలతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ, వర్గ దోపిడీ, సామాజిక అణచివేతలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే దంపతుల పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పచ్చునూర్ గ్రామంలో పూలే కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాఫలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పాముల రమణ, మాజీ సర్పంచ్ బైక రాజమౌళి, ఎలుకపల్లి సంపత్ పాల్గొన్నారు.



దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

- ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలి
- ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న

నవతెలంగాణ-కరీంనగర్

దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్‌లు ముడిమడుగుల మల్లన్న అన్నారు. కరీంనగర్‌లోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవనంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏప్రిల్ 20న నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్.వేణు గోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సీఎల్‌సీ, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు, సీఎల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.నారాయణ రావు, సీపీఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, కరీంనగర్ సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, కొయ్యడ సృజన్ కుమార్, విరసం బాలసాని రాజన్న, సీఎల్ సీ బొడ్డుపల్లి రవి, డీహెచ్ పీఎస్ తాళ్లపల్లి లక్ష్మన్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' అమలుకు సన్నాహాలు

అధికారులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సమావేశం

నవతెలంగాణ-తిమ్మాపూర్



ఈనెలలో ప్రారంభించనున్న 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమం అమలుపై శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లతోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సహకరించాలని కోరారు. గ్రామ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేయడానికి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించామని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను పరిష్కరించడానికి రోజుకు మూడు గ్రామాలకు ప్రత్యేకంగా తయారు చేయించిన వాహనంలో అధికారులతో కలిసి వెళ్లడం జరుగుతుం దన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు యాప్ ద్వారా తెలియజేసిన సమస్యల గురించి తెలుసుకొని, వాటిని అక్కడికక్కడే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రకాశ్, మంజులా భార్గవి, తహసీల్దార్లు కె.వరలక్ష్మి, బత్తుల భాస్కర్, విజయ్ కుమార్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, వై.శశికళ, డిప్యూటీ తహసీల్దార్లు సమ్మయ్య, నర్సింహచారి, గోపాల్, సత్యనారాయణ, ఏఈలు సురేందర్ రెడ్డి, స్నేహజ్యోతి, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్స్ విధానం రద్దు చేయాలి

గంగాధరలో డాక్యుమెంట్ రైటర్ల నిరసన



నవతెలంగాణ-గంగాధర

రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని గంగాధర మండల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నిరసన చేపట్టారు. డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షుడు తోట చంద్రయ్య, నాయకులు మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానం అమలుతో తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్ చేయడమే లక్ష్యంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ విధానం వల్ల డాక్యుమెంట్ రైటర్ల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఆన్‌లైన్ విధానం అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడతారని, సమాచార లోపంతో అనేక రిజిస్ట్రేషన్లు ఆలస్యం అవుతున్నాయని అన్నారు. ధరణి వ్యవస్థ పేరుతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఆన్లైన్‌లోకి వచ్చిన, ఇప్పటికీ సమస్యలు పూర్తిగా పరిష్కరించబడలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సబ్ రిజిస్టార్ లో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయడం అన్యాయమన్నారు. తాము చాలా కాలంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారు కోరారు. ప్రభుత్వం సబ్ రిజిస్టర్ లో ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ల సంఘం జనరల్ సెక్రెటరీ గంట కిషన్, ఆర్గనైజ్ సెక్రటరీ రమేష్, ట్రెజరర్ సూర్య ప్రతాప్, డాక్యుమెంట్ రైటర్లు కమలాకర్, ప్రతాప్, అనిల్, అచ్యుత్, శ్రీనివాస్, మహేష్, హరీష్, యోనా, రాజశేఖర్, రఘు, తిరుపతి, గగన్, తదితరులు పాల్గొన్నారు.

వేయి మైళ్ల ప్రయాణమైన పూర్తవుతుంది..

కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మైన్ సాకేత్ రామారావు



నవతెలంగాణ-కరీంనగర్

ఒక్క అడుగు ప్రారంభిస్తే వేయి మైళ్ల ప్రయాణమైన పూర్తవుతుందని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మైన్ సాకేత్ రామారావు అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని స్థానిక కిమ్స్ కళాశాలలో పీజీ విద్యార్థుల స్వాగతం, వీడ్కోలు సమావేశం అలోహోమోర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మైన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ..ప్రతి అడుగును లక్ష్యంగా మార్చటం వల్ల ప్రతి లక్ష్యాన్ని అడుగుగా మార్చి విజయం సాధించవచ్చు అన్నారు. అంధకారంలో ఉన్న ప్రపంచానికి వెలుతురు ఇవ్వాలంటే మనం దీపంగా మారాలి లేదా ఆ కాంతిని ప్రతిబింబించగలిగే అద్దంగానైనా మారాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అర్జున్ రావు మాట్లాడుతూ..విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నరేష్, చంద్రమౌళి, సంపత్ కుమార్, సతీష్, మహేశ్వరీ, హారిక, కళాశాల సిబ్బంది, 400ల మందికి పైగా పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-వీణవంక



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ జరిగింది. దాతల సహకారంతో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఈ వారం మల్లారెడ్డిపల్లికి చెందిన కర్రె స్వస్తిక్ యాదవ్ తన 14వ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు కర్రె మమత సాయిలు యాదవ్ దంపతులు (హోంగార్డు) అన్నదానానికి రూ. 1116/- విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, కొలిపాక రామస్వామి, కొలిపాక శ్రీనివాస్, బండారి రవి పటేల్, నల్లవెల్లి భవాని శంకర్, గోనెల నర్సయ్య, రాయణవేణి కనుకయ్య రాయణవేణి అంజి, పూదరి సమ్మయ్య, రాజేష్, అనిల్, కాంతాల సంపత్‌రెడ్డి, ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు



నవతెలంగాణ-తిమ్మాపూర్

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. తొలుత రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్స్‌లో జరిగిన తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు కుమారుడు, సీనియర్ జర్నలిస్ట్ ప్రకాశ్ రావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, అన్నమనేని నర్సింగరావు, ఎస్. కొండల్ రావు, మామిడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వావిలాలలో బోర్ ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్

నవతెలంగాణ- జమ్మికుంట



మండలంలోని వావిలాల గ్రామంలో ఏర్పడిన మంచినీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం బోర్ వెల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ, గ్రామ కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కేశపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని కేశపూర్ గ్రామంలో ఈనెల 14వ తేదీన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని మండల అంబేద్కర్ యువజన సంఘం, మండల మాల సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు శేఖర్ రుద్ర ప్రధానకార్యదర్శి ఆనంద్, నాలసంఘం మండలఅధ్యక్షులు కారంఇంద్రయ్య, పాధ్యక్షుడు రవి, జాయింట్ సెక్రెటరీ వినోద్,దినకర్, శీను,దశరథం, నవీన్, ఎరళి, తేలు కంటి గంగాధర్ నారాయణ, జీత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణికుంటలో పోషణ పక్వాడ్ సభ

నవతెలంగాణ-తిమ్మాపూర్



మండలంలోని రేణికుంట గ్రామంలో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మాట్లాడుతూ.. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. పిల్లలు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటే లేదా ఎవరైనా గమనించినా వెంటనే 1098కి ఫోన్ చేయాలని సూచించారు. పోషణ పక్షం సందర్భంగా ప్రీ-స్కూల్ మేళా, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు ప్రత్యేకంగా పోషకాహారం అందిస్తూ, తల్లిదండ్రులకు అవసరమైన సమాచారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, స్వరూప, సరోజ, ఆశాలు అరుణ, విజయలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-రామడుగు



ధర్మపురి మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ చిలుముల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు చిలుముల మహేందర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు వారి స్వగ్రామమైన రామడుగు మండలం రుద్రారం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీవీఆర్ పరామర్శించారు. వారి వెంట ఓరుగంటి రమణారావు, బీఆర్ఎస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, నాయకులు గుర్రం రాజశేఖర్, తన్నీరు బాబు, నర్సయ్య, పరమేష్, నరేష్ ఉన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- హుజురాబాద్‌టౌన్



హుజురాబాద్ నియోజకవర్గంలోని 607 మంది లబ్ధిదారులకు రూ.6,07,70,412 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం స్వయంగా పంపిణీ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పీఎస్‌సీఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, వీణవంక పీఎస్‌సీఎస్ చైర్మన్ విజయభాస్కర్, జమ్మికుంట మార్కెట్ చైర్‌పర్సన్ స్వప్న సదానందం తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని 20 గ్రామాలకు చెందిన 233 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండల తహసిల్దార్ గట్ల రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, ఆర్ ఐ గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మామిడాలపల్లి వాసి నవీన్ రెడ్డికి డాక్టరేట్

నవతెలంగాణ-వీణవంక



వీణవంక మండలం మామిడాలపల్లికి చెందిన గుడిపాటి వెంకటరెడ్డి అరుణ దంపతుల కుమారుడు గుడిపాటి నవీన్‌రెడ్డి డాక్టరేట్ పట్టా పొందారు. ఆయన అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో డాక్టర్ అంజుమోని దేవి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. నవీన్‌రెడ్డి అధికారికంగా అస్సాం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి మరియు గ్రామస్తులు ఆయనను అభినందించారు.



రైతులు అధైర్యపడొద్దు

- సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం
- పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందజేస్తాం : మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్‌బాబు
- సిద్దిపేట జిల్లా చిన్న కోడూరులో నష్టపోయిన పంటల పరిశీలన

నవతెలంగాణ-చిన్నకోడూరు

పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, నష్టపోయిన పంట వివరాలను సేకరించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో గురువారం ఉదయం కురిసిన వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి, వ్యవసాయ అధికారులతో కలిసి మంత్రులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా 24వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని, అందులో సిద్దిపేట డివిజన్‌లో పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగిందని అన్నారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రతి రైతును ఆదుకుంటామని భరోసా కల్పించారు. వ్యవసాయ అధికారులు రైతుల వెంటే ఉండి నష్టపోయిన వరి, మిర్చి, మామిడి పంటల వివరాలను సేకరించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అధికారులు సర్వే నివేదికను అందించిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల, బడుగు బలహీన వర్గాలకు, రైతులకు సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రాధిక, ఏడీఏ పద్మ, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సహాయక చర్యలు

- కొనసాగుతున్న మట్టి తవ్వకాలు
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలోని ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్టు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలోని ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యల్లో కన్వేయర్ బెల్ట్ ద్వారా టన్నెల్ లోపలున్న మట్టిని బయటకు తరలిస్తున్నట్టు వివరించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. టీబీఎం భాగాలను కత్తిరించే పనులు, సిల్ట్‌ను బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయని, సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లోపల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం, రెస్క్యూ టీమ్‌లు, టన్నెల్ నిపుణుల సమన్వయంతో, అత్యాధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్టు వివరించారు. సమీక్షా సమావేశంలో ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే, హైడ్రా అధికారులు సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

నవతెలంగాణ - మహమ్మదాబాద్


ఫైల్

ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీ వడదెబ్బతో మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ గ్రామంలో శుక్రవారం జరిగింది. తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మాల జయమ్మ(55) మూడు వారాలుగా ఉపాధి హామీ పనులకు వస్తుండేది. గురువారం నీరసంగా ఉందని తోటి కూలీలకు తెలిపింది.. అయినా రోజు లాగే గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వచ్చింది. ఉదయం పని ప్రదేశానికి వెళ్లి పని ప్రారంభించే క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.

బాలోత్సవం సమ్మర్ క్యాంప్ వచ్చేసిందోచ్

విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక విభాగాల్లో ఉచితంగా శిక్షణ

క్లాసులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

దరఖాస్తులకు తుది గడువు మే ఒకటో తేదీ

వివరాలు వెల్లడించిన బాలోత్సవం నిర్వాహకులు

మే 5 నుంచి 22 వరకు ఎస్వీకేలో నిర్వహణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆటా, పాటా, సాంస్కృతిక, వైజ్ఞానిక దృక్పథం ద్వారా పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే తెలంగాణ బాలోత్సవం సమ్మర్ క్యాంప్ వచ్చేసింది. వచ్చే నెల ఐదో తేదీ నుంచి 22 వరకు జరుగనున్నది. శుక్రవారం ఎస్వీకేలో జరిగిన విలేకర్ల సమావేశంలో పిల్లలకు ఏయే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారనే అంశాలపైనా, విధివిధానాలపైనా వివరాలను తెలంగాణ బాలోత్సవం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. సోమయ్య, ఉపాధ్యక్షులు సుజావతి, సంయుక్త కార్యదర్శి రూపారుక్మిణి, కమిటీ సభ్యులు బ్రహ్మణి వెల్లడించారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందిస్తామనీ, విజ్ఞానం, వినోదం, వైజ్ఞానిక దృక్పథం ద్వారా పిల్లల్లో యూనిటీ పెంచడం వంటివాటిపై దృష్టి సారిస్తామని చెప్పారు. చిన్నచిన్న పదాల ద్వారా ఇంగ్లీష్, తెలుగు భాషల్లో పిల్లలు అనర్గళంగా మాట్లాడేలా తర్ఫీదు ఇస్తామన్నారు. సెల్‌ఫోన్‌లలో రీల్స్, గేమ్స్‌కు అలవాటు పడటంతో పిల్లలు మానసిక రుగ్మతలకు గురికావడం తీవ్రమవుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీని ద్వారా పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతింటున్నదనీ, పిల్లల మానసిక ఎదుగుదలపైనా ప్రభావం చూపి దురలవాట్ల వైపు మరలుతున్నారని వాపోయారు. ఎదిగే పిల్లలు ఇలా తయారవ్వటం సమాజాభివృద్ధికి శ్రేయస్కరం కాదన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జంక్‌ఫుడ్, బయటి పదార్థాలు తినడం, నిరంతరాయంగా సెల్‌ఫోన్ చూడటం వల్ల జరిగే అనర్థాల గురించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పి ఆ అలవాట్లను పిల్లలతో వీలైనంత మేరకు మాన్పించి వారు ఆరోగ్యంగా ఉండేలా చూడటం కూడా శిక్షణలో భాగమని చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా సమ్మర్ క్యాంపులు పెట్టి నెలకు ఐదారు వేల రూపాయలు వసూలు చేయడం, పిల్లలను బట్టీ చదువులకు పరిమితం చేయడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. పిల్లల్లో సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక దృక్పథాలను పెంపొందించడం తమ సమ్మర్ క్యాంపు ఉద్దేశమని నొక్కి చెప్పారు. తాము ఫీజు వసూలు చేయబోవట్లేదన్నారు. మూడేండ్ల నుంచి ఉచితంగా నిర్వహించిన సమ్మర్ క్యాంపుల ద్వారా తమ పిల్లల ప్రవర్తనలో ఎంతో మార్పు వచ్చిందని తల్లిదండ్రులు వచ్చి చెప్పడం, అభినందించడం తమకు సంతోషం కలిగిస్తున్నదన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.

ఆక్టివిటీస్ : డ్రాయింగ్, క్లాసికల్ డ్యాన్స్, క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్, ఇండోర్ గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్, వైజ్ఞానిక అవగాహన క్లాసులు

అర్హులు : మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు

దరఖాస్తు తుదిగడువు : మే 1

రిజిస్ట్రేషన్ ఫీజు : రూ.100

క్లాసులు : మే 5 వతేదీన ప్రారంభం...మే 22న ముగింపు సభ


సమయం : ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

ప్లేస్ : సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్‌లింగంపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు : 94900 94676, 94900 98343

మెయిల్ ఐడీ : telanganabalotsav@gmail.com

'చెత్తకుప్పకు' ధారావి నివాసితులు



(మొదటిపేజీ తరువాయి)

గృహాలు, సౌకర్యాలతో ఆధునిక పట్టణ కేంద్రంగా మార్చటాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది. అక్కడ నివసించేవారికి ఇన్-సిటు, ఎక్స్-సిటు పునరావాసం కల్పించాలని ఇది ప్రతిపాదిస్తుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి ఎస్‌వీఆర్ శ్రీనివాస్ ఈ ప్రాజెక్ట్ సీఈఓగా ఉన్నారు.

ఈ పునరాభివృద్ధి ధారావి రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ప్రయివేట్ లిమిటెడ్ (డీఆర్‌పీపీఎల్)ను ప్రస్తుతం నవభారత్ మెగా డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ఎన్ఎండీపీఎల్) అని పిలుస్తారు. ఇది ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పీవీ). దీనిలో అదానీ ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్ (ఏపీపీఎల్) 80 శాతం ఈక్విటీని, రాష్ట్ర గృహనిర్మాణ శాఖకు చెందిన మురికివాడ పునరావాస అథారిటీ (ఎస్ఆర్ఏ) 20 శాతం వాటాను కలిగి ఉన్నది. ఎన్ఎండీపీఎల్ చైర్మెన్‌గా కూడా శ్రీనివాసే ఉన్నారు. కంపెనీల రిజిస్ట్రార్ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఎన్ఎండీపీఎల్ చెల్లించిన మూలధనం రూ.400 కోట్లు. బీఎంసీ కమిషనర్ భూషణ్ గగ్రాని కూడా ఈ ఎస్‌పీవీలో డైరెక్టర్‌గా ఉన్నారు. ఎన్ఎండీపీఎల్ బోర్డులో తొమ్మిది మంది డైరెక్టర్లు ఉన్నారు. వారిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ బోర్డులో డైరెక్టర్‌గా ఉన్న ప్రణవ్ అదానీ కూడా ఒకరు. మిగిలిన ఎనిమిది మంది కూడా అదానీ గ్రూపులోని వివిధ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, డైరెక్టర్లు.

అర్హతలేని లబ్దిదారుల పేరుతో తరలింపు

ధారావి పునరావాస ప్రాజెక్టు నిర్మాణ పనులు ఈ ఏడాది ద్వితీయార్ధం నాటికి ప్రారంభమవుతాయని శ్రీనివాస్ చెప్పారు. నివాసితులకు పునరావాసం కల్పించటానికి ఎన్ఎండీపీఎల్ ఏడేండ్ల గడువును కలిగి ఉన్నదని తెలిపారు. ధారావి ప్రాజెక్టు కింద లబ్దిదారులను రెండు వర్గాలుగా విభజించారు. ఇందులో ఒకరిని అర్హులుగా, మరొకరిని అనర్హులుగా వర్గీకరించారు. అర్హులు అంటే.. 2000, జనవరి 1 లేదా అంతకముందు గృహ నిర్మాణాలను కలిగి ఉన్నవారు. దాదాపు 1.5 లక్షల మంది 'అర్హులకు' ధారావిలోనే 'ఇన్ సిటు' పునరావాసం లభిస్తుంది. ఇక అర్హతలేని లబ్దిదారుల్లో దాదాపు 50వేల నుంచి 1 లక్ష మందికి డియోనార్ డంప్ వద్ద 'నామమాత్రపు' ధరలకు అద్దె యూనిట్లు అందుతాయని ప్రభుత్వం ప్రకటించింది. మిగిలినవారికి ప్రభుత్వం కుర్లా డెయిరీ, వాడాలా, కంజుర్‌మార్గ్, ములుంద్ మధ్య భూమిని కేటాయించింది. గతేడాది సెప్టెంబర్‌లో బీఎంసీ 311 ఎకరాల పెద్ద డియోనార్ ల్యాండ్‌ఫిల్‌లోని 124 ఎకరాలను పునరావాస ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. లబ్దిదారుల సర్వే పూర్తయిన తర్వాత ఈ భూమిని ఎన్ఎండీపీఎల్‌కు అప్పగిస్తామని గృహ నిర్మాణశాఖాధికారులు తెలిపారు. ఎన్ఎండీపీఎల్‌కు కేటాయించిన 124 ఎకరాల భూమిలో ప్రస్తుతం డంప్ వద్ద ఉన్న మొత్తం ఘన వ్యర్థాలలో 40 శాతం (దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నులు) ఉన్నాయి. ధారావి పునరాభివృద్ధి ప్రాజెక్ట్ కోసం మాకు సుమారు 200-300 ఎకరాల భూమి అవసరం. దీంతో మేము డియోనార్ ప్రాంతాన్ని ఎంచుకున్నాం అని డీఆర్‌పీ సీఈఓ శ్రీనివాస్ అన్నారు.

మద్దతు ధర లేక ధాన్యానికి నిప్పు

కౌలుకు తీసుకున్న ఐదెకరాలు... ఆరునెలల శ్రమ బూడిద

బస్తాకు రూ.1600 మాత్రమే ధర పలకడంపై ఓ రైతు ఆవేదన

ధరల విషయంలో ఖరీదు దారులు, కమీషన్ దారుల మాయాజాలం

మార్కెట్ అధికారుల మౌన సమ్మతితో దోపిడీ

ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతులు



నవతెలంగాణ-సూర్యాపేట

కౌలుకు భూములు తీసుకుని ఆరునెలలు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడం లేదనే నిస్సహాయతతో రైతులు ధాన్యానికి నిప్పంటించే స్థితికి చేరుతున్నారు. మార్కెట్‌లో నడిచే కుమ్మక్కు వ్యూహాలు, కమీషన్ దారులు, ఖరీదు దారులు, మార్కెట్ అధికారులు చేతులు కలిపి ధాన్యానికి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఈ వైనం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన రైతు బత్తుల లింగరాజు ధాన్యానికి తగిన ధర రాకపోవడంతో ధాన్యానికి నిప్పుపెట్టాడు. ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని, ఆరు నెలల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులున్నా, ఖర్చులు లెక్కచేయకుండా ధాన్యం పండించాడు. చివరికి మార్కెట్‌కు 70 బస్తాల ధాన్యాన్ని తీసుకురాగా, మద్దతు ధర రూ.2,320-2,300 ఉండగా ఒక్క బస్తాకు కేవలం రూ.1600 మాత్రమే ధర పలికింది. పెట్టుబడి కూడా రాని స్థితిలో ఆ రైతు ధాన్యానికి నిప్పంటించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ.. ఆరు నెలలుగా ఎంతో కష్టపడి ఐదు ఎకరాలు కౌలుకు చేశానని, ధర ఎక్కువ వస్తుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కి ధాన్యం తీసుకొస్తే ఖరీదు దారులు, కమీషన్ దారులు, మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు రోజులుగా అన్నం తినకుండా ధాన్యం రాశి వద్ద పడుకున్నానని బోరున విలపించాడు. కనీసం మద్దతు ధర కూడా రానీ ఈ ధాన్యం తనకు వద్దని నిప్పంటించినట్టు తెలిపాడు. విషయం తెలుసుకున్న మార్కెట్ సిబ్బంది హుటాహుటిన వచ్చి రైతుతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని నిప్పంటుకున్న ధాన్యాన్ని ఆర్పారు. ఈ ఘటన వ్యవసాయ వ్యవస్థలో ఉన్న లోపాలను మరోసారి చాటి చెబుతోంది. ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, అది మార్కెట్ స్థాయిలో అమలు కాకపోవడం దారుణం. మధ్యవర్తుల పాత్ర, అధికారుల నిర్లక్ష్యం వల్ల అసలు రైతుకే నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతుకు గిట్టుబాటు ధర కచ్చితంగా లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కులం జులుం పై గళమెత్తిన మహనీయుడు పూలే

పూలే జయంతి వేడుకల్లో.. టీపీఎస్‌కే గౌరవ అధ్యక్షులు జి.రాములు, అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ముషీరాబాద్

కులం జులుంపై గళమెత్తిన మహనీయుడు జ్యోతిబా పూలే అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) గౌరవ అధ్యక్షులు జి. రాములు, అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా టీపీఎస్‌కే ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్‌కే హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో వారు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జి.రాములు మాట్లాడుతూ.. కులోన్మాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి, కర్మ సిద్ధాంతం కాదు.. బతుకు సిద్ధాంతం కావాలని, తలరాతలు కాదు.. బతుకు రాతలు మారాలని మార్చిన మహనీయుడు పూలే అని అన్నారు. ఆయన జ్ఞానమే నేడు మనకు పునాది అని తెలిపారు. దేశం అనే దేహానికి శూద్రులే ప్రాణం, రక్తనాళాలు అని ప్రకటించిన సామాజిక విప్లవ ప్రవక్త పూలే అని కొనియాడారు. బ్రాహ్మణుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని, రైతులు, ఇతర తక్కువ కులాల హక్కుల కోసం పోరాడారని చెప్పారు. భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాలికల విద్య కోసం పోరాడటమే కాకుండా అభాగ్యులైన పిల్లల కోసం అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించిన మొదటి సంస్కర్తగా పూలేను విశ్వసిస్తారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని, అలాంటప్పుడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నరేష్, కవి, రచయిత పొన్నం రాజయ్య, సీహెచ్ ఇందిర, వి.శారద, పి.సందీప్, యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

మీకు ప్రాథమిక హక్కులుంటే..

(మొదటిపేజీ తరువాయి)

బదిలీ చేయాలని కోరుతూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. వ్యక్తుల కోసం ఉద్దేశించిన రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద రిట్ పిటిషన్‌ను మీరెలా దాఖలు చేస్తారంటూ ఈడీని జస్టిస్ అభయ్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 32వ అధికరణ రాజ్యాంగ పరిష్కారాల హక్కుకు హామీ కల్పిస్తుంది. తమ ప్రాథమిక హక్కులు ఉల్లంఘించబడినట్లైతే సుప్రీం కోర్టును పరిష్కారం కోరడానికి వ్యక్తులకు సాధికారత కల్పిస్తోంది. తమ హక్కుల అమలు కోసం నేరుగా సుప్రీంను ఆశ్రయించేందుకు వారిని అనుమతిస్తోంది. సుప్రీం బెంచ్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు అనుమతి కోరారు. ఈడీకి కూడా ప్రాథమిక హక్కులు వున్నాయని వ్యాఖ్యానించారు. ఈడీకి ప్రాథమిక హక్కులు వుంటే అది ప్రజల ప్రాథమిక హక్కులు గురించి కూడా ఆలోచించాలని బెంచ్ వ్యాఖ్యానించింది. ఆ తర్వాత పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి రాజును కోర్టు అనుమతించింది. చత్తీస్‌గఢ్‌లోని కేసులో మాజీ ఐఏఎస్ అధికారి అనీల్ తుటేజ తనకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను దుర్వినియోగం చేశారని ఈడీ గతేడాది పేర్కొంది. చత్తీస్‌గఢ్‌లోని కొన్ని రాజ్యాంగ శక్తులు హైకోర్టున్యాయమూర్తితో టచ్‌లో వుంటూ మనీ లాండరింగ్ కేసులోని నిందితులకు న్యాయపరమైన ఉపశమన కలిగేలా చూస్తున్నారంటూ ఈడీ ఇటీవల దిగ్భ్రాంతికరమైన విషయాలను వెల్లడించింది. ఈనేపథ్యంలో ఆ కేసును చత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని కోరింది.

జాబ్‌మేళాలో తోపులాట

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు. దాంతో నిరుద్యోగులు ఒక్కసారిగా గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్లే క్రమంలో తోపులాట జరిగి పలువురు గాయపడ్డారు. అనంతరం మెగా జాబ్‌మేళాను మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ మేళాకు 23,238 మంది నిరుద్యోగులు హాజరు కాగా 5,631 మందికి మంత్రి సురేఖ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు ధనసరి సీతక్క (అనసూయ), కొండా సురేఖ మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని, ఉద్యోగం చేస్తూనే పట్టుదలతో మరో ఉద్యోగావకాశం కోసం ప్రయత్నించాలని అన్నారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యను పారదోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాబ్ మేళాకు ఊహించిన దాని కంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. జాబ్‌మేళాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సొంత ఊరు దాటితేనే భవిష్యత్ బంగారం అవుతుందన్నారు. ఉద్యోగాలు పొందిన వారు అంకితభావంతో పనిచేయాలన్నారు. కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో పదివేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 60 వేల ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా మరిన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. ఇలాంటి జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని, అవకాశాలు వస్తే వాటిని వదులు కోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని నానాజీ వాకాడే, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబానీ, ఖుస్రు పాషా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జీతాలివ్వాలి : టీఎంఎస్టీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జనవరి నుంచి వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్టీఏ) రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు తెలిపారు. వారికి వెంటనే జీతాలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న 194 మోడల్ స్కూళ్లలో సుమారు 776 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని వివరించారు. వారంతా చిన్న ఉద్యోగులనీ, వారికిచ్చే వేతనం అతి తక్కువ అని తెలిపారు. మూడు నెలల నుంచి వేతనాలు అందకపోవడం వల్ల కుటుంబ పోషణ కష్టమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ ఖర్చుల కోసం అప్పులు చేస్తున్నామంటూ ఆందోళన చెందుతున్నారని వివరించారు. వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. రెగ్యులర్ టీచర్స్‌కు రావాల్సిన డీఏ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



తునికి పండ్ల తళుకులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తునికి ఆకే కాదు.. పండ్లు కూడా అడవి బిడ్డలకు ఆసరా అవుతున్నాయి. వేసవి ఉపాధి మార్గంగా.. ఆదాయ వనరులుగా ఆదుకుంటున్నాయి. మండు వేసవిలో ఆకుతో లబ్ధి పొందుతున్న గిరిజనులు.. నెల రోజులుగా ఈ పండ్లూ అమ్ముకొని జీవిస్తున్నారు. అడవిలో చెట్లపై పక్వానికి వచ్చిన కాయలను గడ్డిలో మాగబెట్టి పండ్లయ్యాక తీసుకొచ్చి పట్టణాల్లో విక్రయిస్తున్నారు. ఒక్కో గిరిజనుడు 20 నుంచి 30 కేజీల పండ్లను అమ్ముతున్నాడు. కొందరు రోడ్ల వెంబడి విక్రయిస్తు న్నారు. కిలో రూ.100 చొప్పున లభిస్తున్నాయి. రసాయనాలు వినియోగించని అత్యంత పోషక విలువలున్న శ్రేష్టమైన తునికి పండ్లను పట్టణవాసులు ఆదరిస్తూ కొంటున్నారు. రోజుకు ఒక్కో ఆదివాసీ గిరిజనుడు పది కేజీలకు పైగా విక్రయించి రూ.వెయ్యికి పైగా ఆదాయం పొందుతున్నాడు.

తునికి పండు ప్రత్యేకతలే వేరు

తునికి పండు విలువ తెలిసినవారు, రుచి చూసినవారు మళ్లీ మళ్లీ తినాలనుకుంటారు. చెప్పుకుంటూ పోతే ఈ పండు ప్రత్యేకతే వేరు. నెలన్నర రోజులు (మార్చి మూడోవారం నుంచి ఏప్రిల్ వరకు) మాత్రమే లభించే ఈ పండ్ల చెట్లను ఎవరూ పెంచరు. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడమూ ఉండదు. అడవిలో మాత్రమే లభించే తునికి పండ్లను గిరిజనులు సేకరిస్తారు. అధిక పోషక విలువలు, ఫైబర్ కలిగిన తునికి పండ్లు పూర్తి ప్రకృతి ప్రసాదించిన వరమని, ఈ పండ్లు అమూల్యమని వైద్యులు చెబుతున్నారు. అడవిలో మాత్రమే ఉండే తునికి చెట్లకు రసాయనిక ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయటం ఉండదు. పూర్తి సహజసిద్ధమైనవి. పండు పైభాగంలో గట్టిగా ఉంటుంది. పండిన తరువాత ఈ పైభాగాన్ని తేలికగా తీసేయొచ్చు. లోపల గుజ్జు, గింజలు ఉంటాయి. ఈ గుజ్జు రుచి అద్భుతంగా ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

తునికి పండ్లలో పోషకాలు..

తునికి పండ్లు (టెండూ పండ్లు) అడవుల్లో సహజంగా లభిస్తాయి. దీనిలో అనేక పోషక విలువలున్నాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిం చడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని చెబుతుం టారు. డయాబెటిస్ ఉన్నవారికి సహాయ పడతాయి. పండ్లలో యాంటీఆక్సి డెంట్లు ఉండటం వల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇదీ జుట్టుకూ మేలు. జీర్ణక్రియకూ సహాయపడుతుంది. శరీరంలోని హానికరమైన టాక్సిన్లను తొలగిం చడంలోనూ ఈ పండు తోడ్పడుతుంది.

తునికి పండ్ల సేకరణ కష్టం

అనూష, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ ఆదివాసి గ్రామం. నేను నర్సింగ్ పూర్తి చేశాను. ప్రతి వేసవిలో తునికి పండ్ల సేకరణ చేపడుతాం. ఇది ఎంతో కష్టతరమైన ప్రక్రియ. ఎండలో అడవంతా తిరగాలి. రోజంతా ఎండలో కూర్చుని అమ్మితే రూ.500కు మించి రావడం లేదు.

అడవి బిడ్డలకు వేసవి ఆదాయ వనరు

పట్టణాల్లో ప్రకతి ప్రసాదంగా కొనుగోళ్లు

రసాయనాలు లేని పోషక విలువల పండు


కిలో రూ.50 చొప్పున విక్రయం

ఏడాదిలో నెలన్నర రోజులు మాత్రమే లభ్యం

అటవీ నగర పట్టణాల్లో ఎక్కువగా విక్రయం

ప్రస్తుతం తునికి పండ్లు రాష్ట్రంలో అటవీ ప్రాంతం ఉన్న అన్ని నగరాల్లోనూ లభిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, మణుగూరు, భద్రాచలం, చర్ల, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం జిల్లాలోని కారేపల్లి తదితర ప్రాంతాల్లోని ప్రధాన రోడ్డు మార్గాల్లో విరివిగా విక్రయిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కువగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోని అటవీప్రాంతాల్లో తునికి పండ్లు లభిస్తున్నాయి. ఈసారి వర్షాలు విస్తారంగా కురవటంతో పంట బాగా వచ్చిందని గిరిజనులు చెప్తున్నారు. కానీ దీన్ని సేకరించడం ఒకింత కష్టతరమేనంటున్నారు. తునికి కాయలను తీసుకొచ్చిన తర్వాత మాగబెట్టేందుకు రెండ్రోజులు పడుతుంది. ఆ తర్వాత బస్సులో తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. రోజంతా అమ్మితే రూ.500 వరకు ఆదాయం లభిస్తుందని చెబుతున్నారు. పురుషులు వీటిని సేకరిస్తే మహిళలు ఉచిత బస్సు సౌకర్యం నేపథ్యంలో ఎక్కువగా వీటిని విక్రయిస్తున్నారు.

భార్యా భర్తలకు సంబంధించిన విషయాల్లో ఇతరుల ప్రమేయం అవసరమా లేదా? ఒక వేళ ఉన్నా ఎంత వరకు ఉండాలో అంత వరకే ఉండాలి. అలా కాదు అని ప్రతి విషయంలో కలగజేసుకుంటే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. దాంతో సమస్యలు మరింత ఎక్కువవుతాయి. వాళ్ళు కూడా తమ విషయాలు మరొకరితో చెప్పకునే ముందు వారికి ఎంత వరకు చెప్పాలో అంతే చెప్పాలి. అది కూడా ఒకటికి రెండు సార్లు ఆలోచించి పంచుకోవాలి. అలా కాకుండా అన్ని విషయాలు ఇతరులకు చెప్పకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ఉదాహరణే ఈ వారం ఐద్వా అదాలత్...



ఇతరుల జోక్యం అవసరమా..?

ఐద్వా అదాలత్
సెల్ : 9490098024

లతకు ఆకాష్‌తో పెండ్లి జరిగి పదేండ్లు అవుతుంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈ పదేండ్లలో భార్యా భర్తల మధ్య బంధం ఎలాగుంది అంటే బాగానే ఉందని చెప్పలేము, అలాగని బాగోలేదని కూడా చెప్పలేము. ఎందుకంటే వాళ్ళ సంతోషంగా ఉంటే ఇక్కడి వరకు వచ్చే వారు కాదు కదా! ఆకాశ్ తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని భార్యతో కాకుండా ఇతరులతో చెబుతుంటాడు. లతతో తనకు ఎలాంటి సమస్య వచ్చినా వాటి గురించి కూడా వేరే వాళ్లకు చెబుతుంటాడు. ఆ విషయాలన్నీ వాళ్ల వచ్చి లతకు చెబుతారు. వాళ్ల వచ్చి చెప్పే వరకు ఆకాష్‌కు ఏం కావాలో లతకు తెలిసేది కాదు. ఆ మూడో వ్యక్తి కుటుంబంలో ఒకరు అయితే పెద్దగా ఇబ్బందులు ఏమీ వుండేవి కావు. కానీ అలా కాకుండా అతను స్నేహితులతో మాట్లాడడం, వాళ్ల వచ్చి 'మీరు ఆకాష్‌ను సరిగ్గా చూసుకోవడం లేదు. పెండ్లి జరిగి పదేండ్లు అయినా ఇంకా మేము వచ్చి ఈ విషయాలు చెప్పడం ఏం బాగోలేదు. కానీ మాట్లాడక తప్పడం లేదు. మీలో మార్పు వస్తుందని ఆకాష్‌తోపాటు మేము కూడా ఎదురు చూస్తున్నాము. కానీ మీలో ఎలాంటి మార్పూ లేదు. పైగా మీ వల్ల ఆకాష్ రోజురోజుకు కుంగిపోతున్నాడు. అతనికి ఇక మీతో కలిసి ఉండటం ఇష్టం లేదు. విడిపోవాలని అనుకుంటున్నాడు. వారం పది రోజుల్లో నోటీసులు పంపిస్తా డంటా. అందుకే మేము ఈలోపు మీతో మాట్లాడాలని వచ్చాము. భార్యాభర్తలు విడిపోతుంటే భరించలేక మేము మీతో ఈ విషయాలన్నీ చెబుతున్నాం' అని చెప్పారు.

'అసలు సమస్య ఏంటీ? ఎందుకు అతను నా నుండి విడిపోవాలని అనుకుంటున్నారు' అనే విషయం నాకు తెలియాలి కదా! ఆకాష్ ఇంటికి వచ్చిన తర్వాత లత అడిగితే నోరు తెరిచి సమాధానం చెప్పడు. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో అర్థం కాక ఆమె ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

> 'మీ ఇద్దరి మధ్య సమస్యకు కారణం మనసు విప్పి మాట్లాడుకోకపోవడం. మీరు కేవలం భార్యాభర్తలు మాత్రమే కాదు. తల్లిదండ్రులు కూడా. ఆ విషయం మర్చిపోతున్నారు. మీరిద్దరూ విడిపోతే పిల్లల పరిస్థితి ఏంటీ?

మేము విషయం తెలుసుకుందామని ఆకాష్‌కు ఫోన్ చేసి పిలిపిస్తే అతను చెప్పింది ఏంటంటే... 'లతకు ఒక్క పని కూడా సరిగ్గా రాదు. వంట చేయడానికి చాలా టైం తీసుకుంటుంది. ఈ విషయం మా అమ్మకు, అక్కకు చెబితే మెల్లిగా నేర్చుకుంటుందిలే అంటారు. అంతే కానీ ఆమెను గట్టిగా అస్సలు అడగరు. అమ్మ చాలా సార్లు లతకు ఇంటి పనిలో, వంట పనిలో సాయం చేస్తుంది. నేర్పించడానికి ప్రయత్నం చేసింది. ఇప్పుడు కాస్త పర్వాలేదు. ఇల్లు శుభ్రంగా పెట్టుకోదు. అందుకే ఒక పనమ్మాయిని పెట్టుకున్నాము. ఇక ఆమెకు వుండేది ఒక్క వంట పని మాత్రమే. అది కూడా సరిగ్గా చేయదు. ఆఫీస్ నుండి 7 గంటలకు ఇంటికి వస్తుంది. రాగానే పని మొదలుపెట్టదు. కొద్ది సేపు కూర్చొని టీ తాగి పిల్లల హెూం వర్క్‌లో సాయం చేసి మెల్లిగా అప్పుడు వంట చేస్తుంది. పిల్లలు తిని 9 గంటలకు పడుకుంటారు. పిల్లలను ఎనిమిది గంటల కల్లా పడుకోబెట్టమని నేను ఎన్నో సార్లు చెప్పాను. అయినా నా మాట వింటే కదా! ఈ విషయాలే నా స్నేహితులతో పంచుకుంటాను. ఇద్దరం కలిసి ఎక్కడికైనా బయటకు వెళదామంటే రాదు. ఆఫీసుకు సెలవు, పిల్లలకు సెలవు ఉన్న రోజుల్లోనే వెళదామంటుంది. ఈ విషయమే అక్కతో చెప్పాను. ఆమె వచ్చి చెప్పినా వినదు. ఇంటి కోడలు ఇంటి ఆడపడుచు చెప్పిన మాట వినాలి కదా! అయినా మా అక్క నాకు కాకుండా ఆమెకే సపోర్ట్ చేస్తుంది. ఇంట్లో ఏ ఒక్కరూ నాకు సపోర్టు చేయరు. అమ్మా, అక్కా చివరకు పిల్లలు కూడా ఆమెకే సపోర్ట్. అందుకే నేను నా బాధలు నా స్నేహితులకు చెప్పుకుంటాను. లత మాత్రం నన్ను అర్థం చేసుకోవడం లేదు. అందుకే ఆమెక విడాకులిచ్చి నేను చెప్పినట్టు వినే ఆమెను పెండ్లి చేసుకుందామనుకుంటున్నాను' అన్నాడు.

దానికి లత 'ఆకాష్ నాతో అస్సలు ఏమీ మాట్లాడడు. మా అత్తయ్యనే ఇంట్లో వంట చేయడం గురించి, ఏదైనా పని గురించి నాతో మాట్లాడుతుంది. ఆకాష్ మాత్రం నాకు అది నచ్చలేదు, ఇదైతేనే ఇష్టం అని నాతో ఎప్పుడూ చెప్పలేదు. బయటకు ఎక్కడికైనా ట్రిప్ ప్లాన్ చేసేటప్పుడు ముందు నాకు చెబితే కదా ఆఫీస్‌లో లీవ్ తీసుకోడానికి. కానీ నాకు ముందు చెప్పడు. అలాంటప్పుడు నాకు సెలవులు ఎలా ఇస్తారు. ఇలా నాతో ఏమీ చెప్పకుండా అన్నీ తన స్నేహితులకు చెప్పుకుంటే నాకెలా అర్థమవుతుంది. పెండ్లయి పదేండ్లు అవుతుంది. ఇప్పటి వరకు ఆయన ఇష్టాఇష్టాలు కూడా నాకు తెలియదు. ఏ విషయం అయినా వాళ్లకు చెబుతాడు. చివరకు మా ఫిజికల్ లైఫ్ గురించి కూడా తన స్నేహితులతో పంచుకుంటున్నాడు. ఆ విషయంలో అయినా నా ఇష్టం గురించి అడగడు. అసలు ఆయనకు నేనొకదాన్ని ఇంట్లో ఉన్నాననే విషయమే తెలుసో లేదో నాకు అర్థం కావడం లేదు. ఇలా ఇబ్బందులు పడుతూ విడాకులు తీసుకోవల్సింది నేను కదా! కానీ ఆయన నా నుండి విడిపోతా అంటున్నాడు. ఈ విషయం కూడా తన స్నేహితులు చెబితేనే నాకు తెలిసింది. నేనంటే ఆయనకు చాలా చులక భావం. ఇలాంటి వ్యక్తితో ఉండటం చాలా కష్టం. అందుకే ఆయన అడిగినట్టు విడాకులు ఇచ్చి నా బతుకు నేను బతుకుతాను' అంది.

> విడిపోవడం అంటే అంత తేలియకైనా విషయం కాదు. మీరు కాస్త అర్థం చేసుకొని ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకుంటే కలిసి ఉండడంలో ఉండే ఆనందం ఏంటో మీకు తెలుసుకుంది

ఇద్దరి మాటలు విన్న తర్వాత కూర్చోబెట్టి 'మీ ఇద్దరి మధ్య సమస్యకు కారణం మనసు విప్పి మాట్లాడుకోకపోవడం. మీరు కేవలం భార్యాభర్తలు మాత్రమే కాదు. తల్లిదండ్రులు కూడా. ఆ విషయం మర్చిపోతున్నారు. మీరిద్దరూ విడిపోతే పిల్లల పరిస్థితి ఏంటీ? ఆకాష్ ముందు మీరు మీ భార్యతో ఎలాంటి సమస్య వచ్చినా ఆమెతోనే చెప్పండి. ఆమెకు చెప్పడం రాకపోతే మా దగ్గరకు రండి. అంతే కానీ స్నేహితులతోనో, మీ అక్కతోనే ఇక చెప్పకండి. దీని వల్ల మీ మధ్య సమస్యలు మరింత పెరుగుతాయి. నాలుగ్గోడల మధ్య ఉండాల్సిన విషయాలు బయటి ప్రపంచానికి తెలిసిపోతే మీకు సమాజంలో విలువ ఉండదు. మీ స్నేహితులకు చెబితే మీపై జాలి పడతారని మీరు అనుకుంటు న్నారు. కానీ అదే పనిగా మీ వ్యక్తిగత విషయాలు చెబితే మీరు వాళ్లకు చులకనైపో తారు. విడిపోవడం అంటే అంత తేలికైన విషయం కాదు. మీరు కాస్త అర్థం చేసుకొని ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకుంటే కలిసి ఉండడంలో ఉండే ఆనందం ఏంటో మీకు తెలుస్తుంది' అని చెప్పాము.

అలాగే లతతో 'మీ భర్త ఇష్టాయిష్టాలు తెలుసుకోవల్సిన బాధ్యత నీకు ఉంది. మీ అత్త గారిని, మీ ఆడపడుచును అడిగి ఆకాష్ ఇష్టా లేంటే తెలుసుకోవల్సిన అవసరం నీకు ఉంది. అప్పుడు అతనికి నచ్చింది చేసి పెట్టొచ్చు. అతను మీతో మాట్లాకపోతే మీరే మాట్లాడించే ప్రయత్నం చేయండి. పదేండ్ల నుండి కలిసి ఉంటున్నారు. ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చారు. ఇద్దరూ ఆ మాత్రం మాట్లాడుకోకపోతే ఎలా? అనవసరంగా ఏవేవో ఊహించుకుని సంసారాన్ని చేతులారా పాడుచేసుకోవద్దు' అని సర్ది చెప్పి పంపించాము.

- వై వరలక్ష్మి, 9948794051

సమతుల్యంగా ఉండాలంటే..!

హార్మోన్ల అసమతుల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటోన్న సమస్య. దీని కారణంగా నెలసరి-ప్రత్యుత్పత్తి సమస్యలే కాదు.. జీర్ణ సంబంధిత సమస్యలు, బరువు పెరగడం, శక్తి కోల్పోవడం, మానసిక సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలు.. వంటివి తలెత్తుతాయి. అయితే ఇన్ని అనారోగ్యాలకు కారణమయ్యే హార్మోన్లను తిరిగి సమతుల్యం చేసుకోవాలంటే.. ఆహారమే కాదు.. మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.



ఎండ పొడ.. తగలాల్సిందే!

నిద్ర లేచీ లేవగానే చాలామంది చేసే పని.. మొబైల్ పట్టుకోవడం. దీనివల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్. ఉదయాన్నే ఒత్తిడి దరిచేరితే.. ఇక ఆ రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుంది. కాబట్టి.. అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే, ఇటు హార్మోన్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలంటే లేలేత ఎండలో ఓ అరగంట గడపమంటున్నారు నిపుణులు. ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి.. భౌతిక, మానసిక, ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుంది. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే అవకాశం ఉంటుంది.. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక.. వంటివి చేస్తే మరీ మంచిది.

చెప్పుల్లేకుండా.. కాసేపు!

అడుగు తీసి బయటపెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు చాలామంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుం దంటున్నారు నిపుణులు.

ఈ వ్యాయామాలు చేస్తున్నారా?

రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువులెత్తడం, కార్డియో వ్యాయామాలు హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయి. ఇటు శారీరక ఫిట్‌నెస్, అటు హార్మోన్ల ఆరోగ్యాన్నీ మెరుగుపరచుకోవచ్చంటున్నారు.

సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త పూలే

(మొదటిపేజీ తరువాయి)

గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రఘన్యుడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసి, జనాభా ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించిన మహనీయుడు పూలేనన్నారు. అయితే దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, మతతత్వ పార్టీలు సామాన్యులకు విద్య, ఉపాధి దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నాయని తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. మతాన్ని రెచ్చగొడుతూ పిల్లలకు విద్యను దూరం చేయాలనే కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూలే ఆశయాలకు అనుగుణం గా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, డీజీ నరసింహారావు, రమణ, సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల కన్నా కాసులే మిన్న

న్యూఢిల్లీ: రైళ్లలో సీనియర్ సిటీజన్లకు రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ నేపథ్యంలో 2020 మార్చి 20 నుంచి సీనియర్ సిటీజన్లకు రాయితీని ఎత్తివేశారు. అప్పటి నుంచి సీనియర్ సిటీజన్ల క్యాటగిరీలో అంటే గత ఐదేండ్లలో రైల్వే శాఖకు అదనంగా రూ. 8,913 కోట్ల ఆదాయం వచ్చినట్టు తేలింది. సమాచార హక్కు చట్టం కింద సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటా నుంచి ఈ సమాచారాన్ని సేకరించారు. రైల్వేశాఖకు చెందిన టికెట్లు, ప్రయాణికుల వివరాలను సీఆర్ఐఎస్ మెయింటైన్ చేస్తోంది.

కనికరంలేని మోడీ సర్కార్..

రైల్వే శాఖ ప్రతి ప్రయాణికుడిపై 46 శాతం రాయితీ ఇస్తోందని మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. 2020, మార్చి 20 కన్నా ముందు.. రైల్వే టికెట్లపై 60 ఏండ్లు నిండిన పురుషులు, ట్రాన్స్‌జెండర్లకు 40 శాతం రాయితీ, 58 ఏండ్లు దాటిన మహిళలకు 50 శాతం రాయితీ కల్పించేవారు. సీఆర్ఐఎస్ డేటా ప్రకారం మార్చి 20, 2020 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు 31.25 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు రైళ్లలో ప్రయాణించారు. రాయితీ ఎత్తివేయడంతో ఆ ప్రయాణికుల నుంచి రూ. 8913 కోట్ల ఆదాయం వచ్చినట్టు ఆర్టీఐ సమాచారం ద్వారా వెల్లడైంది. గత ఐదేండ్లలో 18.2 కోట్ల మంది పురుషులు, 13.06 కోట్ల మంది మహిళలు, 43 వేల మంది ట్రాన్స్‌జెండర్ ప్రయాణికులు సీనియర్ సిటిజన్ కోటాలో ప్రయాణించినట్టు తెలిసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ వేసిన పిటిషన్ ఆధారంగా ఈ సమాచారం బహిర్గతమైంది. పురుష ప్రయాణికుల ద్వారా 11,531 కోట్లు, మహిళా ప్రయాణికుల ద్వారా 8,599 కోట్లు, ట్రాన్స్‌జెండర్ల ద్వారా రూ.28 లక్షల ఆదాయం వచ్చింది. ఈ మొత్తం ఆదాయం రూ.29 వేల కోట్లు దాటింది. అయితే పురుషులకు చెందిన 40 శాతం, మహిళలకు చెందిన 50 శాతం రాయితీ తీస్తే ఆ మొత్తం అమౌంట్ నుంచి రూ.8913 కోట్లు సీనియర్ సిటిజన్ కోటా నుంచి వచ్చినట్టు అవుతుందని చంద్రశేఖర్ తెలిపారు.

ఆర్టీసీలో కండక్టర్ల కొరత

హైదరాబాద్ రీజియన్‌లో 265 మంది...

సికింద్రాబాద్ రీజియన్‌లో 258 మంది కొరత

డిప్యుటేషన్‌పై ఉన్నవాళ్లంతా రీజియన్లలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో కండక్టర్ల కొరత తీవ్రమైంది. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కండక్టర్ల కొరత ఆర్టీసీని వేధిస్తుంది. హైదరాబాద్ రీజియన్‌లో 265 మంది, సికింద్రాబాద్ రీజియన్‌లో 258 మంది కండక్టర్ల కొరత ఉన్నట్టు ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది. వేసవి సెలవుల దృష్ట్యా ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో బస్‌భవన్ సహా ఇతర ప్రాంతాల్లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న కండక్టర్లు అందరూ తమ సొంత రీజియన్లలో రిపోర్టు చేయాలని చీఫ్ పర్సనల్ మేనేజర్ శుక్రవారం సర్క్యులర్ జారీ చేశారు. బస్‌భవన్, ఆర్టీసీ కాల్‌సెంటర్, హకీంపేట శిక్షణా కేంద్రంలో మొత్తం 67 మంది కండక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా తమ సొంత రీజియన్లలో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్

ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి

ఎన్‌హెచ్‌ల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి :

ఆర్ఆర్ఆర్, ఎన్‌హెచ్‌లపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వచ్చే వందేండ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో సీఎం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలనీ, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదిక తయారీని వేగవంతం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) పంపించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయనీ, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో రైతులతో మాట్లాడి భూసేకరణ పూర్తి చేయాలని సీఎం తెలిపారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలనీ, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, చీఫ్ ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.

కంచ గచ్చిబౌలి భూముల స్కాంలో బీజేపీ ఎంపీ హస్తం

(మొదటిపేజీ తరువాయి)

భూమిగానే గుర్తించాలని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అలాంటి భూముల లెక్కలు తీయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది పాయింట్ ఫోర్ క్యానపీ ఉన్న భూమి కచ్చితంగా అటవీ భూమే. 1980 ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం అటవీ భూములను తాకట్టుపెట్టే లేదా అమ్మే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు" అని కేటీఆర్ అన్నారు. భూ స్కాంలో ఒక బీజేపీ ఎంపీ హస్తం ఉందని కేటీఆర్ విమర్శించారు. "ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ ప్రయివేట్ లిమిటెడ్ అనే బ్రోకర్ కంపెనీని తీసుకొచ్చి సదరు బీజేపీ ఎంపీ ఈ కాన్సెప్ట్‌ను చెప్పారు. ఎఫ్ఆర్‌బీఎంను బైపాస్ చేసి డబ్బులు తీసుకొస్తామని చెప్పి అందుకు కమిషన్ ఇవ్వాలని ఆ కంపెనీ కోరింది. సదరు కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.169 కోట్ల లంచం చెల్లించింది. ఆ తరువాత బీకన్ ట్రస్టీషిప్ అనే కంపెనీని ముందు పెట్టి మోసానికి పాల్పడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే రూ.75 కోట్లకు ఒక ఎకరం చొప్పున ఆ 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయి స్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చింది. కానీ ఆ భూమిని ఏలియనైజేషన్ చేయలేదు. సేల్ డీడ్ చేయలేదు. మ్యూటేషన్ కూడా చేయలేదు. అంటే ప్రభుత్వానికి ఆ భూమిపై ఓనర్‌షిప్ రాలేదన్నట్టే. టీజీఐఐసీకీ ఆ భూములపై యాజమాన్య హక్కు లేదు. తనది కాని భూమిని బ్రోకర్ కంపెనీ మాట విని తాకట్టు పెట్టింది. ఎలాంటి వెరిఫికేషన్ చేయకుండా బ్యాంకు రూ.పదివేల కోట్ల డబ్బులు చెల్లించింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రకారం కంచ గచ్చిబౌలి ఏరియాలో గజం విలువ రూ.26,900 కోట్లు మాత్రమే. 400 ఎకరాలకు 5,239.84 కోట్లు మాత్రమే. కానీ రెవెన్యూ శాఖ మాత్రం ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని చెప్పుకుంది. ప్రభుత్వం, బ్రోకర్ సంస్థ, బ్యాంకు కుమ్మక్కై ఆ భూమికి లేని విలువను ఉన్నట్టుగా చూపించి రూ.10వేల కోట్ల లోన్ తీసుకున్నారు. రిజర్వ్ బ్యాంకును, బ్యాంకులను, దేశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసింది. రూ. 75 కోట్లు ఎకరమని జూన్‌లో జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల తర్వాత మళ్లీ ఇంకో సంస్థతో నవంబర్ 23న కొత్త వాల్యుయేషన్ తీసుకొచ్చి ఎకరం రూ. 52 కోట్లు మాత్రమే అని రిపోర్ట్ తయారు చేసింది. ఐదు నెలల కాలంలో రూ. 25 కోట్ల విలువ ఎందుకు తగ్గింది? ఆ తర్వాత బహిరంగ మార్కెట్లో రిలయబుల్ వ్యాల్యూ అసెస్మెంట్ అని ఎకరాకు రూ.41.6 కోట్లు మాత్రమే అని ప్రభుత్వం ప్రకటించింది. ఇలా 400 ఎకరాల భూమి విలువను రూ.30 వేల కోట్ల నుంచి రూ. 16,640 కోట్లకు ప్రభుత్వం కుదించింది. అదే బ్యాంకరు, అదే బ్రోకర్ని అడ్డం పెట్టుకొని ఆ భూములను తమ మనుషులకు అడ్డికి పావుసేరుకు అమ్మడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు" అని కేటీఆర్ ఆరోపించారు. ఈ స్కాంలో హస్తమున్న బీజేపీ ఎంపీ పేరును త్వరలోనే బయట పెడతామని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కోర్టుకు పోతామని హెచ్చరిం చారు. బీఆర్ఎస్ తరఫున ప్రధానమంత్రితో పాటు ఆర్థిక శాఖ మంత్రిని కలిసి అవినీతిపై ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు.

పూలే మార్గం అందరికి ఆచరణీయం

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏ. రాజశేఖర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్‌కుమార్, రాష్ట్ర మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ)చైర్మెన్‌గా మరో రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ నియమితుల య్యారు. హెచ్ఆర్సీ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి.కిషోర్‌లను ప్రభుత్వం నియమించింది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మెన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నెల ఐదున సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన సెలక్షన్ కమిటీ తాజాగా వీరి పేర్లను ఖరారు చేసింది.

జస్టిస్ ఏ.రాజశేఖర్‌రెడ్డి ప్రొఫైల్

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సిర్సనగండ్లలోని సాధారణ వ్యవసాయ కుటుంబంలో 1960, మే 4న జన్మించారు. తల్లిదండ్రులు జయప్రద, రామానుజరెడ్డి. హైదరాబాద్‌లోని ఏవీ కాలేజీ నుంచి పట్టభద్రులైన ఆయన కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో బంగారు పతకం పొందారు. 1985, ఏప్రిల్‌లో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయ్యారు. 2004లో కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, 2005లో అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, సర్వీస్ ట్యాక్స్‌కు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా పని చేశారు. 2013, ఏప్రిల్ 12న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2022, ఏప్రిల్‌లో పదవీ విరమణ చేశారు.

జస్టిస్ షమీమ్ అక్తర్ ప్రొఫైల్

నల్లగొండ జిల్లాలో 1961, జనవరి 1న రహీమున్నీసా బేగం, జాన్ మహమ్మద్‌కు షమీమ్ అక్తర్ జన్మించారు. నల్లగొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకామ్ చదివారు. నాగ్‌పూర్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా నుంచి న్యాయపట్టా పొందారు. 1996లో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని పీజీ కాలేజ్ ఆఫ్ లా నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2006లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. 2002లో నల్లగొండ జిల్లా, సెషన్స్ జడ్జిగా, తర్వాత పలు కోర్టుల్లో పనిచేశారు. హైకోర్టులో రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)గా పనిచేశారు. 2017లో హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. 2022 డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు.

భారత్ నుంచి వంద మంది

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ స్పైవేర్ పెగాసస్ అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. భారత్‌తో పాటు పలు దేశాల్లోని పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులను పెగాసస్ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ స్పైవేర్ వినియోగంతో పలువురు ఫోన్లు హ్యాక్ అయ్యాయని, వారిపై 'అనధికారిక' నిఘా జరిగిందని ఆందోళనలు వెలువడ్డాయి. దీనిపై పెగాసస్‌ను తయారు చేసే ఇజ్రాయెల్ ఎన్ఎస్ఓ గ్రూపు టెక్నాలజీస్, 'మెటా'కు చెందిన వాట్సప్ మధ్య అమెరికా న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోంది. యూఎస్ కోర్టులో కొత్త చట్టపరమైన దాఖలును ఉటంకిస్తూ 'మీడియానామా' ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ఈ సమాచారం ప్రకారం.. 2019 వాట్సప్ హ్యాకింగ్ ప్రచారంలో ఇజ్రాయెల్ స్పైవేర్ పెగాసస్ ఉపయోగించి లక్ష్యంగా చేసుకున్న 1223 మందిలో వంద మంది భారత్‌లో ఉన్నారు. ఏప్రిల్ 2019 నుంచి మే 2019 మధ్య రెండు వారాల వ్యవధిలో 1400 మంది వాట్సప్ వినియోగదారులపై ఎన్ఎస్ఓ గ్రూపునకు చెందిన స్పైవేర్ ఉపయోగించబడిందని 'వాట్సప్' ఆరోపించింది. 2019లో తన స్పైవేర్ పెగాసస్‌ను ఉపయోగించి.. 1400 వాట్సప్ ఖాతాలపై అనధికార నిఘాకు ఎన్ఎస్ఓ గ్రూపు బాధ్యత వహిస్తుందని గతంలో యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు తీర్పునిచ్చింది. ఎన్ఎస్ఓ గ్రూపు వాట్సప్‌నకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని ప్రత్యేక విచారణలో నిర్ణయిస్తారని సమాచారం. పైన తెలిపినట్టు రెండు వారాల వ్యవధిలో పెగాసస్ ఉపయోగించి లక్ష్యంగా చేసుకున్న వ్యక్తుల సంఖ్యను దేశాలవారీగా వాట్సప్ జాబితా చేసింది. పెగాసస్ బాధిత వాట్సప్ వినియోగదారులు ప్రపంచవ్యాప్తంగా 51 దేశాలలో ఉన్నారు. ఈ జాబితాల్లో మెక్సికో ముందున్నది. 456 మందిని ఎన్ఎస్ఓ పెగాసస్ టార్గెట్‌గా చేసుకున్నది. ఇక తర్వాతి స్థానంలో భారత్ ఉన్నది. ఈ టార్గెట్‌లో భారత్ నుంచి వంద మంది ఉన్నారు. భారత్ తర్వాత.. బహ్రెయిన్ (82), మొరాకో (69), పాకిస్థాన్ (58), ఇండోనేషియా (54)లు ఉన్నాయి. ఇక టర్కీ నుంచి 26 మంది, స్పెయిన్ నుంచి 21 మంది, ఫ్రాన్స్ నుంచి ఏడుగురిని ఈ స్పైవేర్ ద్వారా టార్గెట్ చేశారు. అయితే, 2019 వాట్సప్ హ్యాకింగ్ ప్రచారంలో లక్ష్యంగా చేసుకున్న వ్యక్తుల వివరాలు మాత్రం అస్పష్టంగా ఉన్నాయి. అయితే, మెటా వాదనలను ఎన్ఎస్ఓ తోసిపుచ్చినట్టు ఇజ్రాయెల్ వార్త సంస్థ ఒకటి వివరించింది. 2021 జులైలో 17 మీడియా సంస్థల బృందం, మానవ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ జరిపిన దర్యాప్తులో.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులపై అనధికారిక నిఘా కోసం పెగాసస్‌ను ఉపయోగిస్తున్నట్టు తేలింది. భారత్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, మాజీ ఎన్నికల కమిషనర్ అశోక్ లావాసా, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ, సీబీఐ మాజీ డైరెక్టర్ అలోక్ వర్మ వంటి వారు టార్గెట్ జాబితాలో ఉన్నట్టు ఇప్పటికే వెల్లడైన విషయం విదితమే. ఈ ఆరోపణలను భారత ప్రభుత్వం ఖండించింది. భారత్‌లో అక్రమ నిఘా సాధ్యం కాదని అప్పటి కేంద్ర సమాచార సాంకేతిక మంత్రి వైష్ణవ్ 2021 జులైలో పార్లమెంటులో తెలిపారు. అయితే, ఆరోపణలపై సుప్రీంకోర్టు ఒక నిపుణుల కమిటీని ఏర్పర్చింది. 2022 ఆగస్టులో ఈ ప్యానెల్.. 29 ఫోన్లకు గానూ ఐదింటిలో మాల్వేర్‌ను గుర్తించిందని కోర్టు వివరించింది. అయితే, విచారణకు కేంద్రంలోని మోడీ సర్కారు సహకరించలేదని ప్యానెల్ కనుగొన్న విషయాన్ని కూడా న్యాయస్థానం గమనించింది.

మూసీ పునరుజ్జీవ పనులు వేగవంతం చేయండి



సీఎం రేవంత్ ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్‌లో నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్‌తోపాటు మీరాలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కె. శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్‌తోపాటు మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. మీరాలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలనీ, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితోపాటు మీరాలం ట్యాంక్ వద్ద వివిధ చోట్ల ఐలాండ్‌లా ఉన్న మూడు ప్రాంతాలు పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.

సింగపూర్‌లోని గార్డెన్స్‌ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలు ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, హంపీ థియేటర్‌ను ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్‌తోపాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్టులు, హోటళ్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్‌లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

మీరాలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలనీ, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని సీఎం సూచించారు.

మీరాలం బ్రిడ్జితోపాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూపార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్‌మెంట్ ప్లాన్‌ను దృష్టిలో పెట్టుకొని జూపార్కును అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్నీ అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు.

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

ట్రిబుల్ ఆర్ పనులను వేగవంతం చేయాలి :

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఫ్యూచర్ సిటీ వరకు హైదరాబాద్ మెట్రో సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో మెట్రో విస్తరణపై సీఎం సమీక్షించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ఈ సందర్భంగా సీఎం అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్టు అధికారులు సీఎంకు వివరించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కి.మీమేర మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. దాదాపు 30వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని సూచించారు. అందుకవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలన్నారు. హెచ్ఎండీఏ, ఎఫ్ఎస్‌డీఏ (ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ) సంయుక్తంగా ఈ మెట్రో రూట్ విస్తరణ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా మొత్తం 76.4 కి.మీ విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డీపీఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించిందని తెలిపారు. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసిందని గుర్తు చేశారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలనీ, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులనూ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు.

ఐదు మ్యాచులు, నాలుగు పరాజయాలు, ఓ గెలుపు. ఐపీఎల్18లో సన్‌రైజర్స్ కథ ఇది. భారీ అంచనాలతో సీజన్‌ను మొదలెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తిగా నిరాశపరిచింది. బ్యాట్, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ చెత్త గణాంకాలను నమోదు చేసింది. సీజన్లో రెండో విజయం కోసం ఎదురుచూస్తున్న సన్‌రైజర్స్ నేడు బలమైన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది.


కథ మారుతుందా?

పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ ఢీ నేడు

విజయంపై కన్నేసిన ఆరెంజ్ ఆర్మీ

నవతెలంగాణ-హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతగడ్డపై మరో కీలక సమరానికి సిద్ధమైంది. వరుస పరాజయాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పాట్ కమిన్స్ సేన.. కాస్త విరామం తర్వాత మళ్లీ గ్రౌండ్‌లోకి అడుగుపెడుతోంది. తొలి మ్యాచ్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అదరగొట్టిన సన్‌రైజర్స్ ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచుల్లో తేలిపోయింది. జట్టులోని కీలక బ్యాటర్లు ఆత్మవిశ్వాసం కోల్పోయినట్టు కనిపిస్తుండగా.. నేడు ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. మరోవైపు పంజాబ్ కింగ్స్ నాలుగు మ్యాచుల్లో మూడింట విజయాలు సాధించిన మంచి ఫామ్‌లో ఉంది. సన్‌రైజర్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ నేడు రాత్రి 7.30 గంటలకు ఆరంభం.



బ్యాటర్లు మెరుస్తారా?

సన్‌రైజర్స్ సక్సెస్ ఫార్ములా టాప్ ఆర్డర్ బ్యాటింగ్ లైనప్‌పై ఆధారపడి ఉంది. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలు పవర్‌ప్లేలో పవర్‌ఫుల్ స్కోరు సాధించటం కీలకం. కానీ ఈ సీజన్లో ట్రావిషేక్ జోడీ అంచనాలను అందుకోలేదు. హెడ్ ఒకట్రెండు ఇన్నింగ్స్‌ల్లో మెరిసినా, ఆ తర్వాత డీలా పడ్డాడు. ఇషాన్ కిషన్ తొలి మ్యాచ్‌లో శతకబాదిన తర్వాతి మ్యాచుల్లో దారుణంగా తేలిపోయాడు. టాప్–3 బ్యాటర్లు పవర్‌ప్లేలోనే నిష్క్రమించటం సన్‌రైజర్స్ పతనానికి దారితీస్తోంది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి ఈ సీజన్లో తడబాటుకు గురవుతున్నాడు. బ్యాట్‌తో, బంతితో ఏమాత్రం ఆకట్టుకోవటం లేదు. హెన్రిచ్ క్లాసెన్ ధనాధన్‌పై ఎటువంటి అనుమానం లేదు. 15 ఓవర్ల తర్వాత క్రీజులోకి వస్తేనే క్లాసెన్ ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపించగలడు. కానీ వరుస వికెట్లతో క్లాసెన్ పవర్‌ప్లే ముగియగానే క్రీజులోకి అడుగుపెడుతున్నాడు. యువ ఆటగాడు అనికెత్ వర్మ నిలకడగా మంచి ఇన్నింగ్స్‌లు ఆడినా.. గత రెండు మ్యాచుల్లో తేలిపోయాడు. సొంతగడ్డపై నేడు బ్యాటర్లు సమిష్టిగా మెరిస్తే మరో భారీ స్కోరుపై కన్నేయవచ్చు. బౌలింగ్ విభాగంలో పాట్ కమిన్స్, మహ్మద్ షమి టైటాన్స్‌పై రాణించారు. మిడిల్ ఓవర్లలో సన్‌రైజర్స్ స్పిన్నర్లు సైతం మాయ చేయగలిగితే ఆరెంజ్ ఆర్మీకి నేడు ఎదురుండదు!.

పంజాబ్ కింగ్స్ శిబిరంలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బిగ్ ఇన్నింగ్స్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ సింగ్, శశాంక్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైశాక్‌లు కీలకం కానున్నారు. బ్యాట్‌తో, బంతితో సమిష్టిగా రాణిస్తూ అద్భుత విజయాలు సాధిస్తోన్న పంజాబ్ కింగ్స్ నేడు ఉప్పల్‌లోనూ అదే ఫార్ములాతో బరిలోకి దిగుతోంది.

పూజలు ఫలిస్తాయా?

సొంతగడ్డపై ఆడిన మూడు మ్యాచుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండింట పరాజయం చవిచూసింది. దీంతో ఆతిథ్య జట్టు విజయం సాధించేందుకు ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ ముంగిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యూరేటర్ చంద్రశేఖర్, గ్రౌండ్ సిబ్బంది నేడు మ్యాచ్‌కు ఉపయోగించే పిచ్‌పై పూజలు నిర్వహించారు. వరుస పరాజయాలు ఎదురైనా.. స్టేడియానికి అభిమానులు భారీ స్థాయిలో రావటం సన్‌రైజర్స్‌కు అతిపెద్ద అనుకూలత.

పోరాటం ముగిసింది

కపిల, తనీశ జోడీ ఓటమి

ఆసియా చాంపియన్‌షిప్స్



నింగ్‌బో (చైనా): 2025 ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో టీమ్ ఇండియా పోరాటానికి తెర పడింది. సింగిల్స్ విభాగాల్లో అగ్రశ్రేణి షట్లర్లు ఇదివరకే ఇంటిముఖం పట్టగా.. తాజాగా డబుల్స్ విభాగంలోనూ పతక వేటలో ఆశలు ఆవిరయ్యాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకున్న ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టో జోడీ వరుస గేముల్లో పరాజయం పాలైంది. ఐదో సీడ్ చైనా షట్లర్లు చున్ మన్, యింగ్ సుయెట్‌లు 22–20, 21–13తో 41 నిమిషాల్లోనే వరల్డ్ నం.18 భారత జోడీపై విజయం సాధించారు. తొలి గేమ్‌లో 8–0తో తిరుగులేని ముందంజ వేసిన కపిల, తనీశ జోడీ.. ఆధిక్యం నిలుపుకోలేదు. 10–10తో స్కోరు సమం చేసిన చైనా షట్లర్లు ద్వితీయార్థంలో 19–19తో గట్టి పోటీ ఇచ్చారు. టైబ్రేకర్‌లో తొలి గేమ్ సాధించిన చైనా జోడీ.. రెండో గేమ్‌ను అలవోకగా ఖాతాలో వేసుకున్నారు. 9–9 వరకు రెండో గేమ్ పోటీలో నిలిచిన తనీశ, కపిల జంట ఆ తర్వాత లయ తప్పింది. తనీశ క్రాస్టో, ధ్రువ్ కపిల ఓటమితో ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత పోరాటం ముగిసింది.

నవచిత్రం

ఫీల్ గుడ్ సినిమా



రాజేంద్రప్రసాద్, నటి అర్చన కాంబినేషన్‌లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'షష్టి పూర్తి'.

పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఇందులో తొలిపాటను కీరవాణి రచించగా ఇటీవల విడుదల చేశారు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ విడుదల చేసిన ఈ పాటకు అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. రెండో పాటను హీరో రవితేజ ఆవిష్కరించి, యూనిట్‌కి బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా రాజేంద్రప్రసాద్ అన్నయ్య చేసిన ఈ సినిమా చూడండి.. డెఫినెట్‌గా బావుంటుంది. మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు, ఆర్టిస్టులకు అందరికీ ఆల్ ది బెస్ట్' అని చెప్పారు. 'ఇరు కనులు కనులు కలిసి మురిసె మొదటి చూపులో...తొలి పిలుపు తగిలి మెరుపు మెరిసే మనసు నింగిలో..' అంటూ రెహమాన్ రాసిన ఈ పాటను ఎస్పీ చరణ్, విభావరి ఆలపించారు.

దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, 'సినిమాలో చాలా అందమైన యుగళ గీతం ఇది. ఇళయరాజా బాణీ ఇవ్వగానే నాకు 'సాగర సంగమం'లో 'మౌనమేలనోయి 'పాటలాంటి గొప్ప పాట అవుతుందనే అనుభూతి కలిగింది. ఈ ట్యూన్‌కి రెహమాన్ మంచి సాహిత్యం సమకూర్చారు. ఇళయరాజా ఒక్క కరక్షన్ కూడా చెప్పకుండా ఓకే చెప్పేశారు. ఎస్పీ చరణ్, విభావరితో ఈ పాట పాడించారు. రాజమండ్రిలో ఈశ్వర్ నృత్య దర్శకత్వంలో హీరో, హీరోయిన్లు రూపేష్,ఆకాంక్ష సింగ్‌లపై ఈ పాటను చిత్రీకరించాం' అని అన్నారు.

మరిన్ని అవకాశాల కోసం..




నిర్మాత, టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, నిర్మాత హర్షిత్ రెడ్డి ఇటీవల ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ బృందంలో డిప్యూటీ కాన్సుల్ జనరల్ స్టీవెన్ కానోలీ, వైస్ కాన్సుల్ హారియట్ వైట్, స్టెఫీ చెరియన్ ఉన్నారు.

భారత్–ఆస్ట్రేలియాల మధ్య ముఖ్యంగా సినిమా, సాంస్కృతిక రంగాల్లో సంబం ధాలను ఎలా మరింత పటిష్టం చేసుకోవాలనే దానిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

ఇరు దేశాల మధ్య సినిమా సహ నిర్మాణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నటీనటులు, సాంకేతిక నిపుణుల టాలెంట్ ఎక్స్ఛేంజ్ వంటి పలు కీలక అంశాలపై మాట్లాడుకున్నారు. హైదరాబాద్ నగరంపైన, తెలుగు సినిమాపైన ఆస్ట్రేలియా ప్రతినిధులు ఎంతో ఆసక్తి, ఉత్సాహం చూపించారు. ఈ చర్చల ద్వారా ఇరు దేశాల సృజనాత్మక రంగాల మధ్య బంధం మరింత బలపడుతుందని, ఆస్ట్రేలియాలో తెలుగు సినిమాకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఇరు పక్షాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

వేసవి కానుకగా 'వీరమల్లు..' రిలీజ్




పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో ఆయన ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అగ్ని లాంటి ఆవేశం, న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న యోధుడిగా.. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్‌లో కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఇది కేవలం కథ కాదు.. ఇది ఒక విప్లవం. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు. వేసవి కానుకగా మే 9వ తేదీన తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం.జ్యోతి కృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఆ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సర్‌ప్రైజ్ చేస్తాయి



డి. మధు

తమన్నా ప్రధాన పాత్రధారణిగా నటించిన చిత్రం 'ఓదెల 2'. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి ఇది సీక్వెల్. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి.మధు ఈ చిత్రాన్ని నిర్మించారు.

తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 17న థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి.మధు మీడియాతో ముచ్చటించారు.

■ నేను సంపత్ నందికి తెలియకుండానే 'ఓదెల' ఫస్ట్ పార్ట్ చూశాను. సినిమా చూసి చాలా ఎక్సైట్ అయ్యాను. అనుకోకుండా ఆయనే 'ఓదెల2' కథని నాతో చెప్పారు. కంటెంట్ బాగా నచ్చి, ఈ ప్రాజెక్ట్ చేశాను. పైగా తనతో నాకు మంచి వేవ్ లెంత్ కుదిరింది. భవిష్యత్తులో ఆయనతో మరిన్ని ప్రాజెక్ట్స్ చేయాలని ఉంది.

■ ఇందులో నాగ సాధుగా తమన్నా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఫస్ట్ లుక్‌తోనే ఆ క్యారెక్టర్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ కథ విషయంలో తమన్నా చాలా ఎగ్జైట్ అయ్యారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. కరెక్ట్ టైంలో, కరెక్ట్ కథ ఆమె దగ్గరకు వెళ్లిందని నేను నమ్ముతున్నాను. ఈ సినిమా కథ లాజికల్‌గా ఉంటుంది. ప్రతి దానికి ఒక ఆధారంతోనే చూపించాం. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అవన్నీ కూడా ఆడియన్స్‌ని చాలా సర్‌ప్రైజ్ చేస్తాయి. అజినీస్ లోక్‌నాథ్ ఈ జోనర్‌కి పర్ఫెక్ట్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోరు చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. అలాగే సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ విజువల్స్‌తో మంచి ట్రీట్ ఇచ్చారు.

■ ఈ కథలో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్ ఉంటుంది. వశిష్ట క్యారెక్టర్ కూడా చాలా బాగుంటుంది. తమన్నా, వశిష్ట.. ఈ రెండు క్యారెక్టర్స్ మధ్య టగ్ ఆఫ్ వార్‌లా ఉంటుంది. అలాగే మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, హెబ్బా..ఈ పాత్రలన్నీ కూడా చాలా బాగుంటాయి. ప్రేక్షకులు పాత్రలతో లీనం అవుతారు. ఇందులో గ్రాఫిక్స్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. పంచభూతాల కాన్సెప్ట్‌ని గ్రాఫిక్స్‌లో చూపించాం. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలి, ఒక మంచి సక్సెస్‌ని అందుకోవాలని ప్యాషన్‌తో ఎక్కడా రాజీపడకుండా నిర్మించాం.

అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో 'సోదరా'

సంపూర్ణేష్ బాబు హీరోగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. ఈ చిత్రంలో ఆయనతోపాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి మోహన్ మేనంపల్లి దర్శకుడు.

చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ఈనెల 25న వేసవి కానుకగా ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్‌కేఎస్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విడుదల చేశారు.

ఈ సందర్భంగా సాయి రాజేష్ మాట్లాడుతూ, 'సంపూతో నేను సినిమా తీసి 13 ఏళ్లు అయ్యింది. 'హృదయ కాలేయం' సూపర్‌హిట్ తరువాత సంపూ నన్ను ఆర్థికంగా చాలా ఆదుకున్నాడు. తాను సంపాదించుకున్న డబ్బులో అందరికి సహాయం చేస్తుంటాడు. సంపూ నా దృష్టిలో స్టార్' అని అన్నారు.

'ఈ సినిమా పవన్‌కల్యాణ్ 'బ్రో' సినిమాలా ఘన విజయం సాధించాలని, అందరికి మంచి గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను నేను థియేటర్‌లో ఒక షో బుక్ చేసుకుని మా ఫ్రెండ్స్ అందరికి చూపిస్తాను. ఇలాంటి చిన్న సినిమాలను నా వైపు నుంచి ప్రోత్సాహించాలనే బాధ్యత వల్ల ఈ నిర్ణయం తీసుకుంటున్నాను' అని ఎస్‌కేఎన్ అన్నారు.

సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, 'నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన సాయి రాజేష్ ఈ వేడుకకు రావడం హ్యాపీగా ఉంది. ఇప్పటి వరకు ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.

వాస్తవ సంఘటనలతో స్ఫూర్తితో '23'



'మల్లేశం, 8 ఎ.ఎమ్, మెట్రో' చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్. నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొంది ఆయన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదల టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా హీరోయిన్ అనన్య నాగళ్ల ఈ సినిమా నుంచి 'కోసీ కోయ్యంగానే' సాంగ్‌ని లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ పాటని రా అండ్ రస్టిక్ ఎనర్జీ ఉన్న పవర్‌ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌కి వరంగల్ శంకర్ రాసిన సాహిత్యం ఉద్రూతలూగించేలా ఉంది. రేలా జాన్ సాంగ్ హై ఎనర్జీతో పాడటం మరింత ఆలరించింది. ఈ సాంగ్‌లో లీడ్ యాక్టర్స్ రస్టిక్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

'రియల్ ఇన్సిడెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకుని తెరకెక్కిస్తున్న ఈచిత్రం అందర్నీ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది' అని దర్శకుడు రాజ్ చెప్పారు. తేజ, తన్మయి, ఝాన్సీ, పావోన్ రమేష్, తాగుబోతు రమేష్, ప్రణీత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం: రాజ్ ఆర్, సినిమాటోగ్రఫీ: సన్నీ కూరపాటి, సంగీతం: మార్క్ కె రాబిన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వెంకట్ సిద్దారెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: లక్ష్మణ్ ఏలే, ఆర్ట్ డైరెక్షన్: విష్ణు వర్ధన్ పుల్లా, కాస్టింగ్ డైరెక్షన్: మహేష్ గంగిమల్ల, డైలాగ్స్: ఇండస్ మార్టిన్, ఎడిటింగ్: అనిల్ ఆలయం, సాహిత్యం: చంద్రబోస్, రెహమాన్, సింధు మార్టిన్.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.